The bid can be downloaded on AP e-procurement portal from 22.12.2022 to 05.01.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 05.01.2023 up to 15.00 Hrs, Technical bid opening 05.01.2023 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

22-12Pg4 :Layout 1 12/22/22 12:09 AM Page 1



వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# పెరుగుతున్న హింసాప్రవృత్తి!

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులురావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రధానంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, సభ్యసమాజం తల వంచుకునేలా చేస్తున్నాయి. పట్టపగలు కూడా హత్యలు చేయడానికి వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్‌లో ఒక కార్పొరేట్ ఆఫీసులో దూరిన దుండగులు ఒక యువకున్ని కత్తులతో దారుణంగా పొడిచిపారిపోయారు. రక్తపు మడుగులో ఉన్న ఆ యువకున్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. అలాగే ఆ మరుసటిరోజు వనస్థలీపురంలో ఏదో చిన్నకారణంగా ఒక వ్యక్తిని మాటు వేసి హత్యచేశారు. మొన్న మంచిర్యాలో వ్యక్తిగత కారణాలతో ఏకంగా ఆరుగురిని సజీవదహనం చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపురం గ్రామపంచాయతీపరిధిలోని గుడిపల్లిలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. మృతుల్లో నాలుగేళ్ల బాలిక, పదమూడు నెలల శిశువు కూడా ఉంది. గుర్తుపట్టలేని విధంగా మాంసం ముద్దలుగా మారిపోయారు. మంటలు తమను చుట్టుముట్టేలోపు ఇంట్లోని వారంతా బయటపడేందుకు సింహద్వారం వైపు పరుగులు తీసినా బయటి నుంచి తలుపులు బిగించి ఉండడంతో అగ్నికీలలో చిక్కుకుపోయారు. పోలీసులు ఈ దారుణానికి కారణమైన వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇదేకాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయి.ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేమా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులేకుండా పోతుంది.మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డిపరకలను పొలం నుంచి పీకివేసినట్లుగా అత్యంత కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్న చిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొక పక్క కన్నుకు కన్ను,కాలుకుకాలు అనే ఆటవీకన్యాయాన్ని అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఈ నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది అధికార యంత్రాంగాన్నే. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. ఈ మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే తాగండి ప్రభుత్వ ఆదాయానికి తోడ్పడండన్నట్లుగా వ్యవహరిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో యువతిని కిడ్నాప్ చేసిన సంఘటనలో కూడా మద్యంమత్తు కీలకపాత్ర పోషించిందని పోలీసు వర్గాలు అంగీకరిస్తున్నాయి.దాదాపు ముప్పై, నలభైమంది యువకులను ఒకదగ్గర చేర్చి వారిని మద్యం మత్తులో ముంచి ఈ కిడ్నాప్‌కు ఉసిగొల్పినట్లు నిందితులు కూడా పోలీసు దర్యాప్తులో చెబుతున్నారు. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నేరస్తులను నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఫలితంగా అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇటీవల కొంతమేరకు ఈ శిక్షల శాతం పెరిగినా ప్రధాన కేసుల్లో సఫలం కాలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణంకాగా అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి రాజకీయజోక్యం కూడా ఇంకోకారణంగా చెప్పొచ్చు. గతంలో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్‌లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పుడు అది పోలీసుశాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంట్లో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి.ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంట్లో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగుచూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. కేంద్ర దర్యాప్తు సంస్థ పరిధిలోకి వెళ్లింది. ఇలా ఎందరో రక్తాన్ని పంచిపెంచిన బిడ్డలు అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీర్చగలరు? ఇలా ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్నచిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలు కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి.చట్టం నుంచి తప్పించుకోలేని ఏళ్లతరబడి జైళ్లల్లో మగ్గాలనే భయం ఉండాలి.ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆర్థిక, రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాన్ని అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

మాట్లాడటం సగటు మనిషి పని అయితే, పరిశీలించడం మేధావి కార్యం.



బెంజమిన్ డిజ్రాయిలీ

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## సమన్యాయం వర్తించాలి

ఇటీవల ఇప్పటంగ్రామ రైతులు న్యాయస్థానానికి తప్పు సమాచారం ఇచ్చిన అంశంలో వారికి భారీ జరిమానా విధించారు. ఇందులో తప్పు పట్టవలసింది లేదు. అయితే బాధ్యతగల అధికారులే న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇవ్వడం, న్యాయ స్థానం తీర్పులను అమలు చేయకపోవడం, మరల బాధితులే కోర్టును ఆశ్రయిస్తున్న కేసులు లెక్కకు మించి వస్తున్నాయి.అలాగే పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుడు సెక్షన్లతో పదేపదే కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేయడం,అలాగే వేధింపులకు గురైన వారు న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు.ఈ విధమైన తప్పుడు కేసులతో ఎంతో విలువైన కోర్టుల సమయం, ప్రజాధనంవృధా అవుతుంది. ఇలాంటి సందర్భాల్లోకూడా న్యాయస్థానం భారీజరిమానావిధించి చట్టం ముందుఅందరూ సమానమే అనేభావన కలిగించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగరపాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేలదాకా పేద,గొప్పా అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తంఅవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడంఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది. అయితే కొవిడ్ ప్రాంతంలో కొన్ని స్థానిక సంస్థలు శవ దహన సంస్కారాలకు వెయ్యి నుండి పదిహేను వందల వరకు వసూలు చేయడం ప్రారంభించాయి.అదిక్రమక్రమంగా పెరిగిఇప్పుడు అయిదువేలకు చేరింది. అప్పుల ఊబి నుండి తప్పించుకోవడం కోసం ఇటువంటి అనైతిక విధానాలు అవలంబించడం శోచనీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మత్తులో యువత

గంజాయి మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదటఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. దీంతో గంజాయి తాగే యువత సమూహాలుగా ఏర్పడిసామాన్యులపైదాడులకుతెగబడుతున్నారు.గంజాయినిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపాలి.

-సాలీన రామారావు, శ్రీకాకుళంజిల్లా

## అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి.సమాజంలో వారుచెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు.వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేసేవారు గొప్పలుచెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బం గడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం,ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం, వారినుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమని తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## వారం వారం ఇసుకప్రకటనలెందుకు?

అందుబాటులో ఇసుక అంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనల ఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్ ఫండ్ కంపెనీవారిలా వారంవారం ఇసుక లభ్యతపైకోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులోఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపైనవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక,నాకేటి సిగ్గు చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

## తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలో ఉన్నవివిధ యూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి.పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది.కొన్నింటిని రద్దు చేసింది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జమిలి ఎన్నికలతో లాభమా! నష్టమా?

**దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.**

కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు కూడా వాయిదా వేసి జమిలి ఎన్నికలకు వెళ్లాల్సి ఉండేది. గుజరాత్‌లో విజయం సాధించిన తర్వాత పార్లమెంట్‌లో మళ్లీ జమిలి ఎన్నికల వైపు వెళ్లాలని అనుకోవడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే 2023 సంవత్సరంలో పది రాష్ట్రాల ఎన్నికలు ఉండగా ఆర్థిక భారం తగ్గుతుందని రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడం వెనుక ఓ రాజకీయ కుట్ర దాగి ఉందని అనుకోవచ్చా? కేంద్రంలో బిజెపి సారథ్యంలో అధికారంలో ఉండి ఎన్డీయే సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి జమిలి ఎన్నికల వైపు నడిపించే విధంగా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించేలా ప్రోత్సహించినట్టే కనిపిస్తుంది. ప్రతిపక్షం ఉన్న పార్టీలకు, ప్రాంతీయ, జాతీయ పార్టీలకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా ఈ జమిలి ఎన్నికలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి అంత ఆర్థిక భారమైనప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఉప ఎన్నికలను కూడా నిలిపివేస్తే ఆర్థికభారం తగ్గేదేమో మరి. 2023లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, త్రిపుర మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ఇలా పది రాష్ట్రాల ఎన్నికలను ముందు పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు అనడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అంటే పది రాష్ట్రాల ఎన్నికలను నిలిపివేస్తున్నారా? జమిలి ఎన్నిక అంటూనే రెండోసారి అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కేంద్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే మరో కుట్ర కొనసాగిస్తుందని తేటతెల్లమైనట్లేనా? మరోవైపు దక్షిణాదిలో, మరో రాష్ట్రంలో అధికారం ఇచ్చినందుకే తెలంగాణలో అడుగుపెట్టాలని కాషాయ పార్టీ భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడీల పేరుతో

వెంకగారి భూమయ్య

ప్రతిపక్షాలను పీడిస్తూ, వేధిస్తూ ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను కనుమరుగు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందేమోనని ప్రతిపక్షాలకు అనుమానాలు వ్యక్తపరుస్తున్నాయి. 1968, 1969లో రాష్ట్ర ప్రభుత్వాలు గడువు కంటే ముందే ఎన్నికలకు వెళ్లాల్సిరావడం వల్ల జమిలి ఎన్నికలకు బ్రేక్ పడిందని



చెప్పడం, లా కమిషన్, న్యాయకమిషన్ కూడా తన 170వ నివేదికలో ఇదే విషయాన్ని పేర్కొందని కేంద్ర న్యాయమంత్రి కిరణ్ గుర్తు చేసిన విషయం తెలిసిందే. పాలనలో స్థిరత్వం కోసం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏక కాలంలో ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం ఇటు లా కమిషన్ పేర్కొనడం సూపర్. పరిపాలన కోసం చేసే ప్రయత్నం మంచిదే అయినప్పటికీ జమిలి ఎన్నికలు జరిగినప్పుడు సరైన మెజార్టీ వచ్చి రాకపోయినప్పటికీ మళ్లీ మధ్యంతర ఎన్నికలకు వెళ్లాల్సిందే కదా? లోక్‌సభ ఎన్నికలకు ఒకేసారి వెళ్లినప్పటికీ ఆయా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు జమిలి ఎన్నికలకు వెళ్లడం అసాధ్యమే. కొత్తగా జాతీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న సమయంలో జమిలి ఎన్నికల పేరు ఎత్తడం ఆయా జాతీయ పార్టీలుగా ఎదుగుతున్న కొన్ని పార్టీల పరిస్థితి, ప్రాంతీయ పార్టీల పరిస్థితులు తలకిందులు అయిందని చెప్పుకోవచ్చు. అయితే ఈ జమిలి ఎన్నికల వల్ల నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే అని ఖరాకండిగా చెప్పవచ్చు. రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కాషాయ పార్టీ దూకుడు మీద ఉన్న కోణంలోనే జాతీయస్థాయిలో ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ జమిలి ఎన్నికలు పెట్టి మరోసారి ఆయా రాష్ట్రాలలో సత్తా చటాలని, కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవాలనే ఆలోచనతో మోడీ ప్రభుత్వం ఉందనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో జాతీయ పార్టీలు, రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడాల్సిందే. మేధావులు రాజకీయ విశ్లేషకులు ఆలోచన ఎలా ఉందనేది చూస్తే 29 రాష్ట్రాల్లో జమిలి ఎన్నికలు జరిగితే హంగ్ ఏర్పడితే మళ్లీ ఎన్నికలు నిర్వహించరా? అని ప్రశ్నిస్తారేమో. దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. జమిలి ఎన్నికలవైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? పది రాష్ట్రాల ఎన్నికలను 2023లో నిర్వహిస్తుందా అనేది వేచి చూడాల్సిందే. ●

# వామపక్షాలు విలీనమైతేనే భవిష్యత్తు

తిరుమలశెట్టి సాంబశివరావు

మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పిమ్మట నష్టాలొచ్చే ప్రభుత్వరంగ సంస్థలతో మొదలు పెట్టి ఇప్పుడు లాభాలార్జించే సంస్థలనూ, ప్రభుత్వ భూములు, గనుల వంటి ప్రకృతి సంపదని చౌకగా ఆశ్రిత పెట్టుబడిదార్లకి కట్టబెట్టుతున్నాయి. ఫలితంగా ఆర్థిక అక్రమలు, అసమానతలు తీవ్రంగా పెరిగి అక్రమ కుబేరులే గాక కుచేలుర సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు, జీవన వ్యయం పెరిగిపోతూ సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. నేడు లాటిన్ అమెరికా దేశాల్లోనేగాక అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కూడా వామపక్షాలు బలపడుతుంటే అత్యధిక పేదల జనాభాగల మనదేశంలో పేదల కోసం పోరాడే ఆ పార్టీలు బలహీనపడడం విచిత్రం విచారకరం. అందుకు కారణాలు, పార్టీలో ఏర్పడిన చీలికలేగాక, దేశంలో పెరుగుతున్న విలాస సంస్కృతి. ఎన్నికలవేళ వామపక్షాలు వేర్వేరు పార్టీలతో పొత్తులు పెట్టుకొని కొద్దిస్థానాల్లో మాత్రమే విడివిడిగా పోటీచేస్తుంటే అధికారంలోకి వచ్చే పార్టీకాదని ప్రజలు పట్టించుకోవడం లేదు. ఆ పార్టీల అభిమానులు, అభ్యుదయ వాదులెందరో ఇతర పార్టీలకి ఓట్లు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయపార్టీల్లో నేతల మధ్య ఎన్నో అభిప్రాయబేధాలు ఉంటాయి. వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటారు. అలానే అధికార కాంక్షలేని వామపక్ష నేతలు తక్షణమే బేషరతుగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ అనే స్వదేశీపేరుతో ఏకమైతే పార్టీ సంఖ్యాబలం, పోరాట బలం కూడా ఆ క్షణమే రెట్టింపు అవుతుంది. ఆ పిమ్మట అభిప్రాయ భేదాలను, విధానాలు, పార్టీ పదవుల వంటి సమస్యలను అంతర్గత చర్చలతో ఓటింగులోను పరిష్కరించుకోవచ్చు. ఆ పిమ్మట క్రమంగా ఇతర పార్టీల్లోకి వెళ్లినవారు, తటస్థులు కూడా పార్టీలో చేరే అవకాశం



ఉంటుంది. వామపక్షాలు సంఘటితంగా ఉండే ఉద్యోగ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యతనిస్తాయి గాని బాధ్యతలు, సామాజిక న్యాయం గురించి కూడా ఆలోచించరనే అపవాదు ఉన్నది. కనుక మొదట పేదల, పేద నిరుద్యోగుల, రైతుల పక్షాన గట్టిగా పోరాడాలి. నేడు మన ప్రభుత్వాలు నిధుల కొరతపేరుతో పదవీ విరమణ వయస్సు పెంచుతూ అసంఘటిత రంగంలోని లక్షలాది మంది పేద యువత పొట్ట కొడుతున్నాయి. కనుక గతంలో వలె 58 సంవత్సరాల రిటైర్మెంట్ కోసం ఉద్యమిస్తే వారి బతుకులు బాగుపడతాయి. వారిది జీవన్మరణ సమస్య. పౌరులుగా వారికీ జీవించే హక్కు ఉంది. ఇక పాతిక ముప్పై ఏళ్లు ఉద్యోగం చేసి జీవితంలో స్థిరపడి రిటైర్మెంట్ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులెందరో ఉన్నారు. కొద్దిమంది ఉద్యోగులెవరైనా ఆర్థిక ఇబ్బందులుండి పొడిగింపు కోరితే ప్రభుత్వం అంగీకరించవచ్చు. ఉభయ తారకమైన ఈ నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యమే. ఇక ఉమ్మడి పౌరస్మృతి, ట్రిపుల్ తలాక్ వంటి విషయాల్లో మహిళలకు సమన్యాయమని, హిజాబ్ విషయంలో దేశభక్తి నినాదంతో, పౌరులంతా ఒక్కటే అంటూ పరిశ్రమల్లో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరికీ ఒకే యూనిఫాం ఉన్న విధంగా విద్యాసంస్థల్లో కూడా ఉండాలని లౌక్యంగా బిజెపి అత్యధిక శాతం హిందువులను ఆకర్షిస్తుంటే ఆ విషయంలో బిజెపిని మైనార్టీలంతా గుడ్డిగా వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికలు కూడా తెలుపుతున్నాయి. వామపక్షాలు లౌకికవాదమే కాదు లౌక్యంగా కూడా వ్యవహరించాలి. ఇక తమకి అధికారం ఇస్తే కేరళలో వలె విద్య, వైద్యం, చౌకగా అందించడం, మద్యపానం నిషేధిస్తామంటే మహిళలను బాగా ఆకట్టుకుంటుంది. చివరిగా మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలి. సాయుధ పోరాటాల్లో మరణించేది సమాజ శ్రేయస్సు కోరే విప్లవ కారులు, ప్రజల రక్షణ కోసం నియమితులైన సామాన్య పోలీసులేగాని అసాంఘిక శక్తులు కాదు. కనుక వారు కూడా జనస్రవంతిలోకి వచ్చి వామపక్షాలతో కలిస్తే, ప్రజలను చైతన్యపరుస్తూ వారి మద్దతుతో ప్రజాప్రతినిధులై పేద ప్రజలకు సేవచేసే అవకాశం కూడా పొందవచ్చు. ●

# సమాజాభివృద్ధికి గణితమూ సాధనమే



తండ సదానందం

సమాజంలో ఏ స్థాయికి చెందిన వ్యక్తికైనా, ఏ వృత్తికైనా, ఉద్యోగానికైనా, గణితజ్ఞానం అవసరం. ప్రతిరోజు పనికి వెళ్లే శ్రమజీవికి రావాల్సిన కూలీ లెక్కించడం నుండి, దేశ బడ్జెట్ తయారు చేసే ఆర్థిక మంత్రి వరకు గణిత ప్రయోజనం ఎంతో ఉంటుంది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతిక్షణం గణితాన్ని ఏదో ఒక సందర్భంలో ఉపయోగిస్తాం. గణితం మానవ జీవితంలో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉంటుంది. మానవజాతి పుట్టినప్పటి నుండి మనిషి అభివృద్ధి చెందుతూ ఉంటే మానవ నాగరికత అభివృద్ధి జరుగుతుంది. తద్వారా గణితం కూడా అభివృద్ధిచెందుతూ ఉంది. గణితం మానవ నిర్మితం. అందుకే మానవ నాగరికతకు గణితం అద్దంలాంటింది అని అంటారు. గణితం ఆధునిక నాగరికతకు ప్రముఖ కేంద్రంగా మారి శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లు శాస్త్ర సాంకేతిక అంశాలను గణిత పునాదులపైనే నిర్మిస్తారు. అందుకే గణితం సకల శాస్త్రాలకు రాణీ, సేవకురాలుగా పిలుస్తారు. మానవజీవితానికి ఒక క్రమపద్ధతి అవసరం. అటువంటి లక్షణాన్ని గణిత అధ్యయనం ద్వారా పొందుతాం. ప్రతి వ్యక్తి తన ఆదాయ వ్యయాలను బేరీజు వేయడానికి, ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం నడుచుకుంటేనే ఆ వ్యక్తి పురోగతిని అందుకునే అవకాశం ఉంటుంది. అలాగే దేశ అభివృద్ధికి ప్రణాళికలు అవసరం. ఆ ప్రణాళిక తయారు చేయాలంటే గణిత జ్ఞానం అవసరం. కనుక దేశాభివృద్ధి ప్రజల గణితజ్ఞానంపైనే ఆధారపడి ఉంటుంది అనేది అక్షరసత్యం. అందుకే నెపోలియన్ 'దేశాభివృద్ధి సాధించగల గణితం మరువరానిది అన్నారు'. మనిషి శిశువుగా ఈ ప్రపంచంలో అడుగుపెట్టింది మొదలు చనిపోయే వరకు ప్రతిక్షణం, ప్రతి సంఘటనలో ఏదో ఒకవిధంగా గణితాన్ని వాడతారు. అందుకే ఒక దశలో గణితం లేని జీవితాన్ని ఊహించుకోలేం. అసలు గణితం లేకుండా ఒక్కక్షణంకూడా ముందుకు అడుగువేయలేమంటే అతిశయోక్తికాదు. గణితం అంతగా మానవ జీవితంలో పెనవేసుకుపోయింది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రినిద్రపోయే వరకు ప్రతిసందర్భంలో గణితం ఉపయోగం ఉంటుంది. ఉదయం నిద్ర లేస్తూనే టైం ఎంతఅయిందని చూస్తాం.ఏరోజు ఏం పనిచేయాలి? ఏ పనికి ఎంత సమయం కేటాయించాలి? ఆరోజు సమయాన్ని ఏ అంశాలపై ఎలా కేటాయించాలో అనేది కాలమానంపై ఆధారపడి ఉంటుంది. గృహిణి వంట చేయడానికి ముందు ఏ వస్తువు ఎంత పరిమాణం ఉపయోగించాలనేది కుటుంబ సభ్యుల సంఖ్యకు అనుగుణంగా తయారు చేయడంలో గణిత జ్ఞానాన్ని ఉపయోగిస్తారు. వివిధ వృత్తులు నిర్వహించే వడ్రంగి, శిల్ప, కుమ్మరి, కమ్మరి, కంసాలి భవనాలు కట్టే మేస్త్రీ తాము చేసే పనులలో గణిత భావనలు ఉపయోగించడం జరుగుతుంది. వివిధ వ్యాపారాలు చేసే వారు ప్రతిరోజూ పెట్టుబడి, లాభాలను లెక్కించుకుంటారు. విద్యార్థులు వారు చదవడానికి కాలనిర్ణయ పట్టిక తయారు చేసుకోవడానికి వారు ఆడే ఆటలు అన్ని గణితపరమైన ప్రక్రియల పైనే ఆధారపడి ఉంటాయి. ఇలా నిత్యజీవితంలో వ్యక్తులందరూ సాధారణ కార్యకలాపాలలోనే కాకుండా వారి వారి వృత్తులలో కూడా గణితాన్ని ఉపయోగిస్తారు. గణిత శాస్త్ర అభివృద్ధిలో భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషి అమోఘం. ప్రాచీన గణిత శాస్త్రజ్ఞులు అయిన ఆర్యభట్ట, భాస్కరాచార్య, బ్రహ్మగుప్త,




వరాహమిహి రుదు లాంటి వారు ఎన్నో కీలక భావనలను అభివృద్ధిపరిచారు. కొంతకాలం గణిత అభివృద్ధిలో చలనం లేకుండా స్తబ్దంగా ఉన్నది. 20వ శతాబ్దంలో భారతీయ గణిత పతాకాన్ని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామా నుజన్. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను సుల భంగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. ఈ అపార గణిత మేధావి పుట్టినరోజైన డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. రామా నుజన్ 125వ జయంతి సందర్భంగా మద్రాస్ విశ్వవిద్యాలయం లో 26 ఫిబ్రవరి 2012న మాజీ ప్రధామంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రతియేటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం నిర్వహించాలని ప్రకటించారు. అలాగే 2012నవ సంవత్సరాన్ని జాతీయ గణిత సంవత్సరంగా కూడా ప్రకటించారు. రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్ అనే గ్రామంలో ఒక పెద్ద వైష్ణవ కుటుంబంలో శ్రీనివాస అయ్యంగార్, కోమలమ్మల్ దంపతులకు జన్మించారు. ఇతను బాల్యం నుండే గణితం అంటే అభిరుచిని కనబరుస్తూ తన ఉపాధ్యాయులను ఆశ్చర్యచకితులను చేసేవారు. రామానుజన్ గణితం అంటేనే ఆసక్తి. మిగిలిన పాఠ్యవిషయాల పట్ల అశ్రద్ధ చేయడం వల్ల ఇంటర్మీడియేట్ పరీక్ష ఉత్తీర్ణుడు కాలేదు. కానీ గణితం పట్ల ఆయనకు గల పరిశోధన శక్తి అమోఘం. మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌లో గుమాస్తాగా పనిచేశారు. అయినప్పటికీ గణితంలో అభిరుచి తగ్గలేదు. ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ పత్రిలో అనేకమైన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. వాటిలో బెర్నౌలీ సంఖ్య లక్షణాలు అనేవ్యాసం చాలా కొనియాడదగినది. అటు తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం తన గణిత పరిశోధనలకు అవకాశం ఇచ్చి నెలకు 75 రూపాయల ఉపకార వేతనం మంజూరు చేసింది. ఆయన కనుగొన్న 120 పరిశోధన ఫలితాలను 1913లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ గాడ్ ప్రెహెరాల్డ్ హార్డీకి పంపించగా ఆయన రామానుజన్‌ను ఇంగ్లాండ్‌కు ఆహ్వానించారు. అక్కడ గణిత పరిశోధనలు గావించి ప్రపంచ పత్రికలలో అతని వ్యాసాలు ప్రచురించబడి పిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించారు. ఇతని పరిశోధనలన్నీ సంఖ్య వాదానికి చెందినవి. పాఠశాల ప్రాయంలో ఒక ఉపాధ్యాయుడు ఏ సంఖ్య అయినా అదే సంఖ్యతో భాగిస్తే ఒకటి వస్తుందని సార్వత్రికరించగా రామానుజన్ లేచి ఆ ఉపాధ్యాయున్నీ సున్నాని సున్నాతో భాగిస్తే ఒకటి వస్తుందా అని ప్రశ్నించాడు. పన్నెండేళ్ల వయసుకే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ ఆయిలర్ సూత్రాలు త్రికోణమితికి సంబంధించినవి స్వయంగా సాధించారు. మ్యాజిక్ స్కేల్స్ థియరీ ఆఫ్ నెంబర్స్, చివరి దశలోరాసిన మాక్-థీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధమైనవి. ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ కాలేజ్ గౌరవం పొందిన మొదటి భారతీయుడుగా రామానుజన్ చరిత్ర సాధించాడు. నిరంతర శ్రమ, సరిపడని శీతోష్ణస్థితి, ఆహారపు అలవాట్లు రామానుజన్ మేధస్సును చెదరగొట్టకపోయినా శరీరాన్ని క్షయవ్యాధికి గురి చేశాయి. ఇంగ్లాండులో ఉన్నంతకాలం క్షయ వ్యాధి తీవ్రం అయ్యే సరికి 1919మార్చిలో ఇండియా తిరిగివచ్చాడు. అభిమానుల ఎన్ని విధాలుగా వైద్యం వసతి కల్పించినచో ప్రయోజనం లేకపోయింది. అతను 1920 ఏప్రిల్ 26న మరణించారు. అతని జీవిత కాలం 32 సంవత్సరాల నాలుగు నెలల నాలుగు రోజులు మాత్రమే. రామానుజన్ జీవితం ఓ మహానది లాంటిది అంటారు. ఎలాగైతే నది ప్రవహించిన అంతమేర పరిసరాలన్నీ సస్యశ్యామలం ఎలా చేస్తుందో అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణితశాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. ఇటువంటి మహనీయుని గురించి నిరంతరం స్మరించుకుని స్ఫూర్తిగా తీసుకొని గణిత అభివృద్ధికి కృషిచేయాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వాలు గణిత అభివృద్ధికి పాటుపడాలి. ప్రాథమిక విద్యలో ప్రతి పాఠశాలకు ఒక గణిత ఉపాధ్యాయుడు అవసరం. విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు, టేబుల్స్ బాగా నేర్పించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమిక విద్య గణితంలో ఎక్కుగా సమస్య సాధన కాకుండా కథలు, సన్నివేశాలతో కూడినవిగా ఉండటం వల్ల కథలుగా గుర్తుపెట్టుకోవడం జరుగుతుందే తప్పగణిత అభివృద్ధికి అనుకూలంగా లేవు. గణిత పరిశోధనలకు పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయివరకు విద్యార్థుల లో ఆసక్తి పెంపొందించేందుకు అధిక నిధులు కేటాయించి ప్రోత్సహించాలి. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు గణిత క్లబ్బు ఏర్పాటు

# ఎట్టకేలకు కురబలకోట రైల్వే టిఎస్ఎస్‌కు విద్యుత్ సరఫరా ప్రారంభం


132 కెవి విద్యుత్ చార్జ్ చేయబడిన కురుబలకోట రైల్వే టిఎస్ఎస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో నత్తనడకన సాగుతున్న రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్ (టిఎస్ఎస్) నిర్మాణం పనులకు గ్రహంవీడటంతో పనుల వేగం పుంజుకుంది. సీమ విద్యుత్ రైలు మార్గాల ప్రజాక్టులకు గ్రహణం.. శీర్షికన రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖలో తీరును ఎండగడుతూ వార్త దినపత్రిక ఈ ఏడాది ఆగస్టు 23న వార్తాంశాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఇందుకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే విద్యుత్ ప్రాజెక్టుఉల, వాటినిర్మాణం స్థితిగతులపై సమీక్షించి, రైల్వే విద్యుత్ ప్రాజెక్టు పనులను సత్వరం పూర్తి చేయాలని ఈమేరకు ఆయన ఆదేశించారు. దీంతో రాష్ట్ర ఎపి ట్రాన్స్‌కో, ఆర్‌పి గోయెంక, కెఇసి గ్రూప్ సంస్థలు పూర్తి స్థాయి నిబంధనలు మేరకు, మదనపల్లె గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి 6 కిలోమీటర్ల పొడవుగల రైల్వేట్రాక్షన్ విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఈ నెల 12, 13 తేదీల్లో పూర్తి చేశారు. విద్యుదీకరణ పనులు పూర్తై వారం రోజులైనా రైల్వే శాఖ విద్యుత్ సరఫరా కల్పించకపోవడంతో ఈ మార్గంలో తిరిగే
అనేక రైళ్లు ఇంజన్లతోనే నడుస్తున్న విషయాన్ని రైల్వే బోర్డు చైర్మన్ వికె.త్రిపాఠి, ట్రాక్షన్, రోలింగ్ స్టాక్ సభ్యుడు సుదన్శ శర్మలు తీవ్రంగా పరిగణించి, పనులు పూర్తైన విద్యుదీకరణ ప్రారంభించక పోవడంతో చివాట్లు పెట్టినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. దీంతో బుధవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో కురబలకోట ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు 132 కెవి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు.

## విశ్వమానవాళి శాంతి,సమాధానంతో ఉండాలని ఆశించిన అత్యున్నత మహానుభావుడు ఏసు క్రీస్తు - గవర్నర్ బిశ్వభూషణ్



**విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:**విశ్వమానవళి శాంతి,సమాధానంతో ఉండాలని ఆశించిన అత్యున్నత మహానుభావుడు ఏసు క్రీస్తని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.బుధవారం జాతీయ క్రైస్తవ మండలి.మేథావుల ఫోరం,సామాజిక కార్యకర్తలు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలను,సేవాధర్మాన్ని పెంచడానికి క్రీస్తు శ్రమించారని, తన ప్రాణాలను బలిపెట్టారన్నారు. ఎన్‌సీసీ ఆయన క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపింది.అందరికి హరిచందన్ క్రీస్మస్ మంచి చేయాలని ఆకాంక్షించారు.ఎన్‌సిసి నాయకులు డాక్టర్ జార్జిముల్లర్,ఇవాంజలిస్టు ఆళ్ళగడ్డ ప్రభాకర్, జాన్‌పాల్, జాషువా డానియల్, రెవెన్యూ సాల్మన్‌రాజు తదితరులు గవర్నర్‌ను కలుసుకున్నారు.అనంతరం రాజ్‌భవన్ వెలుపల వారు విలేకరులతో మాట్లాడుతూ క్రీస్‌మస్ సందర్భంగా ప్రార్ధన చేసేందుకు గవర్నర్‌ను కలుసుకున్నామన్నారు.గవర్నర్ అత్యంత లౌకికవాదన్నారు.మానవతా విలువలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారన్నారు.ఆయన చూపిన ఆదరణ మరువలేనిదన్నారు.


బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# సిఎం జగన్ పుట్టినరోజు సంబరాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదినాన్ని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సంబరాలుగా, పండగగా జరిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు సహాయక కార్యక్రమాలు చేపట్టారు.వారం రోజుల పాటు వారోత్సవాలను నిర్వహించిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి బుధవారం జన్మదిన సంబరాలను పండగ వాతావరణంలో నిర్వహించారు.వాడ వాడల్లో జనం భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి పట్టణంలోని వాడ వాడల్లో ముఖ్యమంత్రి జగనన్న ఫోటోలు రెప రెప లాడాయి. విద్యార్థులు వివిధ సంఘాలు పార్టీ అధినేతలు పాల్గొన్నారు.వైయస్ఆర్ విగ్రహం వద్ద రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేసారు. ఆయనతోపాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇక్కడ ముందుగా కేక్ కట్ చేసి పేదలకు అందించారు.ఇక్కడ వేలాది మంది పాల్గొన్నారు. అలాగే నిరుపేదలకు తోపుడు బండ్లు, పర్యావరణ పరిరక్షణకు చెట్టు నాటే సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అవసర వస్తువుల్ని అందించారు. శ్రీకాళహస్తీశ్వరుని, కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పాటు ప్రజల అండ ఉందన్నారు.ప్రజల అండదదదండలతో జగనన్న ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో ప్రజల సహాకారంతో విజయోత్సహం జరుపుకుంటారని వివరించారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ప్రతిపక్షాలు ఏమి చేయలేవన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజల ఖాతాలు సరాసరి సొమ్ములు వేసిన సందర్భాల్లేదని వివరించారు. అలాంటి మహోన్నత వ్యక్తి సుభిక్షంగా ఉండాలని జనం ఆశీర్వదిస్తున్నారని వివరించారు.
గృహ ప్రవేశాలు: జగనన్న జన్మదిన సంబరాల సందర్భంగా తొట్టంబేడు మండలంలోని బీడి కాలనీలో కొత్తగా నిర్మించిన ఇళ్ళలో' గృహప్రవేశాలను' నిర్వహించారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రజలకు సేవలందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సేవకు నిదర్శనం నేడు పేదల ఇళ్ళలో గృహ ప్రవేశాలన్నారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ చరిత్రలో లేని విధంగా 25వేల ఇళ్ళను జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు అందించారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి వివరించారు.ప్రజలు ఆశీస్సులందించాలని కోరారు.
పార్టీలో చేరిక:శ్రీకాళహస్తిలో వైకాపా పార్టీ రోజు రోజుకు బలం పెంచుకుంటుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.పట్టణంలోని ఆటో డ్రైవర్స్ యూనియన్‌కు చెందిన 300మంది పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కాగా 1998 డియస్‌సి విద్యార్థులు జగన ఫోటోకు పాలాభిషేకం జరిపారు. కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరిపారు. ఇదే ముఖ్యమంత్రి తీరుకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాయల ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉన్నం వాసుదేవనాయుడు, మండలాధ్యక్షురాలు నిర్మలమ్మ, వక్స్ బోర్డు ఛైర్మన్ షేక్‌సిరాజ్‌బాషా, మాజీ మండలాధ్యక్షుడు కోవి.చంద్రయ్యానాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు జడ్‌పిటిసి అర్చనాదేవి, మండల ఉపాధ్యక్షురాలు మల్లికమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న బాటలో జగనన్న అడుగులు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో విశేష సేవా కార్యక్రమాలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అడుగులువేస్తూ అత్యద్భుతంగా దేశం గర్వించే రీతిలో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయభాను-విమలాభాను దంపతులు పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించి కార్యకర్తలను, ప్రజలను అలరించారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, పలువురు వైసిపి నాయకులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. పట్టణంలోని ఉక్క కళావేదికలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఉదయభాను దంపతులు ప్రారంభించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు ఎక్కడా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించటం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలులో ప్రభుత్వం విద్యార్థులకు ఏర్పాటుచేసిన రూ.15 వేల విలువైన ట్యాబ్‌లను పంపిణీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్స్‌ను విద్యార్థులకు అందజేయటం చారిత్రాత్మక విషయమని కొనియాడారు. అలాగే సిఎం జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. తదనంతరం ఆర్టీసి బస్‌స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన సై మ్‌ల్ హాస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉదయభాను ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రిని ఏర్పాటుచేయటం హర్షనీయమని నిర్వాహకులను అభినందించారు. తర్వాత సిఎం జన్మదిన వేడుకల్లో భాగంగా 500ల మంది మాలధారులైన అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం (సద్ది) పంపిణీచేశారు. కార్యక్రమాల్లో నాయకులు,
మున్సిపల్ కౌన్సిలర్లు, శ్రీకాంత్, లాహోరి బద్దునాయక్, వేల్పుల రవికుమార్, వేల్పుల పద్మకుమారి, భూక్యా రాజా, కాటేపల్లి రవి, డి రామకృష్ణ, విజయ్, గుత్తా శంకరరావు, హైస్కూలు హెచ్‌ఎం ఏ మాధవీలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, విమల దంపతులు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, యువనేత-కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్

# మాచర్లల్లో చోటు చేసుకున్న అల్లర్లు,అరాచకాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు


గవర్నర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** మాచర్లల్లో చోటు చేసుకున్న అల్లరులు,అరాచకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు పిర్యాదు చేసారు.విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలుసుకున్న టీడీపీ నేతలు మాచర్ల ఘటనకు సంబంధించి ఫోటోలు,వీడియోలు గవర్నర్ హరిచందన్‌కు నాయకులు అందజేసారు.దీనిపై అధికారుల ద్వారా విచారణ జరిపిస్తామని తెలిపారు.టీడీపీ నేతలు వర్ల రామయ్య,నక్కా ఆనందబాబుతో పాటు ఆలపాటి రాజా,కొల్లు రవీంద్ర, బొండా ఉమామహేశ్వరరావు తదితరులు గవర్నర్‌ను కలుసుకున్నవారిలో ఉన్నారు.అనంతరం వారంతా రాజ్‌భవన్ వెలుపల విలేఖకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా మారారన్నారు.వారి సహకారంతో మాచర్లలో దారుణాలు జరిగాయన్నారు.అధికార పార్టీ అరాచకాలను ఆధారాలతో గవర్నర్‌కు చూసించారన్నారు. తాము వాస్తవాలను ఆధారంతో చూపడంతో గవర్నర్ జరుగుతున్న దుర్మాగ్గం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసారన్నారు.ఈ ఘటనపై ఆయన సానుకూల రీతిలో స్పందించారన్నారు.ఈ ఘటనలకు బాధ్యులపై చర్యలు ఆదేశాలు చేస్తామని చెప్పారన్నారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో సెమీ క్రిస మ్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్లు ఇన్నయ్య, చిన్నయ్య, శౌరిరాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పా స్టర్లతో కలసి టిడిపి నేతలు కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నయ్య మాట్లాడతూ ప్రేమ,శాంతి,కరుణ,యేసుక్రీస్తు సందేశం,క్రైస్తవ్యం అనేది మతం కాదు జీవన విధానం నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటలు పాటిస్తే సమాజంలో ఎలాంటి అవాంచనీయ [illegible] తావుండదని,ప్రపంచమంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు. టిడిపి నేతలు మాట్లాడుతూ క్రైస్తవ ఓట్లతో అధికారంలోనికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక క్రైస్తవ సంక్షేమానికి పాటుపడకపోగా క్రైస్తవ సంస్థల ఆస్తులు దోపిడి చేస్తున్నారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా నాలుగేళ్ళలో నలుగురు క్రిస్టియన్లకు కూడా ఒక్క లోన్ ఇవ్వని జగన్‌రెడ్డి క్రిస్టియన్ ఉద్దారకుడా? లోటు బడ్జెట్‌లో సైతం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.3450కోట్లు ఖర్చు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,నక్కా ఆనంద్‌బాబు,ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు,మాజీమంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్,రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు,క్రిస్టియన్ సెల్ కో-ఆర్డినేటర్ స్వామిదాస్,మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల ఇమ్మానియేల్,ఫాదర్ ఇన్నయ్య,ఫాదర్ చిన్నయ్య,ఫాదర్ శౌరిరాజు,పాస్టర్లు కృపానందం తదితరులు పాల్గొన్నారు.


టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

# అంబటిని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ కు ఫిర్యాదు - పోలీసులు అడ్డుకోవడంతో టిడిపి నేతల ఆందోళన - టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** చనిపోయినవారికి భరోసా ఇవ్వాల్సింది పోయి,మృతుడికి వచ్చే పరిహారంలో వాటా డిమాండ్ చేయడం సిగ్గుచేటని టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆందోళన వ్యక్తంచేశారు.బాధితుడికి ప్రభుత్వం నుండి అందిన పరిహారం సొమ్ములో సగం ఇవ్వకుంటే ప్రభుత్వ పథకాలు ఆపేస్తామని దాడి చేస్తామని మంత్రి అంబటి రాంబాబు బెదిరించడం మానవ హక్కుల్ని హరించడమే అన్నారు.పరిహారం డబ్బులో వాటా ఇవ్వాలంటూ బిసి వర్గానికి చెందిన (వడ్డెర) మహిళలను వేదించిన అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమీషనర్‌కు టిడిపి నేతల పిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకు దిగారు.ఆగస్టు 20న అనిల్ అనే యువకుడు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తూ చనిపోతే..ప్రభుత్వం నుండి వచ్చిన రూ.5లక్షల పరిహారంలో రూ.2.50లక్షలు డిమాండ్ చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.ఇలాంటి అవినీతి పరుల్ని జగన్‌రెడ్డి వెనకేసుకురావడం పేదలకు అండగా నిలవడమా? అని నిలదీశారు.జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అంబటి రాంబాబును కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మొన్నటికి మొన్న పుంగనూరులో రామచంద్రయాదవ్ ఇంటిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు దాడిచేస్తే కనీసం చర్యలు లేవని,26మంది బీసీలను చంపేశారు.నడిరోడ్డుపై బీసీల పీకలు కోస్తుంటే జగన్‌రెడ్డి బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడని ఎద్దేవ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే రాష్ట్రవ్యాప్త నిరసనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.
కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి,బిసి నేతలు తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్,పేరేపి ఈశ్వర్,సింగం వెంకన్న,మల్లెల ఈశ్వరరావు,మద్దిరాల గంగాధర్,ప్రసన్నాంజనేయ రాజు,వల్లూరు మధుబాబు,వేములకొండ శ్రీనివాసరావు,షేక్ బాబు,ఏడుకొండలు,గొడుగు శంకర్,తెలుగుమహిళా నేతలు మాల్పూరి సాయికళా ్యణి,వినీల,సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# అందరిదీ చదువు

≫ బాధవేస్తోందన్నారు. మనం పాఠ్య పుస్తకాలు ఇంగ్లీషులోనే ఇవ్వడం లేదు,ఇంగ్లీషు భాష అర్థం కావడానికి తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు దాదాపు 8 భాషల్లో పాఠ్యంశాలు ఉంటాయన్నారు. రూ,686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు.నెట్‌తో సంబంధం లేకుండా పాఠ్యంశాలు చూసే వెసులుబాటు కల్పించామన్నారు ఇందులో రూ.32వేల విలువ చేసే బైజూస్ ఆధునీక బోధన అంశాలుంటాయన్నారు. నా పుట్టిన రోజు నాడు నాకెంతో ఇష్టమైన చిన్నారుల భవిష్యత్తు కోసం మంచి కార్యక్రమంలో పాలు పంచుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.మన పిల్లలు అంటే మన తరువాత కుడా ఉండే మనమన్నారు. పిల్లలు బాగుండాలి తమకున్నా కుడా బాగా ఎదగాలని,తమ కన్నా మంచి పేరు, గుర్తింపు తెచ్చుకోవాలని ప్రతి తల్లి,తండ్రి కోరుకుంటారన్నారు.పభుత్వ పాఠశాలల్లో 2018-19 విద్యాసంవత్సరంలో 37లక్షల మంది విద్యార్థులుంటే,ఇప్పుడు 42 లక్షల మంది ఉన్నారు,కోవిడ్ సంక్షోభపరిస్థితుల్లోను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మారిందన్నారు.విద్యాసంస్థల్లో సంస్కరణలు కచ్చితంగా అమలు చేస్తున్న అధికారులు,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కేంద్ర విద్యాశాఖ పరిధిలో పాఠశాలల విద్యా,అక్షరాశ్యతపై రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబందించి కేంద్ర ప్రభుత్వం 2020-21గాను పనితీరుపై గ్రేడింగ్ సూచీ(పీజీఐ)ని విడుదల చేసింది.రాష్ట్రా వారిగా పాఠశాల విద్యావ్యవస్థను విశ్లేషించేందుకు ఇది సాక్ష్యాధారిత ప్రత్యేక సూచికగా నిలుస్తోంది.ఈ గ్రేడింగ్‌లో ఆయా అంశాలకు సంబంధించి 70 ఇండికేటర్‌లు ప్రాతిపాధించిన 1000 పాయింటుల్లో ఏపీ 950 పాయింట్లు సాధించింది.ఇందులో ఏ రాష్ట్రానికి లెవెల్-1 దక్కలేదు,ఏపీకి లెవెల్-2 లభించింది.తదా ్వరా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా అధికారులను,ఉపాధ్యాయులను సీఎం జగన్ అభినందించారు. గురువార తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలనలో ఉన్న ప్రభుత్వాలు పాఠశాలల్లో టీచర్లు లేని పరిస్థితులను కల్పించాయన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ప్రాథమిక స్థాయి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేసామన్నారు. పాఠశాల స్థాయిలో సెమిస్టర్‌లు వారిగా పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు.పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో విద్యార్థికి సులభ గ్రాహ్యంగా ఉండేందుకు పాఠ్యపుస్తకాలో ఆయా పాఠాలను తెలుగు,ఇంగ్లీషుల్లో పేజీలో ముద్రించి అందిస్తున్నామన్నారు.దీని వలన పాఠ్యపుస్తకం సైజు పెద్దది అవుతుందన్నారు. అందువలన సెమిష్టర్లు వారిగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం డిసెంబరులో రెండవ సెమిష్టర్ ప్రారంభమవుతుందన్నారు. ఐనప్పటికి విద్యార్థులకు ముందే పాఠ్యపుస్తకాలు రాలేదని విపక్షాలు,కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.వాళ్ల ఉద్దేశం పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుబాటులో ఉండకూడదు, మంచి విద్యావిధానంలో అమలు కాకూడదనేనని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యార్థులకు ఇచ్చే ఏకరీతి దుస్తుల సైజ్‌ను పెంచడానికి అనుమతినిస్తున్నామన్నారు.విద్యార్థులకు దుస్తులు కుట్టించుకునేందుకు ఇచ్చే కుట్టుకూలీని ప్రస్తుతం జతకు రూ.40 ఇస్తున్నామన్నారు.ఇకపై రూ.50 ఇస్తామన్నారు. బ్యాగుల విషయంలో కుడా మార్పులు తెస్తున్నామన్నారు.1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు,ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా ఫ్రీజ్‌లు ఏర్పాటు చేసుకోవడం,ఇతర మంచి విధానాలను పాటించాలన్నారు.గుడ్లకు మార్కింగ్ చేసి అందించాలన్నారు.వారానికి సరిపోను గుడ్లు మాత్రమే తీసుకుంటున్నారు.మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారుముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ఆయనకు వివరించారు.పాఠశాలల మెరుగైన నిర్వహణ కోసం మండల విద్యాశాఖాధికారితో పాటుగా మరో అధికారిని పెడుతున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.నె.నాడు,నేడు కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1120కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్రంలో నాడు,నేడు ద్వారా 15వేలకుపైగా పాఠశాలలను అభివృద్ధి చేసామన్నారు. నిజానికి మూడు, నాలుగేళ్ల పట్టేపనిని అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుకలను అందించేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.పాఠశాలల నిర్వహణపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఈ నివేదికల్లో లోటుపాట్లు ఉండకూడదన్నారు. ఎక్కడా నివేదికలు ముక్తసరిగా ఉండకూదన్నారు.కచ్చితమైన సమాచారం నివేదికల్లో ఉంటే,మనం తీసుకుని వస్తున్న మార్పులపై మరిన్ని ఫలితాలను సాధించవచ్చునన్నారు.
క్రమ తప్పకుండా నివేదికలు వస్తున్నట్లు అధికారులకు సీఎం జగన్‌కు తెలిపారు.అందుకు అనుగుణంగా స్పందిస్తున్నామన్నారు.అది మంచి అంశమని సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ సరిగ్గా పనితీరులేని పాఠశాలల నిర్వహాకులపై అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీం విజయవంతంగా అమలు చేయాలన్నారు.మొత్తంగా ఈ విధానంలో మనం టీచర్లతో కలిపి 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వాలనుకున్నామన్నారు.ఎంత వరకు ఇందులో పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు.
ఈ ప్రక్రియలో ట్యాబ్‌ల రాకడ మొదలైందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.ఇప్పటి వరకు లక్షన్నరకుపైగా ట్యాబ్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.ట్యాబ్‌లు వచ్చాక కంటెంట్‌ను లోడ్ చేసే కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.ట్యాబ్‌లను ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పించామన్నారు..అంతే కాకుండా బైజూస్ ఇ- కంటెంట్‌ను నాలుగవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందిస్తామని సీఎం జగన్‌కు తెలిపారు.

## మాడుగుల 11వ వార్డులో కాలువ పనులు ప్రారంభం

**మాడుగుల డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మాడుగుల గ్రామపంచాయితీ పరిధిలో గల 11వ వార్డులో కాలువ నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు చేతి మీదుగా ఈ పనులు ప్రారంభమయ్యాయి. మాడుగుల లో గత నెలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పంచాయితీకి రూ.60 లక్షలు మంజూరు చేశారు. దాంట్లో భాగంగానే ఒకొక వాటిలో రూ.4లక్షల తో కాలువలు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలకు బుధవారం ఎంపీపీ రామధర్మజ సమక్షంలో భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళా వతి, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, షేక్ వున్నిషా, పట్టణ పార్టీ అధ్యక్షులు బి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బి ఆర్ పరమేశ్వరరావు,వై హేమంత్, చిన్ని అచ్చిబాబు, వార్డు సభ్యులు ఎస్ జ్యోతి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్వతారోహకుడికి కన్నీటి వీడ్కోలు



**మాధవధార, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

అనారోగ్యంతో తుది శ్వాస వీడిచిన కుప్పిలి త్రిపుర సుందర్రావు భౌతిక కాయానికి పలువురు క్రీడారంగ ప్రముఖులు, రాజకీయ, సేవా రంగ ప్రముఖులు ఘన నివాళులర్పించారు. బుధవారం ఉదయం మురళి నగర్ పాఠశాల రోడ్డులో గల వారి స్వగృ హం నందు ఉంచిన భౌతిక కాయానికి మాజీ శాసనసభ్యులు బిజెపి నాయకులు విష్ణుకుమార్ రాజు, సీనియర్ అడ్వకేట్ పృథ్వీరాజ్, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్, సామాజిక విశ్లేషకులు సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తితో పాటు వివిధ సంఘాల నేతలు పాల్గొని నివాళులర్పించారు. మానవత్వం పరిమళించే విధంగా ఆయన చేపట్టిన దాతృత్వం అందరికీ ఆదర్శప్రాయమని అటువంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని వ్యాఖ్యా నించారు. కుటుంబ సభ్యులు సతీమణి శకుంతల, కుమార్తె తదితరులను పరామర్శించారు.

## నిబంధనలను పాటించని బస్సులపై కేసులు నమోదు.. ఒక వాహనం సీజు

**మాధవధార, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



రవాణా శాఖ అధికారులు బుధవారం ఉదయం 8 గంటల నుంచి ఎన్ఏడి, మద్దిలపాలెం, బోయపాలెం ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. పాఠశాల, కళాశాల బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలను పాటించని 36 పాఠశాల బస్సులపై కేసులు నమోదు చేసి ఒక పాఠశాల బస్సును సీజ్ చేశామని జిసి రాజారత్నం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రామ్‌కుమార్, కె ప్రవీణ్ కుమార్, కెల్లా శ్రీనివాస్, ఏఎంవీఐలు శిరీష, ఎం.ఎస్.వి ప్రకాశ్ రావు, మాధవి పాల్గొన్నారు. స్కూల్ బస్సుల్లో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు



**హుకుంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల వైఎస్ఆర్ సిపి కార్యాలయం నందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్ఆర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆసుపత్రి వద్ద 50 మంది రోగులకు రొట్టెలు, పాలు, పళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మత్స్యలింగం మాట్లాడుతూ మన్యం అంటే జగన్మోహన్‌రెడ్డికి చాలా ఇష్టమని తెలిపారు. ఆర్వోఎఫ్ పట్టాలు, ఇళ్లపట్టాలు, నాడు నేడు పనుల ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులను నూతనంగా మారుస్తూ కొత్తవి నిర్మాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి నైని సత్తిబాబు, పార్టీ గౌరవ అధ్యక్షులు గండేరి చిన్న సత్యం, మాజీ వైఎస్ ఎంపిపి రవి ప్రసాద్, స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, సర్పంచులు, సత్యవతి, బేసు, సాంబ, పార్టీ నాయకులు అనిల్, మురళి పాల్గొన్నారు.

## యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పరవాడ డిఎస్పి

**యలమంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



యలమంచిలి సర్కిల్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరవాడ డిఎస్పి పి.శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారు లేదా అని తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, రికార్డులు అన్నీ సక్రమంగా ఉండటంతో రైటర్ ఎర్ర అబ్బాయికి రివార్డును అందజేశారు. పోలీసులు పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులకు కొన్ని సూచనలను చేశారు. ప్రాపర్టీ అఫెన్సులు, జాతీయ రహదారిపై ప్రమాదాలపై నియంత్రణకు చర్యలను కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ సన్నీ బాబు రూరల్ పోలీసులు సిబ్బంది ఉన్నారు.

## వైసీపీ కార్యకర్తల సమావేశం



**యలమంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు పాల్గొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రారంభించి నేటికి వంద రోజులు పూర్తి కావస్తున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో ఎవరు పడితే వారు పోటీ చేయడానికి ఇక్కడ ఎవ్వరికీ పోటీ చేసేవారు ఉన్నారని. బయటనుంచి ఇక్కడికి వచ్చి పోటీ చేయవలసిన అవసరం ఎవరికీ లేదని తీవ్ర స్వరంతో అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నుంచి యలమంచిలి నియోజకవర్గ నుంచే పోటీ చేస్తున్నానని ఎక్కడికో వెళ్లి మళ్లీ ఇక్కడికి రాలేదని ఇక్కడ ప్రజల మనసు నాకు బాగా తెలుసునని బయట నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేయవలసిన పరిస్థితి లేదని అన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు జన్నెప్రసాద్, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదపు గోవింద్, యలమంచిలి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దోర, నాలుగు మండలాల నుండి వచ్చిన సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టుకు కోచ్‌లుగా పట్టణ సీనియర్ క్రీడాకారుల ఎంపిక

**యలమంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



భారత ప్రభుత్వ సంస్థ ఖేలో ఇండియా, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ స్పాన్సర్ హాకీ అసోసియేషన్ ఆఫ్ ఒడిశా ఆతిథ్యంతో హాకీ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో ఈ నెల 20 నుండి 28 వరకు జరుగుతున్న ఖేలో ఇండియా అండర్ 18 మెన్ యూత్ గేమ్స్ 2022లో భారతదేశంలో 12 జట్లు మాత్రమే అర్హత సాధించగా, అందులో హాకీ ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు కూడా అర్హత సాధించి పాల్గొంటున్నదని హాకీ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ హర్ష వర్ధన్ తెలిపారు. ఈ హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టులో యలమంచిలి నుండి ముగ్గురు హాకీ క్రీడాకారులు గొల్లపల్లి ప్రసాద్, కొరాడ తేజ, బంగారి గణపతిలు యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారులు సాయిరాం జట్టు మేనేజర్‌గా మళ్ల రూపేష్ జట్టు కోచ్‌గా ఎంపిక అవ్వడం పట్ల స్థానిక నేతలు స్థానిక హాకీ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు భువనేశ్వర్ వెళ్లి రావడానికి అగు ట్రైన్ రవాణా ఖర్చులు యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారుడు కె. సాయిరామ్ స్పాన్సర్ చేశారని హాకీ అనకాపల్లి జిల్లా అడహాక్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్ తెలిపారు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**పాడేరు, డిసెంబర్21,(ప్రభాతవార్త**



పాడేరు మండలం లింగాపుట్టు గ్రామ పంచాయితీలో ముఖ్యమంత్రి జగన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని మన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు చిన్నారులు, యువతతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. గ్రామ యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ రత్నకుమారి, మాజీ ఎంపీపీ రమణమూర్తి, మాజీ మండల అధ్యక్షులు సింహాచలం, టౌన్ అధ్యక్షులు రాము, యువజన విభాగం విశ్వ, ఎంపీటీసీ సుబ్బమ్మ, నారాయణ, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచులు బాలయ్య దొర, అప్పారావు, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ వెంకటేశ్వర రావు, డైరెక్టర్ రామారావు, సర్పంచ్ ముర్తి, మాజీ ఏఎంసి డైరెక్టర్లు నవీన్, సింహాచలం, వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జై జగన్.. జై అవంతి నినాదాలతో దద్దరిల్లిన జీవీఎంసీ 2వ వార్డు



**భీమునిపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జీవీఎంసీ రెండో వార్డులో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గం పరిశీలికలు బాలరాజు పాల్గొన్నారు. రెండో వార్డ్ ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు వందమంది పిల్లలకు యువజన అధ్యక్షుడు కొండపు సూరిబాబు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ, వందమంది వృద్ధులకు డబ్బీరు ప్రశాంతి ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు వైఎస్సార్ అభిమానులు నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారితకు ప్రతిరూపం నారా బ్రాహ్మణి

### జన్మదిన వేడుకల్లో టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి

**భీమునిపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు భీమిలి నియో జకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జీవిఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి హాజరై కేక్ కట్ చేసి నారా బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాత నందమూరి తారక రామారావు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా, తండ్రి నందమూరి బాలకృష్ణ పెద్ద సినీ స్టార్ అయినా, మామగారు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసినా భర్త రాష్ట్రానికి మంత్రి అయినా కూడా ఇంత ఉన్నతమైన కుటుంబం నుండి పుట్టి, పెరిగినా కూడా ఎక్కడా చిన్న గర్వం కూడా లేకుండా తన సొంత తెలివితేటలతో హుందాగా వ్యాపారంలో రాణించి మహిళా సాధికారితకే వన్నెతెచ్చిన గొప్ప ఆదర్శవంతురాలు నారా బ్రాహ్మణి అని కొనియాడారు. ఉన్నతమైన చదువులు చదివి, ఎక్కడా చిన్న అవినీతి మచ్చ లేకుండా స్వచ్ఛమైన వ్యాపార రంగంలో ఉన్నతంగా రాణిస్తున్న బ్రాహ్మణి ఎంతో ఆదర్శమని చిన్ని కుమారి లక్ష్మి అన్నారు. నారా బ్రాహ్మణి ఇలాంటి సంతోషకరమైన జన్మదినాలు కుటుంబ సమేతంగా మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్నతో పాటు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజ్, సభ్యులు గోగినేని రవి చౌదరి, కొయ్య రమేష్ రెడ్డి, సుందర్ సింగ్, అవనాపు రవిచరణ్, సూర్రెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవంతి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు



**భీమునిపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరనీ విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ రెక్టార్ కె.సమత అన్నారు. తగరపువలస అవంతి కళాశాల ఇండోర్ స్టేడియం లో బుధవారం అవంతి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యతో పాటు ఇతర రంగాలలో ప్రాముఖ్యత సంచరించుకోవాలనీ చెప్పారు. నిరంతరం పట్టుదల, సాధన ద్వారా ఏదైనా సాధించవచ్చనీ తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటి రిటైర్డ్ ప్రొఫెసర్ చందు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని, ఆ లక్ష్యంను చేరడానికి కష్టపడి పనిచేయాలనీ చెప్పారు. మనం ఎంత కష్టపడితే అంత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనీ తెలిపారు. అవంతి విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు ఎందరో దేశ విదేశాల్లో మంచి జాబులు పొందినట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరూ కాలంను వృధా చేయకుండా కష్టపడి చదివాలనీ, లక్ష్యం సాధించాలంటే ఎంతో పట్టుదల ఉండాలనీ, ఆ పట్టుదల మీలో ఉందనీ చెప్పారు. కళాశాల డైరెక్టర్ చంద్రశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, లెక్చరర్ పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలు కార్యక్రమాలు

**భీమునిపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఓఎస్‌జి ఫౌండేషన్, వెంపాడా వెల్ఫేర్ సొసైటీ సహకారంతో లైన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భీమిలి నియోజకవర్గం మాజీమంత్రి శ్రీనివాసరావు విచ్చేసి రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి జన్మదిన వేడుకలు భీమిలి నియోజకవర్గంలో వైభవంగా జరిగిందని చెప్పారు. అక్క రమని పద్మావతి రాము నాయుడు, జగ్గుపల్లి ప్రసాద్, వేంపాడ రమణ, ఉప్పాడనాగేశ్వరరావు, దుప్ప సాయి, సిమ్హా ప్రసన్న, అక్కరమాని చిన్న బాబు, 1 వార్డ్ నాయకులు పాల్గొన్నారు. భీముని పట్నంలో జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా భీమునిపట్నం అవంతి క్యాంపు కార్యాలయం లో కేక్ కటింగ్, అదేవిధంగా గంటస్తంభం వద్ద బాలరాజు, అవంతి రక్తదానశిబిరం ప్రారంభిం చారు. అంతేకాకుండా ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారు. స్థానిక సి.హెచ్.సి.లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గుండాసు మధునాయుడు, వాసుపిల్లి ఎల్లాజీ, మాజీ కౌన్సిలర్ లక్ష్మణరావు, కదిరి ఎల్లాజీ, పాసి స్వర్ణలత, ఎర్రయ్య రెడ్డి, క్రోతి నాగేంద్ర, గౌరీ నాయుడు, మైల్లపల్లి ఆదిశేష, వాసుపల్లి జగ్గారావు, కె.ముత్యాల రావు, హెచ్చెర్ల హరి, కొండ్రు రామసూరప్పుడు, బోని సంజీవ రావు, బాకీ రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పద్మనాభం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



పద్మనాభ మండలంలో బుధవారం మండల ప్రాంగణంలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కనివిని ఎరుగని రీతిలో అంబరాన్ని తాకాయి. ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలలో ఉదయం నుండి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. తర్వాత పులి వేషాలు చిడతలు కోలాటం బాల బాలికల చేత సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముగ్గుల పోటీలను సాంస్కృతి కార్యక్రమాలను తిలకించి ఎన్నడూ లేనంతగా సీఎం జన్మదిన వేడుకలు జరిపించడం సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తులో రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా 60 మంది దాతలు రక్తదానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా అందులో లబ్ది పొందిన 17 సంక్షేమ పథకాల లబ్దిదారుల మధ్య కేక్ కట్ చేసి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను మరింత రెట్టింపు ఉత్సాహం తెచ్చారు. తర్వాత ముగ్గురిలో పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం తల్లిదండ్రులకే కాకుండా అందరికీ బిడ్డ లాంటివాడని మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పద్మనాభం మండల జడ్పిటిసి ఎస్ గిరిబాబు పాండ్రంగి పిఎసిఎస్ అధ్యక్షులు అమ్మజూరి అప్పారావు పద్మనాభం గ్రామ సర్పంచ్ టీ పాప కృష్ణాపురం గ్రామ సర్పంచ్ ఎం అప్పలనాయుడు అయి నాడు సర్పంచ్ మామిడి శివ అయినాడ ఎంపిటిసి కోరాడ రామేశ్వరరావు బీ.తాళ్లవలస సర్పంచ్ చందక శ్రీను మండల వైసీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలు సచివాలం, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి తలుపు తడుతూ... ప్రజాస్పందనను తెలుసుకొంటున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి



**రంపచోడవరం డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రంపచోడవరం మండలంలో ముసురుమిల్లి గ్రామ సచివాలయం పరిధిలోని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. గిన్నెపల్లి, పెద్దబారంగి, ముసలిమిల్లి గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంపచోడవరం శాసన సభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రతి తలుపూ తడుతూ ప్రజా స్పందనను విన్నారు. ఈ మొత్తం 236 గడపలను సందర్శించారు. ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అందజేసిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రతి తలుపూ తడుతు ప్రజలు చెప్పేది సావధానంగా వింటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అర్హత ఉండీ కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందని వారి వివరాలను సేకరించి వెంటనే సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వం అందజేస్తున్నటువంటి పథకాల ద్వారా వచ్చిన డబ్బుల ఏ విధంగా ఉపయోగించుకొని ఆర్థిక బలోపేతానికి కృషి చేశారో అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎంపీపీ, జడ్పిటిసి, మండల కన్వీనర్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఏఎంసీ చైర్మన్, సీతపల్లి గుడి చైర్మన్, కోఆప్షన్ నెంబరు వివిధ కార్పొరేషన్ చైర్మన్ అండ్ డైరెక్టర్లు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం



**ఆనందపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జిల్లా స్థాయిలో ఆనందపురం జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యాశాఖాధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావుకి ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు సాంప్రదాయం నృత్యాలతో సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. శాసనసభ్యులు, కలెక్టర్ చేతులు మీదుగా ఆనందపురం మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి 708 విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ చదువుతోనే భవిష్యత్తు ఉందని గతంలో ప్రభుత్వ పాఠశాలలు అంటే సమాజంలో చిన్నచూపు ఉండేది జగనన్న ఆలోచనతో విద్య విధానంలో పలు సంస్కరణలు అమలు చేసి విద్యార్థులకు స్వర్ణయుగం తీసుకొచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు మాట్లాడుతూ విద్యా సంస్థలలో నాడు నేడు పనులు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్‌లకు ధీటుగా సుందరీకరణ చేసి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని అన్నారు. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు, స్పెషల్ ఆఫీసర్ దేవానంద రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, మండల విద్యాశాఖ అధికారి పద్మావతి, ఎంపీడీవో లవ రాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీపీ శారదా ప్రియాంక, జడ్పిటిసి కోరాడ వెంకట రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను బోట్టా రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణి శంకర్ నాయుడు, సర్పంచ్ చందక. లక్ష్మి, హైస్కూల్ చైర్మన్ అప్పలనాయుడు, ఎంసి చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, మార్కెటింగ్ డైరెక్టర్ రౌతు శ్రీను, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు రౌతు. శ్రీను,హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సోషల్ మీడియా కన్వీనర్ స్వాతి సుధాకర్, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్లు పంపిణీ

**ఆనందపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మాజీమంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జగన్ మోహన రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి జన్మదినం సందర్భంగా పాలవలస పంచాయితీలో వాలీబాల్ కిట్లు, క్రీడా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. వైఎస్ఆర్ నాయకులు నాగోతి మహేష్, నాగోతి శ్రీనివాసరావు, పాలవలస రమణ, బంటుపిల్లి నాయుడు, ధనియాల సూరిబాబు, మహేష్, గోరాజన శ్రీను, బుర్లె వెంకటేష్, గౌరిరాజు, ఎగువ పాలవలస, దిగువ పాలవలస యువకులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**పీఎం పాలెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ఏదైనా కార్యక్రమాలు నిర్వహించే సంగీత ప్రియులు పీపీఎల్ సంగీతాన్ని వినాలంటే లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని ఆసంస్థ మీడియా విభాగం తెలిపింది. లైసెన్స్ లేకుండా పీపీ ఎల్ సంగీతాన్ని ప్లే చేస్తూ కాపీరైట్ నిబంధనలకు ఉల్లంఘిస్తున్న వారిపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసిందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సం గీతాన్ని నూతన సంవత్సరం పిపిఎల్‌ను రెస్టారెంట్, హోటల్స్, లాంజ్లు, రిసార్ట్స్ తదితర వాటిలో వాడరాదన్నారు.

## రక్తదానంలో ప్రపంచ రికార్డు

### -రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 30 వేల మంది రక్తదానం -రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన మంత్రి అమర్నాథ్ -నియోజకవర్గ వ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన సంబరాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

సాధారణంగా రాజకీయ నాయకులు వారి వారి జన్మదినో త్సవాలను అట్టహాసంగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నదే. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పుట్టినరోజును ఎటువంటి అట్టహాసాలకు, ఆడంబరాలకు తావివ్వకుండా సేవా కార్యక్రమాల నడుమ జరుపుకోవడం విశేషం. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్న సంకే తాన్ని ప్రజలందరికీ తెలియజేసే విధంగా జగన్మోహన్ రెడ్డి తన పుట్టినరోజున రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని పార్టీ కేడర్‌కు సూచించారు. బుధవారం ఈ రక్తదాన శిబిరాలు రాష్ట్రంలో ఆషామాషీగా జరగలేదు. పార్టీలోని గ్రామ స్థాయి కార్యకర్త నుంచి నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకుల వరకు జగన్మోహన్ రెడ్డి పిలుపు అందుకుని రక్తదానం చేశారు. అనకాపల్లిలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రక్తదానం చేసి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. అమర్నాథ్ తీసుకున్న చొరవతో నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో రక్తదానం చేయడానికి తరలివచ్చారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా శిబిరాలు ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రానికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష 30 వేల మంది రక్తదానం చేసినట్టు లెక్క తేలిందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇది ప్రపంచ రికార్డు అని ఆయన చెప్పారు. గతంలో దక్షిణాఫ్రికాలో 75 వేల మంది రక్తదానం చేసి రికార్డ్ సృష్టిస్తే, ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 30 వేలమంది రక్తదానం చేసి సరికొత్త రికార్డు నమోదు చేశారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. రక్తదానం వల్ల లక్షలాదిమందికి ప్రాణదానం చేసినట్టు అవుతుందని ఆయన అన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టా మని అన్నారు. మహిళలను ప్రోత్సహించేందుకు ముగ్గులు పోటీలు నిర్వహించామని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకుని కేక్‌లు కట్ చేశారు. జిల్లా వ్యాప్తంగా క్రీడా పోటీలు నిర్వహించారు. విశాఖపట్నం నిర్వహించిన క్రికెట్, బాక్సింగ్ పోటీల కు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వీటన్నిటికీ మించి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల మంది విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది.

## వినియోగదారుల దినోత్సవం విజయవంతం చేయండి : జాయింట్ కలెక్టర్

**పాడేరు డిసెంబర్21,ప్రభాతవార్త**

ఈనెల 24న నిర్వహించనున్న జాతీయ వినియోగదారులు దినోత్సవం విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన కార్యాలయంలో వినియోగదారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ, సివిల్ సప్లై, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ, శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాల న్నారు. వినియోగదారుల హక్కులపై పట్టణంలో ర్యాలీ నిర్వహించి వినియోగదారులను చైతన్యవంతం చేయాలని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర, నియోజకవర్గ పరిశీలకులు వెంకట్రావు



**పాడేరు, డిసెంబర్21,ప్రభాతవార్త**

విద్యపై పెట్టుబడే భవిష్యత్తులో ఫలాలు అందిస్తుందని అదే ఉత్తమ సమాజ నిర్మాణానికి కారణమవుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం తలార్ సింగ్ ఏపీ ఆర్ స్కూల్‌లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర బుధవారం విద్యార్థులకు ట్యాబ్ లు అందజేశారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. ఎనిమిదో తరగతి నుంచి సాంకేతిక విద్యా కూడా అభివృద్ధి చెందేలా ప్రమాణాలు పెంచేందుకు బైజూస్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ప్రభుత్వం నేడు ట్యాబ్‌లు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బైజూస్‌తో జరిగిన ఒప్పందం విషయంలో ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం వారికి ఇష్టం లేదని విమర్శించారు. స్కూలు ప్రిన్సిపాల్, డీఈవో డా.రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**పాడేరు, డిసెంబర్,21,ప్రభాతవార్త**



విశ్వవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జే.సుభద్ర పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాఫీ గెస్ట్ హౌస్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిష్మస్ వేడుకలలో ముఖ అతిధిగా పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ మనకంటూ కొత్తగా ఏర్పడిన అల్లూరి జిల్లాలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. చింతపల్లిలో పాస్టర్ల విజ్ఞప్తి మేరకు, ఇటీవల క్రిష్టియన్ల కోసం శ్మశానం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక పాడేరు శాసన సభ్యులు కే.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ యేసు ప్రభువు జననం ఒక ఆశాకిరణమని కొనియాడారు. ముందుగా ఆహుతలను ఆహ్వానిం చిన మైనారిటీ సంక్షేమాధికారి ఎం.ఎ.రహీం మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం ప్రపంచ మానావాళి కి మంచి సందేశం అందించిందన్నారు. బిషప్‌లు డా.స్టీఫెన్, సంజయ్ కుమార్, దైవ కృప, పాస్టర్లు జాన్ ఫెడ్రిక్, బసువ, డేవిడ్ రాజు, వై.వి. రత్నం, సి.హెచ్.బుల్లయ్య, పుష్ప జోషఫ్ తదితరులు, ఏసు క్రీస్తు సందేశాన్ని అందజేసి, ప్రార్ధనలు చేశారు. ఏపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.టి.నర సింగరావు, జిల్లా అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ పర్యవేక్షకులు శర్మ పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం ఫ్యామిలీతో కలిసి వేడుకగా జన్మదిన సంబరంగా జరుపుకున్నారు. తల్లి విజయమ్మ, బాబాయి వైవి సుబ్బారెడ్డి దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య వైఎస్ భారతితో ఆనందంలో జన్మదిన వేడుకలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జరుపుకున్నారు.

(అల్లిపురం, ప్రభాతవార్త)

# రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పలువురు వైసీపీ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమాలు

వార్తలు లోపల పేజీల్లో...

















## మైక్‌లు అందజేయడం అభినందనీయం

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్**

పాయకరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ప్రేమ్ స్వరూపి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల సంధర్భంగా అందచేసిన మైక్‌లను జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ చేతులమీదుగా పంపిణీ చేశారు. పాయకరావుపేట మినీ ఏసీగ్రంథాలయంలో విద్యార్థులకు సంభందించి జరుగుతున్న అనేక కార్యక్రమాలకు అలాగే మంగవరం రాత్రిస్కూలుకు, వివిధ రాజకీయ సంస్థలకు అవసరంగా మైక్‌లు అందచేయడం అభినందనీయంగా నగేష్ తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా ఇక్కడమినీఏసీ గ్రంథాలయం దాతల సహకారంతో పార్టీలకు అతీతంగా తాను గ్రంథాలయ చైర్మన్ హయాంలో నిర్మించడం జరిగిందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలలో మైక్ ఉపయోగం ఉంటుందని అలాగే కంప్యూటర్ కూడా అవసరమని ఈ విషయంపై కంపెనీ వాళ్ళకు పెద్దలను కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారప్రతినిధి జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల అగ్నిప్రమాదంలో మృతిచెందిన బాదితురాలి కుటుంబానికి 20 వేలు సహాయంగా అందించిన ప్రేమస్వరూపి మినిస్ట్రీస్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమదాత, గ్రంథాలయ ఇన్‌చార్జి వామాల శ్రీను, జిల్లాకార్యవర్గ సభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి, యెలిపేరాజబాబు, కాంగ్రెస్ నాయకులు అప్పలరాజు, దాడిపెదబాబు పాల్గొన్నారు.

## 8వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ





పాయకరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త

జగనన్న పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట 8వతరగతి హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబ్‌లను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు బుధవారం అందచేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్‌కట్‌చేసి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఎంఈఓ కెవిన్‌గాంధీ సభాఅధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడారు. అన్నిరంగాలలో ఎదగాలన్న మంచిఉద్దేశ్యంతో సియం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. 8వతరగతి విద్యార్థినీ విద్యార్థులకు విద్యదిశగా మరింతగా ఎదిగేందుకు ల్యాప్‌టాప్‌లు అందచేసే కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ విషయంలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ముందుగా ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జెడ్పి అతిథిగృహంలో పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్‌కట్‌చేసారు. నిరుపేదలకు దుప్పట్లు పంచిపెట్టారు. అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లావ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైకాపా పేటనియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య, జెడ్పీటిసి లంక సూరిబాబు, ఎంపిపి ఇసరపుపార్వతి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గూటూరుశ్రీను, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పట్టణపార్టీ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, పేటపట్టణ సర్పంచ్ గారాఉషశ్రీప్రసాద్, ఉపసర్పంచ్ జగతాభవానీశ్రీను, చోడిపల్లిశ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు కాదారామకృష్ణ, లొడగలచంద్రరావు, వంగలపూడి రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పిఏసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మళ్ళీ మళ్ళీ జగనే ముఖ్యమంత్రిగా రావాలి

**ఎంపి భీశెట్టి సత్యవతి**





పాయకరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మానవత్వం పరిమళించిన మంచి మనసున్న జగన్ అందరి ఆశీసుస్సులతో మళ్ళీమళ్ళీ ముఖ్యమంత్రిగా రావాలని అనకాపల్లి ఎంపి భీశెట్టిసత్యవతి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకల సంధర్భంగా కేక్‌కట్‌చేసి ఎమ్మెల్యే గొల్లబాబూరావు నోటికి అందించారు. పాయకరావుపేటలో 155 లక్షల నాడు నేడు నిధులతో నిర్మించిన నూతనప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనంను ఎమ్మెల్యే గొల్లబాబూరావు సమక్షంలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపి భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ వైద్యవ్యవస్థకు ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీపథకం ప్రవేశపెట్టి నిరుపేదలు కూడా కార్పోరేట్ వైద్యం చేయించుకునే విధంగా అలాగే అనేక మందికి గుండెకు సంభందించిన శ స్త్రచికిత్సలద్వారా ఆదుకున్నారన్నారు. రైతులకోస ం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆనాడు జలయజ్ఞం రూపకల్పన చేస్తే ఈనాడు ఆయన కుమారుడుజగన్మోహన్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసేందుకు అపర్నిశలు పాటుపడుతున్నట్లు చెప్పారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్య, అమ్మఒడి, విద్యాదీవెన, రైతుసంక్షేమం, నాడుపేడు తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీటవేసారన్నారు. నేడు తాను 7 నియోజకవర్గాల్లో జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం రక్తదానశిభిరంలో రక్తదానం చేస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాలరామారావు, వైకాపా పేటనియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య, జెడ్పీటిసి లంకసూరి బాబు, ఎంపిపి ఇసరపుపార్వతి, మార్కెట్‌యార్డుకమిటీ చైర్మన్ గూటూరుశ్రీను, మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పట్టణపార్టీ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, పేటపట్టణ సర్పంచ్ గారా ఉషశ్రీప్రసాద్, ఉపసర్పంచ్ జగతాభవానీశ్రీను, పిహెచ్‌సి వైద్యాధికారులు, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

## పుణ్యకోటి వాహనంపై ఉపమాక వెంకన్న తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాచల పర్వతంపై స్వయం వ్యక్తంగా వేం చేసిఉన్న శ్రీకల్కి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ధను ర్మాస ఉత్సవంలో భాగంగా 6వ రోజు పుణ్యకోటి వాహ నంపై ఉపమాకవెంకన్న తిరువీదిసేవ జరిగింది. దీనిలో భాగంగా 6వరోజు బుధవారం ఉదయం అర్చక బృందం ఆలయంలో నిత్యకార్యక్రమాలు పూర్తిచేసిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారిని పుణ్యకోటివాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపచేసి గ్రామతిరువీధి సేవ కార్యక్రమం నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు,సంకర్షణపల్లి రాజగోపాలాచార్యులు, పీసపాటివేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, తిరుప్పావైలోని పుళ్ళుం శిలుంబినకాణ్ 6వ పాశురంతో అమ్మవారికి ప్రత్యేక నీరాజనములు సమర్పించి భక్తులు అందరికీ తీర్థగోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బందిసందీప్‌నవీన్, గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్దతులపై శిక్షణా కార్యక్రమం

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం అలాగే ఉద్యానవనశాఖ నక్కపల్లి సంయుక్తంగా దొంకాడ, రేబాక గ్రామాలలో ప్రస్తుతం మామిడితోటలలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్దతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో మామిడితోట లను సందర్శించి ప్రస్తుతం ఉన్న పురుగులు అలాగే తెగుళ్ళగురించి రైతులకు అవగాహన కల్పించారు. మామిడితోటల్లో ప్రస్తుతం తామర పురుగులు ఎక్కువగా ఉన్నాయి. వీటి నివారణకు ఏసిపేటే 1గ్రాము లేదా పిప్రోవిల్ 2 గ్రాములు లీటర్‌నీటికి పిచికారీ చేసుకోవాలని డాక్టర్ రామదుగు ప్రవీణ్ ఉద్యానశాస్త్రవేత్త సూచించారు. పిందె దశలో ఆశించే కాయతొలుచు పురుగు నివారణకోసం సామూహికంగా పొలంలో సాయంత్రం 6గంటల తర్వాత ఎండిపోయిన కొమ్మలతో మంటలు వేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో చేపట్టవలసిన వివిధ రకాలైన యాజమాన్య పద్దతులపై బండినాగేంద్రప్రసాద్ సస్యరక్షణ శాస్త్రవేత్త వివరించారు.

## వైద్యాధికారిగా ఎంపి సత్యవతి వైద్యసేవలు

పాయకరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



అనకాపల్లి ఎంపి భీశెట్టిసత్యవతి పాయకరావుపేట ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రం వద్ద బుధవారం అవసరార్థులకు వైద్యపరీక్షలు చేశారు. ఎంపి సత్యవతి స్వతహాగా డాక్టర్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపధ్యంలో నాడునేడు 155 లక్షల నిదులతో చేపట్టిన పేటపట్టణ వైద్యఆరోగ్యకేంద్రం భవనం ప్రారంభానికి విచ్చేసిన ఎంపి సత్యవతి ప్రారంభం అయిన అనంతరం అనేకమందికి స్టెతస్కోప్‌తో వైద్యపరీక్షలు చేశారు. ప్రాణాలను పోసే డాక్టర్‌ని దేవుడితో సమానంగా పోలుస్తారన్న సంగతి ఎంపీ హోదాలో ఉన్నప్పటికీ వృత్తిధర్మం పాటించిన సత్యవతి ఇందుకు ఉదాహరణగా నిలిచారు. ఎంపిసత్యవతిని అంతా అభినందించారు.

## అమ్మవారి ఆలయంలో సీఎం వైఎస్ జగన్ పేరిట ప్రత్యేక పూజలు

**చైర్‌పర్సన్ సుభద్ర, పరిశీలకులు చొక్కాకులను సత్కరించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**







పాడేరు, డిసెంబర్ 21,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు పాడేరు ఎమ్మెల్యే, అల్లూరిసీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. సిఎం జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు నియోజక్వర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు వైసిపి శ్రేణులు సిఎం వైఎస్ జగన్ పేరిట అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలకు మరింతగా మంచి పాలన అందించాలని ఆకాంక్షించినట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. అమ్మవారిని తొలిసారిగా దర్శించుకున్న నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావుకు అలాగే జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రకు పాడేరు ఎమ్మెల్యే,ఆలయకమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్బ నరసింగరావు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో పడిపోతున్న ఉష్ణోగ్రత

**ఎముకలు కొరికేచలితో ప్రజలు ఇబ్బందులు-మన్యానికి పోటెత్తిన పర్యాటకులు**

పాడేరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



అల్లూరి మన్యంలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రత తగ్గుతూ చలితీవ్రగా ఎక్కువయింది. దీంతో మన్య ప్రజలు చలికి తట్టుకోలేకపోతున్నారు. గత వారం రోజులుగా ప్రతీ రోజూ మధ్యాహ్నం నుంచే చలి గాలులు వీయడంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. ద్వీఛక్రవాహనాలపై వెళ్లే వాహనచోదకుల చేతులు చలి తీవ్రతకు తిమ్మెర్లు ఎక్కుతున్నాయి. మన్యంలో ఉష్ణోగ్రత పడిపోతూ చలి తీవ్రంగా ఉండటంతో ప్రతీ ఒక్కరూ స్వెట్టర్లు,మంకీ టోపీలు,జర్కీనీలు,గ్లౌజ్‌లు,శాలువాలు కప్పుకుంటూ చలికి దొరక్కుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నా ఏజెన్సీలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అరకులోయ,,తాజంగి,కొత్తపల్లి జలపాతం ఇతర పర్యాటక ప్రతేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలి తీవ్రతగా ఉన్నా చలికి ఎంజాయ్ చేస్తున్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రంగా వృద్ధి చెంతున్న వంజంగి హిల్స్ అందాలను తిలకించడానికి వేలాదిగా పర్యాటకులు రాష్ట్రం రలుమూలల నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం నుంచి ఇతర రాస్ట్రాల నుంచి పర్యాటకులు బారులు తీరుతున్నారు. ప్రతీ రోజూ రాత్రి వంజంగి హిల్స్ పర్యాటకులు వెళ్లి వేకువజామున కొండల మధ్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూన్యాని అందాలను తిలకించడానికి వస్తున్నారు. దీంతో వంజంగి పర్యాటక కేంద్రం పర్యాటకులతో కిక్కిరిసిపోతూ ఉంది. ఏజెన్సీలో గత కొన్ని రోజులుగా ఎముకలు కొరికే చలితో ఇక్కడ జీవిస్తున్న ప్రజలు మాత్రం ఇళ్లల్లోనుంచి బయటకు రాకుండా ఇంట్లో ఉంటూ లేదా చలికి తట్టుకోవడానికి ఇంట్లో బొగ్గులు పొయ్యనో లేదా హీటర్‌నో వినియోగిస్తూ చలికి ఉపసమనం పొందుతున్నారు. చలికాలం కావడంతో మంచు కురుస్తుండటంతో రోడ్లు క్లీయరెన్స్ లేక వాహనచోదకులు ఎల్లోలైట్స్ వినియోగిస్తూ వాహనాలను అప్రమత్తంగా నడుపుతున్నారు. ఉదయం 9 గంటల వరకూ మంచు కురుస్తునే ఉండటంతో వాహనాలన్నీ ఎల్లోలైట్లు వేసుకుంటూ వాహనాలను నడుపుతున్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉష్ణోగ్రత పడిపోవడంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంది.

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు

పాడేరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సిఎం జగన్మదినోత్సవం వేడుకలు నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్ బర్త్‌డే పురష్కరించుకుని పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ బర్త్‌డే కేకును ఏర్పాటు చేసారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగా విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు హాజరయ్యారు. వైఎస్ జగన్ బర్త్‌డే కేకును ఎమ్మెల్యే,చైర్‌పర్సన్,పరిశీలకులు కలిసి కేకును కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకున్నారు. సిఎం వైఎస్ జగన్‌కు ఈ వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు వీరంతా తెలియజేసారు. వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, సర్పంచులకు,ఎంపిటిసిలకు కేకును పంచిపెట్టారు.

## సిఎం వైఎస్ జగన్ బర్త్‌డే సందర్భంగా అనాధాశ్రమం పిల్లలకు భోజనాలు ఏర్పాటు

పాడేరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినో త్సవం పురస్కరించుకుని పాడేరు పట్టణంలో నవీన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న తల్లిదండ్రులు లేని అనాధపిల్లల ఆశ్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాలు మేరకు పాడేరు మండల వైసిపి బిసిసెల్ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు భోజనం పంపిణీ కార్యక్రమం బుధవారం ఆశ్రమంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,నాని,ఎంపిటిసి లకే రామకృష్ణపాత్రుడు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను నిరంతరం ప్రోత్సయిస్తాం

**సిడ్బి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్యవెంకటరావు**

పాడేరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త



ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను నిరంతరం ప్రోత్సాయిస్తామని భారతీయ లఘు పరిశ్రమ అభివృద్ధి బ్యాంకు సిడ్బిడిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్యవెంకటరావు అన్నారు. చి న్నతరహపరిశ్రమలప్రోత్సాహక అభివృద్దిసంస్థ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఔత్సాహిక వేత్తలకు సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిడ్బి ఆధ్వర్యంలో సూక్ష్మ,చిన్న తరహ,మద్యతరహా పరిశ్రమల ఏర్పాటు చేయడానికి రుణాలు అందిస్తామన్నారు. వ్యాపారాభివృద్ధికి నిరంతరం తోర్పాటు అందిస్తామన్నారు. బ్యాంకులు సహకారాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ప్రయాణం ప్రారంభించాలని అన్నారు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి అభివృద్ది చెందాలన్నారు. పరిశ్రమలు ప్రారంభించిన దగ్గర నుంచి నిరంతరం వెన్నంటే ఉంటామన్నారు. జిల్లాలో చిన్నతరహ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సుమిత్ తీసుకున్న చొరవ చిన్నపరిశ్రమల ప్రోత్సాహక అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు కృషిని ఆయన ప్రశంసించారు. రుణాలు పొందిన లబ్ధిదారులు ఆత్మవిశ్వాసంతో ధైర ్యంగా ముందడుగు వేయాలన్నారు. రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ వెంకటరావు పిలుపు నిచ్చారు. జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు మాట్లాడుతూ ఏజెన్సీలో వ్యవసాయాధికారిత పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. కాఫీ,మిరాయాలు సాగు ఎక్కువగా ఉందన్నారు. ఏజెన్సీలో గిరిజన యువతకు రుణాలు అందించి ప్రోత్సాయించాలని జెసి సూచించారు. గిరిజన ప్రాంతంలో ప్రాజెక్టు నెలకొల్పడానికి అన్ని విధాల సహకారం అందిస్తామని ఆయన అన్నారు. మండల స్థాయిలో పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. సిడ్బి జనరల్‌మేనేజర్ ప్రమోద్‌కుమార్ విజయవాగియా మాట్లాడుతూ ఉద్యోగాలు పొందే స్థాయి నుండి యువతకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. లీడ్ జిల్లా మేనేజర్ ఎన్.రవితేజ మాట్లాడుతూ50 మంది లబ్దిదారులకు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి 1 కోటి 25 లక్షల రూపాయలు రుణాలు అందిస్తామని ఆయన తెలిపారు. 11 మంది లబ్దిదారులకు రూ/-25 లక్షల రుణాల చెక్‌లను అందజేసారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు నవీన్‌కుమార్‌డిఆర్‌డిఎ పిడి మురళి,సిడ్బి ఎంజి ఎస్ శర్మ,కెవిఐసి,కెవిఐబి యూనియన్ బ్యాంక్ శిక్షణా సంస్థ అధికారులు, ఎపిఎంలు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ.కోటి నలభైఏడు లక్షలు

సింహాచలం ప్రభాతవార్త



సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ.1,47,63,967లు, భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 0.152.400 మిల్లి గ్రాముల, వెండి-10.070.000 గ్రాములు.. 41 రోజులకు యూఎస్‌ఏ 286 డాలర్లు, బ్యాంక్ ఆఫ్ మలేషియా 2 రిమ్స్, నేపాల్ -70 రూబిస్, సెంట్రల్ బ్యాంక్ స్వామివారికి సమర్పించారని కార్యనిర్వహణాధికారి త్రినాద్‌రావు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి.

## నక్కపల్లిలో సిఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

**అన్నీ సర్దుకుంటాయి - నాదీ బాధ్యత**

**- ఎన్నికల పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య**







నక్కపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి 50 సంవత్సరాలు చేరుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు వేడుకలను రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లి పార్టీ కార్యాలయంతో పాటు పాటు పలు గ్రామాల్లో బుధవారం వైకాపా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, వీసం రామకృష్ణ, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సీనియర్ పార్టీ నాయకులు అయినంపూడి మణిరాజు, సర ్పంచ్ నేతల జయరత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బర్త్ డే కేక్‌ను కట్‌చేసి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర ్భంగా ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ, పాయకరావుపేట నియోజక్వర్గంలో శాసన సభ్యులకు, కార్యకర్తలకు మధ్య ఉన్న విభేదాలు కొద్దిరోజుల్లో సర్దుకుంటాయని ఎవరూ ఇబ్బంది పడాలి ్సన అవసరం లేదని, ఆ బాధ్యత నాదని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరికి టిక్కెట్ ఇస్తారని మనకు తెలియదని, కానీ ప్రసుత్తం శాసన సభ్యులను మనం కలుపుకొని పోవాలి, ఆయన కూడా కలుపుకొని పోయే విధంగా అందరం నడవాలని అన్నారు. భవిష్యత్‌లో ఇవన్నీ ఉండవని, అందరం వైఎస్సార్ పార్టీ కార్యకర్తలుగా పార్టీకోసం కష్టపడాలి ్సన అవసరం ఉందని అన్నారు. వీసం రామకృష్ణ మాట్లాడుతూ, పాయకరావుపేట నియోజకవర్గంలో మొదటి నుంచి పార్టీకోసం కష్టపడ్డవారిని గుర్తించాలని, పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పనిచేస్తామని, 2024లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చూడటమే మా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు గంటా తిరుపతిరావు, తోట సత్తిబాబు, కొల్నాటి బుజ్జి, తంగెళ్ల కృష్ణ, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, పెదపూడి శంకరరావు, చంద్రరావు, కొలుకులూరి సురేష్ వర్మ, పార్టీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, నవర నూకరాజు శర్మ, అల్లాడ కొండబాబు, కంబాల అమ్మోరయ్య, ముద్దా శ్రీను, వెదుర్ల పాపారావు, సకురు రమణ, గొడుగుల బంగార్రాజు, దేవవరపు వెంకట సత్యయ్య, చంటిరాజు, పలివెల వీధి శ్రీనివాసరావు, మాడెం రాజు, బుజ్జి, కొల్నాటి నానాజీ, అంబి, పోతంశెట్టి బాబ్జీ, మామిడి వరహాలు, ఉపసర్పంచ్ వీసం రాజు, క్రి బాబ్జీ , మనబాల తాతారావు , పద్మశాలీల సంఘం నాయకులు నాగుతో పాటు ఉన్నారు.

## నక్కపల్లిలో టీడీపీ నిరసన



నక్కపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ టీడీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నక్కపల్లిలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ నినాదాలు చేస్తూ ప్లేకార్డులు పట్టుకొని ప్రదర్శించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి, పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ప్రతీ ఒక్కరికి వివరిస్తూ, వారి అభిప్రాయాలు సేకరించారు. మండలపార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అడ్డూరి లోవరాజు, అల్లాడ తాతారావు, అల్లా సన్యాసిరావు, రాము, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, పెదిరెడ్డి రమేష్, కోసూరి లోవరాజు, కోసూరి శ్రీను, నగిరెడ్డి రమణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన విద్యార్థుల వేడుక

నక్కపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:




నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటిసంవత్సరం విద్యార్థులు కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్. శివయ్య మాట్లాడుతూ, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రదర్శించిన విద్యార్థులు నృత్యప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కుందూరుకు సత్కారం



నక్కపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:

సిఎం కప్ కబాడ్డీ పోటీల్లో భాగంగా నక్కపల్లి వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజును ఘనంగా సత్కరించారు. బుధవారం పోటీలు ముగింపు అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తున్న సందర ్భంలో రాజు పర్యవేక్షణను మెచ్చుకొని పాయకరావుపేట శాసన సభ్యులు గొల ్లబాబూరావు, చిక్కాల రామారావు, శీరం నర్సింహమూర్తి, జనపరెడ్డిశేషారత ్నం, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, గొర్లబాబూరావు ,సూరకాసుల గోవిందు, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, గొర్ల నర్సింహమూర్తి, పోలిశెట్టి పెద ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పేదలకు మేలు జరిగిందంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనే

**సీనియర్ న్యాయవాది బైపా**

నక్కపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:



ఈ రాష్ట్రంలో పేదలకు పూర్తి స్థాయిలో మేలు జరిగిందంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డివల్లేనని, అటువంటి ముఖ్యమంత్రిని ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, వారిగుండెల్లో నిలిచిపోతారని రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు ఏపీ లీగల్ సెల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని వేంపాడు గ్రామంలో పలువురు మహిళలను, పేదలను కలిసి నవరత్నాల పథకాలు పైన, వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకొని, ముఖ్యమంత్రి మీ ఆశీసు ్సలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, బీసీ,ఎస్సీ ్ట,ఎస్టీ, మైనార్టీలకు మేలు జరిగిందంటే అది ఒక్క జగన్మోహన్‌రెడ్డి ఆలోచనేనన్నారు. అటువంటి నవరత్నాల పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని చెబుతూ, గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి పేదల ప్రజలకు ఇంటి వద్దకే సేవలందే విధంగా చేసిన ముఖ్యమంత్రి జగన్ ్మహన్‌రెడ్డి నాయకత్వాన్ని పదికాలాల పాటు ఉండాలనేది ప్రజల ఆకాంక్ష అని అన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానాలను కల్పించడంతో పాటు గడప గడప ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రజా ప్రతినిధులు వెళ్లి వారి కష్టాలు అడిగి తెలుసుకొని, ఇంకేమి చేయాలి మనం ప్రజలకు అనే విధంగా ఆలోచిస్తున్నారంటే అది ఒక్క జగన్‌కే చెల్లిందని అన్నారు. మూడు రాజధానుల నిర్ణయం ఎంతో మేలు జరుగుతుందని, విశాఖ పరిపాలన రాజదానిగా ఉండాలి ్సన అవసరం ఎంతైనా ఉందని, అన్నిటికీ అనువైన ప్రదేశమని అరుణ్‌కుమార్ అన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా పనిచేసి 2024కి మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని సిఎంగా చూడాలని, అది అందరి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ సభ్యులు వి.చిన్నారావు ఉన్నారు.

## జగనన్న జన్మదినం సందర్భంగా సింహాద్రినాధునికి రోటవేటర్ విరాళం

సింహచలం, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం కృష్ణాపురం గోశాల అభివృద్ధి కొరకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే రోటవేటర్‌ను బోయల జనార్ధన్‌రెడ్డి, ఇరగల భాస్కర్‌రెడ్డి, ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా స్వామివారి కైంకర్యార్థం సమర్పించడం జరిగింది. దేవస్థానం ట్రస్టీలు గంట్ల శ్రీనుబాబు, వారణాసి. దినేష్‌రాజ్ మాట్లడుతూ ఇది ట్రాక్టర్‌తో నడిచే రోటరీ టిల్లేజ్ పరికరం. ఇది మట్టిని కత్తిరించడం, పల్వరైజ్ చేయడం, కలపడం, చదును చేయడం ద్వారా భూమిని దున్నడానికి బ్లేడ్‌ల శ్రేణిని ఉపయోగిస్తుంది. భూమిని సమం చేస్తుంది అని మరియు కూరగాయలు మొక్కలు, పంటలను నాటడానికి సిద్ధం చేస్తుంది. ఈ పరికరాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బోయల జనార్ధన్‌రెడ్డి, ఇరగల భాస్కర్‌రెడ్డి సంయుక్తంగా బహూకరించారు. సుమారు ఎకరా స్థలాన్ని దున్నించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ త్రినాధ్‌రావు దాతలు ద్వారా పరికరాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. ట్రస్టీలు శ్రీదేవివర్మ శ్రీదేవి సువ్వాడ పాల్గొన్నారు. దున్నిన ప్రదేశంలో గులాబీ మొక్కలు నాటారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వైసీపీ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమాల దృశ్యమాలిక








## ఆడారి తులసిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరం



అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

సర్వేంద్రియాణం నయణం ప్రదానం అనే నానుడిని నిజం చేస్తూ ఆడారి తులసిరావు (ఏటిఆర్ ట్రస్ట్) విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఉచిత కంటి వైద్యశిబిరం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కొణతాల సుధా ఆధ్వర్యంలో స్థానిక మరిడిమాంబ కళ్యాణమండపం వద్ద ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది వరకు ఉచిత కంటి పరీక్షలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ కొణతాల సుధాజగన్‌మోహన్‌రావు, పిలకా రామ్మోహన్‌రెడ్డి బోగవెల్లి నాగభూషణం, దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, చట్టి నూకరాజు, క్రరి బాలు, భూషా అప్పలరెడ్డి పాండు, శ్రీనివాసరావు, వరలక్ష్మీ, బాబురావు, పెద్ద ఎత్తున స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి ఆవ వద్ద జగన్ జన్మదిన వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్ మునగపాక మండలం వాడ్రాపల్లి ఆవ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిధిలుగా పాల్గొన్న యలమంచిలి నియోజవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) ఎలమంచిలి నియోజకవర్గం అబ్జర్వర్ రొ ంగలి జగన్నాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి ఎలమంచిలి మునగపాక మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కౌమర దశ బాలికలకు హెల్త్ సమస్యలు, కెరియర్స్‌పై అవగాహన

### పూర్, నిర్మాణ్ సంస్థల ప్రతినిధులు శైలా, మయూర్ పట్నాల



అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పూర్ నిర్మాణ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న కౌమర దశ బాలికలకు నెలసరి సమస్యలు, కెరియర్ గైడెన్స్‌పై ప్రాజెక్ట్ రైజ్ పేరిట పూర్తి అవగాహన కల్పిస్తున్నట్టు ఎన్‌ఆర్‌ఐ సంఘ సేవకురాలు శైలా తాళ్ళూరి తెలిపారు. డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరంలో బుధవారం సంస్థ ప్రతినిధులుతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో సరైన అవగాహన లేక పాఠశాలల్లో పడుతున్న అనేక ఇబ్బందులు పడుతున్న అనేక ఇబ్బ ందులు తమ దృష్టికి రావడంతోపై కార్యక్రమంపై విస్తృత కార్యక్రమాలు9 చేపడుతున్నట్టు వెల్లడించారు. 7వేల ప్రభుత్వ పాఠశాలలో 20లక్షల మంది బాలికలకు పీరియడ్స్ లిటరసీ, కెరియర్ గైడెన్స్ పట్ల 90 నిమిషాల విడిదిగల వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో 8 9 10 తరగతి చదువుతున్న విద్యార్థినులకు నెలసరి సమాయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. నిర్మాణ్ ఫౌండర్ పట్నాల మయూర్ మాట్లాడుతూ జీవితంలో స్థిరపడే మార్గాలు, 18004252425 ట్రోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహా యజ్ఞంలో సాగే ఈ కార్యక్రమానికి సహకారం అందజేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్ మేనేజర్ కె పద్మ, డాక్టర్ అపర్ణ, రేష్మా జైన్, ధ్రువ్ విజయబాను, నిర్మాణ్ కోసీఈఓ ఉమాకేశాని, సీనియర్ మేనేజర్ సిహెచ్ లతా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా కళాశాలలో జాబ్ డ్రైవ్‌లో సాధించిన 31 మంది ఉద్యోగులు

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



డాక్టర్ విఎస్ ప్రభుత్వ కృష్ణా డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో రాధారామ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ నందు స్టోర్స్ మేనేజర్లు, స్పోర్ట్స్ అసోసియేట్లో జాబ్ డ్రైవ్ నిర్వహించగా 31మంది ఉత్తీర్ణత సాధించి స్టోర్స్ మేనేజర్స్‌గా ఉద్యోగాలు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలియజేశారు. ఈ జాబ్ డ్రైవ్‌ను నిర్వహించడానికి శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ సీనియర్ హెచ్ ఆర్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, ఐక్యు, ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు, కామర్స్ విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ లలిత, బీబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, కామర్స్ విభాగం సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రాజకుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గంలో పండుగ వాతావరణం తలపించిన జగన్ జన్మదిన వేడుకలు

### పెద్దఎత్తున రక్తదానంలో పాల్గొన్న యువకులు -పేద ప్రజలకు వస్త్రదానం చేసిన కెకె రాజు



అల్లిపురం, డిసెంబర్ 21,ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పండగ వాతావరణాన్ని తలపించాయి. కార్యక్రమంలో భాగంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డితో కలిసి కె కె రాజు కేక్ కట్ చేశారు. అనంతరం ఇక్కడ నిర్వహించిన రక్తదాన శిబిరంలో కె కె రాజుతో పాటు యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పేద ప్రజలకు కె కె రాజు చేతుల మీదుగా వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పాద యాత్ర ద్వారా ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వారి కష్టాలను తీర్చిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు సుమారు 5లక్ష 25వేల మంది విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల్లో మమేకమయ్యే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రూపకల్పన చేశారు. పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమనే భావనతో భద్రతలు నిర్వహిస్తున్నారని అన్నారు. తండ్రికి మించిన తనయుడిగా పేరు సంపాదించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. నేడు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఉన్న ఆయన అభిమానులు ఒక పండుగల నిర్వహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్, బర్కత్ అలీ సాడి పద్మ, ఆళ్ల లీలావతి, యాత్ర కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, సీనియర్‌నాయకులు, పిఎస్ఎన్ రాజు, పేడాడ రమణికుమారి బి కాశీ విశ్వనాథం ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, వార్డు ఇన్‌చార్జి సీనియర్ నాయకులు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## కెకె రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోతు సత్యనారాయణ

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు వైసీపీ నాయకులు పోతు సత్యనారాయణ పాల్గొని రక్తదానం చేశారు.

## నాగవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు



అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మునగపాక మండలం నాగవరం సచివాలయం కొత్త నాగవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) నిర్వహించడం జరిగింది. జగనన్న మూడేళ్ళ పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఎంకా ఏమైనా పదకాలు అందలేధా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది గ్రామస్తులు తెలియజేసిన వివరాల ప్రకారం తక్షణమే వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కొత్త నాగవరం గ్రామంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వంద రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా మునగపాక మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అదికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ ప్రాపర్టీ షోలో 300 ప్రాజెక్టులు



అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

క్రెడాయ్ ఆధ్వర్యంలో ఈనెల 23నుంచి మూడ్రోజులు పాటు ప్రాపర్టీ షో నిర్వహించనున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. 8వ సారి నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో 300వందల ప్రాజెక్టులు వుంటాయిని తెలిపారు. బుధవారం ప్రముఖ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో క్రెడాయ్ విశాఖ చైర్మన్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈషోకు టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, మంత్రులు విడదల రజిని, బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్నాథ్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ, సహా ఎమ్మెల్యేలు, హాజరు కానున్నట్లు తెలిపారు. సొంతింటి కల నెరవేర్చుకునేందుకు వినియోగదారులకు ఈ ప్రదర్శన ఓ వేదిక కానుందని క్రెడాయ్ విశాఖ అధ్యక్షులు కెఎస్ఆర్ కె రాజు తెలిపారు ఎస్‌బిఐ సహా వివిధ బ్యాంకులు తమ ఆఫర్లు ప్రకటించనున్నాయని, విల్లాలు ఫాట్లు కొనగోలు చేసేందుకు ఇదే మంచి తరణమన్నారు. ఈ ప్రదర్శన కన్వీనర్ వి శ్రీను మాట్డాడుతూ ప్రదర్శనలో భాగంగా గంటగంటకు లక్కీడీప్‌లో గోల్డ్ వాయిస్, జంపర్ డ్రాలో స్కూటర్ బహుమతులుంటాయన్నారు. క్రెడాయ్ కార్యదర్శి ఈ ఆశోక్ మాట్లాడుతూ ఇంటీరియర్ సామగ్రి సూపర్ లగ్జరీఫ్లా విశేషాలను ఇక్కడ తెలుసుకోవచ్చని ఈనెల 23, 24, 25 తేదీల్లో ఉదయం మంచి రాత్రి వరకు ఉండే ఈ ప్రదర్శనను అన్ని వర్గాలు విజయవంతం చేయాలని కోరారు.

## వృద్ధులకు అండగా వైసీపీ ప్రభుత్వం కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



వృద్ధులకు వైసీపీ ప్రభుత్వం నిత్యంఅండగగా ఉంటుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన వ్యయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం 49వ వార్డు పరిధిలో పట్టాభిరెడ్డి గారె ట్స్ వద్ద నున్న వానప్రస్థవృద్ధాశ్రమంలో 14వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులకు అన్నదానం చేశారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పంచారు. అనంతరం 15 లీటర్లు, సామర్థ్యం గల వాటర్ గీజరును ఆశ్రమం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో మొదటిగా గుర్తించిన సమస్య వృద్ధులదేని వృద్ధాప్యంలో వారు ఎదుర్కొంటున్న సమస్యను నేరుగా గుర్తించిఇన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం చేసిన మొదటి సంతకం వృద్ధాప్య పెన్షన్ పెంపుదలపై అని గుర్తు చేశారు. 65 సంవత్సరాలు నిండిన వృద్ధులే పెన్షన్ అందుకునే తరుణంలో వృద్ధాప్య సమయంలో ఎవరిపై ఆధారపడకుండా వృద్ధులకు చేయూతనిచ్చే విధంగా 65 సంవత్సరాలు నుంచి 60 సంవత్సరాలకు కుదించి రెండు వేల నుంచి దఫాలుగా మూడు వేలకు పెంచుతూ కీలకమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్లు, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్‌రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు, సాడి పద్మ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ సపంగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

ఆరిలోవ, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహారెడ్డి జన్మదినం పురష్కరించుకొని బుధవారం స్థానిక 11వ వార్డు ఆరిలోవ వృద్ధాశ్రమంలో ఘనంగా జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్య కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్పొరేటర్ చేతుల మీదుగా వృద్ధాశ్రమంలో వృద్దులు పండ్లు చేశారు. కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, నగరాల డైరెక్టర్ మీనాక్షి, పార్టీ నాయకులు బాలరాజు, శ్రావణి, రాజులమ్మ, సుజాత, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, ప్రజల ముంగిటకే

### - పాలనలో వైవిధ్యభరితమైన సంస్కరణలతో మూడున్నర ఏళ్ళు

### - 86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, ప్రజల ముంగిటకే పాలనలో వైవిధ్య భరితమైన సంస్కరణలతో మూడున్నర ఏళ్ళుగా రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం రాష్ట్ర ఆదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్‌చార్జి అయిన దామా సుబ్బారావు వార్డు కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, కడేగొండి శ్రీను, శ్రీనివాస్ పట్నాయక్ రామచంద్ర రాజు, భూపతిరాజు, నిర్మలమ్మ, యోహాను చిట్టి దేవుడు, పరదేశి, మాటూరు శ్రీనివాసరావు, మేస్త్రీ శ్రీను ప్రసాద్, వర్మ, జీవన్, అల్లాఉద్దీన్, బాల, మోహన్, మూర్తి రాజు, సాయి అర్జున్ నాయుడు, మల్లిక, ఆనంద్ రెడ్డి దేవా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ కార్యాలయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

విశాఖలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్, రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, నగర మేయర్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, సమన్వయకర్తలు, నియోజక వర్గం పరిశీలకులు, అధిక సంఖ్యలో మహిళా నాయకులు పేడాడ రమణికుమారి, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్స్ కార్పొరేటర్లు, రాష్ట్ర జిల్లా వివిధ డైరెక్టర్లు, వార్డు పార్టీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా వార్డు మండలం వివిధ అనుబంధ విభాగాలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## చెస్ బాక్సింగ్ క్రీడాకారిణి అరుణకు బ్రాండిక్స్ రూ.లక్ష సాయం

### అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించిన దొరైస్వామి



అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

చెస్ బాక్సింగ్ లాంటి క్లిష్టమైన క్రీడల్లో రాణిస్తున్న కోరుకొండ అరుణకు బ్రాండిక్స్ సంస్థ బాసటగా నిలిచింది. అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెంకు చెందిన అరుణ వరల్డ్ చెస్ బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటి బంగదారు పతకాన్ని సాధించింది. గ్రామీణ కుటుంబంలో జన్మించి పేరికాన్ని అధిగమించి ఘన కీర్తని చాటుతున్న అరుణకు బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరైస్వామి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. బాక్సింగ్ సంబంధించి పరికరాలు కొనగోలు చేసి తన సత్తా మరింతగా చాటుకునే వీలుగా ఈ నగదు సాయం దోహదపడగలదని దొరస్వామి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న బ్రాండిక్స్ సంస్థ యువతకు ముఖ్యంగా మహిళలు క్రీడాలతో సహా అన్ని రంగాల్లో రాణించేందుకు సంస్థ తరపున చేయూత ఇచ్చేందుకు ఎప్పుడూ మంఉదుంటుందని అన్నారు. కఅరుణ ముందుముందు చెస్ బాక్సింగ్‌లో అంతర్జాతీయ క్రీడల్లో మరింతగా తన ప్రతిభను చాటుకుని ఎన్నో అవార్డులు రివార్డులు సాధించాలని బ్రాండిక్స్ సంస్థ తరపున ఆశీర్వాదం అందించారు. అరుణను ఆదర్శంగా తీసుకుని గ్రామీణ ప్రాంత యువకులు మహిలలు తమ ఆశయాలు సాధనతో, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని దొరస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ సంస్థ ప్రతినిధులు శరవణన్, ఉదిత వీరబాహు, చరిత తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6 నుంచి ఏపి గ్లోబల్ హెల్త్ సమ్మిట్

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా వైద్యం వృద్ధి చెందుతున్న నేపధ్యంలో రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వైద్యుల మధ్య విజ్ఞానాన్ని పరస్పరం భాగస్వామ్యం చేసుకునేందుకు అనువుగా అమెరికన్ అసోసియేషన్ ఆప్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ జనవరి 6 నుంచి ఎనిమిదో తేదీ వరకు హోటల్ నోవాటెల్‌లో గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌రిటైర్డ్ డాక్టర్ టి.రవిరాజు, ఏపీ అధ్యక్షులు ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ రావకొల్లి తెలిపారు. ఇండియాకు చెందిన వైదుయలు దాదాపు ఎనిమిది వేల మంది అమెరికాలో నివాసం ఏర్పాట్లు చేసుకున్నారని వారిని ఇక్కడికి రపి ్పంచి ఈ సదస్సులో పాల్గొనేలా చేస్తున్నామని వివరించారు. ఏపి అధ్యక్షులు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రవికొల్లి ఇందుకు సంబంధించి సహకారం అందిస్తున్నారని చెప్పారు. ప్రపంచ దేశాల్లో నివసిస్తున్న వైద్యుల్లో చైతన్య కలిగించేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుందని కోవిడ్ వల్ల సదస్సు జరగలేదన్నారు. ముఖ్యంగా ఏపి అధ్యక్షులు ఇండియాలోని ఏ రాష్ట్రానికి చెందిన వారైతే ఆపీ అధ్యక్షులు అవుతారో ఆ రాష్ట్రంలో గ్లోబల్ హెల్త్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అమెరికాలో స్థిరపడ్డ వంద మంది ప్రతినిధులు ఈ సమ్మిట్లో పాల్గొంటారని వివరించారు. ముఖ్యంగా ఈ సమ్మిట్లో మెడిసిన్ సైకియాట్రి, గ్యాస్ట్రోఎంటరాలజీ, కిడ్నీ, న్యూబోర్డు, హెల్త్ మధుమేహం, ఆంకాలజీ కార్డియాలజీ, న్యూరాలజీ అంధత్వం వంటి వ్యాధులపై ృధానంగా చర్చిస్తామని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ఉంటుందని తెలియజేశారు. మహిళా వింగ్‌కు సంబంధించి అన్న విషయాలను ప్రముఖ గైనకాలజిస్ట్ టి.రాధ చూస్తారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని సదస్సు ప్రారంభానికి ఆహ్వానించామని, ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా వైద్యంలో ఆధునిక పోకడలు పరిజ్ఞానంపై చర్చించే అవకాశం ఏర్పడుతుందని డా.టి రవిరాజు పేర్కొన్నారు. తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్లను కూడా సదస్సు ఆహ్వానించమని తెలిపారు. ఈ సమావేశంలో ఏపి అధ్యక్షులు డా.రవికొల్లి ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి బుచ్చిరాజు, కోచైర్మన్ డా.టి రాధ, డా.విజయ్ శేఖర్, డా.నవీన్, డా.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు బ్రోచర్ ఆవిష్కరించారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, SAKALABATHULA SATEESH KUMAR S/o Sakala bhakthula Ramanaji Rao R/o Tf-402, Pampana Towers, Sarvaka damba Park Street, Anakapalle, Vizag Changing My Name From Sakalabathula Sateesh Kumar To Sakalabhaktula Sateesh Kumar S/o Sakalabhaktula Ramanaji Rao Henceforth Being Called As SAKALABHAKTULA SATEESH KUMAR For All Purposes. (Ro.No.45317)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## జీకేవీధిలో ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల వైసీపీ నాయకులు



**గూడెంకొత్తవీధి డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమర్థవంతమైన పాలనతో ముందుకు నడిపిస్తూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా అందరి దీవెనలు నిండుగా ఉండాలని మనసున్న మహారాజుగా కలకాలం వర్ధిల్లుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, వైసిపి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచులు కొర్ర సుభద్ర, బొబ్బిలి లక్ష్మి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్ లోతా దేముడు, ఎంపిటీసీలు పసుపులేటి నాగమణి, రాజులమ్మ, మండల సీనియర్ నాయకులు ప్రసాద్, అరుణ్ కుమార్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ఘనంగా జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు



**మధురవాడ, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధినాయకత్వం ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా చేస్తున్న సంబరాల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు ఆధ్వర్యంలో 5వ వార్డు మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్ఎల్ఏ ముత్తంశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. అతని చేతులమీదుగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు, పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాసరావు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు పిల్లాసూరిబాబు మార్కెటింగ్ కమిటీ సభ్యుడు జెఎస్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## చుక్కపల్లిలో రాష్ట్రస్థాయి ఎడ్ల బళ్ల పోటీలు

**మాడుగుల డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మాడుగుల నియోజక వర్గ పరిధిలో గల చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందాలు నిర్వహించారు. ఈ పోటీలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి, విజయనగరం, కాకినాడ, కోనసీమ, విశాఖ, పశ్చిమగోదావరి జిల్లాల నుండి 15 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. పోటీలో గెలిచిన మొదటి మూడు బహుమతులు కాకినాడ జిల్లాకు దక్కాయి. అనంతరం విజేతలైన వారికి మంత్రి చేతుల మీదుగా నగదు, బహుమతులను ప్రదానం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సీయం జగన్ జన్మదినవేడుకలను నిర్వహించిన చుక్కపల్లి గ్రామ వైసీపీ నాయకులను మంత్రి ముత్యాల నాయుడు అభినందించి, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఉరుకోటి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ, స్థానిక జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి, ఎంపీపీ కురచ జయమ్మ, సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాస్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం



**మాడుగుల, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** ఏనాడు లేనటువంటి ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని, రాష్ట్ర ప్రజలకు ఏమి కావాలో ఏం చేయగలిగితే అవ్వ తాత అక్కచెల్లెళ్ల మ్మల చిన్నారులు ముఖంలో ఆనందం చూడగలమో తెలిసి నేత జగన్ మాత్రమేనని, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం కేకోటపాడు మండలం ఈ కోడూరు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా ఎదిగి ప్రతి పేదవాడి బిడ్డ ఉన్నత చదువులు చదవాలని, గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి తగ్గకుండా అత్యాధునిక సౌకర్యాలతో విద్యార్థులకు చక్కని పరిసరాలు ఏర్పాటు సీఎం జగన్ చలువేనని మంత్రి ముత్యాలనాయుడు అన్నారు. అనంతరం సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలను నాటి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారులు, మండల జెడ్పీటీసీ అనూరాధ, ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కర్రిముఖిపుట్టు పంచాయితీలో ఇదేం ఖర్మ

### టీడీపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం మారుమూల కర్రిముఖిపుట్టు పంచాయితీ గేదలబంధ, బరెంగుల గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠ పాత్రో ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కి గ్రామస్తులు మహిళలు పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనం తరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బరెంగుల గ్రామంలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులెన్స్ సేవలు వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా రోడ్డు పరిస్థితి నెలకొని ఉందని బారెంగుల గ్రామంలో మిని అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, గేదలబంద దాసరిపుట్టు, బరెంగులు గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించలేని పరిస్థితి ఉందని రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారని రోడ్డు సౌకర్యం తక్షణమే పరిష్కరించాలని వైసిపి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరి పాంగి శాస్త్రీబాబు, మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, టీడీపి సీనియర్ నాయకులు నీలకంఠ పాత్రో, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరంజి ప్రసాద్, మండల టీడీపీ సీనియర్ నాయకులు కిల్లో లైకాన్, పెలమల చిరంజీవి, కిముడు రాందాసు,కూడ సుబ్రమణ్యం, మండి కిషోర్ కుమార్, రఘుపతి పడాల్, కొచ్చో రాందాసు, గంగాధర్, మండి ప్రభాకర్, మధు, గడుతుల మురళి గ్రామ టీడీపీ నాయకులు గల్లెల దొన్నో, వంతాల వెంకటరావు,రామకృష్ణ, రమణ చిందజివి, కొండలరావు, సొన్ను, వంతాల రాంబాబు, గుంట హరి, మొచ్చాడి ధనుంజయ్, చలపతి, తంగుల భాగీరథి తదితరులు గెదెలబంద, బారెంగుల, దాసరిపుట్టు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం మనందరి బాధ్యత : ఎంపీపీ



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** సమాజంలో మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నా రు. మండల కేంద్రంలో జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-1లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, అధికారులు, ఉపాధ్యాయులు మొక్కలను పలు ప్రదేశాలలో నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి సీతమ్మ మాట్లాడుతూ పచ్చదనాన్ని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలు నాటడం మానవుల జీవన విధానంలో భాగం కావాలన్నారు. కాలుష్యం నుంచి విముక్తి పొందాలంటే పచ్చదనాన్ని పరిరక్షించుకోవాలని ఆమె అన్నారు. వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డి.చంద్రశేఖర్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు సుభాష్ చంద్ర, రమేష్, నరసింగరావు, ఎంపిటీసీ కమల, హెచ్ఎం లక్ష్మి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ నారాయణపడాల్, కార్తీక్, బీట్ ఆఫీసర్స్, శ్రీను, వెంకటపతిరాజు, సాయి, చరణ్, అనూష, రామారావు, టి.ఎం శివ లక్ష్మి, వైసీపీ మండల నేతలు, జగబంధు, మత్స్యలింగం, గాసిరావు, తిరుపతి, రామ్మూర్తి జయదేవ్, రామాదాసు, కొండలరావు, దాసు, వెంకట్, మోహన్‌రావు, పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



**కోటవురట్ల,డిసెంబర్21, (ప్రభాతవార్త)** మండలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టి నరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన కోటవురట్లలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే బాబు రావు కట్ చేసి, నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. కైలాసపట్నంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్య నారాయణరాజు, వైస్ ఎంపిపి దత్తుడు సీతబాబు, జెడ్పీటీసీ ఉమాదేవి, సిద్దబత్తుల సత్య నారాయణ, సర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ముంచంగి పుట్టు మండల కేంద్రంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ సీనియర్ నాయకుల అధ్యక్షతన ఎంపిపీ అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని మండల కేంద్రంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ నందు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు రొట్టెలు, ఎనర్జీ డ్రింక్స్, పాలు, పంచే కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్న 2024 ఎలక్షన్లో 175 సీట్లకు గాను 175 సీట్లు గెలిచి 40సం.ల రాజకీయం అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని గెలవనీయకుండా మేమంతా పార్టీ బలోపేతనికి కృషి చేస్తామని రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముఖ్యంగా గిరిజన ప్రాంత అభివృద్ధికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు నేరుగా తమ ఇంటి వద్ద అందుతుందని ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓటమి లేని పార్టీగా కృషి చేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా పలువురు తెలియజేశారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి, మండల ఎంపిటీసీలు, కమల, నబ్బో, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, నీలకంఠం, గంగాధరం, నర్సింగరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా మత్స్యలింగం, కిముడు గాసిరాం, రాందాస్, అరబీరు జగబంధు, గంపరాయి రామ్మూర్తి, సుందర్‌రావు, జగన్నాథం, సోనియా తిరుపతి, మణికేశ్వరరావు, మోదకొండ మాస్టర్ మోహన్, జయదేవ్, కొండలరావు, తిరుపతి, రాంప్రసాద్, శివ, దాశరధి పార్టీ యువ నాయకులు దేవా, దాసు, పులిరాజు, వెంకట్, రాంప్రసాద్, రాంబాబు, హనుమంతరావు, గౌరీ శంకర్, కోటేశ్వరరావు, తిరుపతిరావు, పిత్బాస్, త్రినాథ్, రాంబాబు, జగన్నాథం పడాల్, సోనియా, విక్రమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సీతం విద్యార్థుల రక్తదానం



**మాధవధార, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. విజయనగరం ఎమ్మెల్యే గృహంలో జరిగిన ఈ శిబిరంలో సీతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొని రక్తదానం చేశారు.

## ఘనంగా ప్రజాహిత కార్యక్రమం



**మాధవధార, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఎన్ఆర్ ఈడిసీఏపీ చైర్మన్ అండ్ విశాఖ ఉత్తర నియోజకవర్గ కన్వీనర్ కె.కె రాజు పిలుపు మేరకు 51వ డివిజన్, గాంధీ నగర్లో డిఆర్యూసీ వాల్తేర్ డివిజన్ మెంబర్, విశాఖ వైఎస్సార్సీపి నాయకురాలు వై.వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజాహిత కార్యక్రమంతో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో వార్డులోని సుమారు వందమంది వృద్ధులకు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. పైడి శ్రీనివాస్, దిడ్డి రమేష్, ప్రసూన రెడ్డి, మహిళా నేతలు ఎం.దమయంతి, రత్నం, కె.రాణి, సాధూ, శ్యామ్, గణేష్ పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

### జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ -వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పరిశీలకులు చొక్కాకుల, జిల్లా చైర్‌పర్సన్ సుభద్ర





**పాడేరు, డిసెంబర్21,(ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాడేరు శాసనసభ్యులు, వైసిపి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా ముందుగా మన్యప్రజల ఆరాధ్య దైవం శ్రీ పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాడేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగ రావు కలిసి అమ్మ వారి ఆలయంలో సీఎం జగన్ పేరిట ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సీఎం జగన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. సంక్షేమ సారథి జగన్మోహన్ రెడ్డి మళ్లీమళ్లీ ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని ప్రార్థించినట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. అక్కడ నుంచి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు ఎమ్మెల్యే జిల్లా చైర్‌పర్సన్ పరిశీలకులు రోగులకు పంపిణీ చేశారు. పాడేరు శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో జగన్ బర్త్ డే కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా తలారిసింగి సిఏహెచ్ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, చైర్‌పర్సన్ సుభద్ర, పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, డా.నరసింగరావు, పాడేరు డివిజనల్ అటవీశాఖ అధికారి వినోద్ కుమార్ మొక్కలు నాటారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మనసున్న మహారాజు, గిరిజనుల పక్షపాతి, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గిరిజనులందరూ తరుపున జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. పాడేరు నియోజకవర్గ ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

## పాడేరులో చిరు వ్యాపారస్తులకు మార్కెట్ ఏర్పాటు చేయాలి: ఏఐటియుసీ డిమాండ్

### పాడేరులో చిరు వ్యాపారులు ర్యాలీ -మార్కెట్ ఏర్పాటుకు జేసీ హామీ



**పాడేరు, డిసెంబర్21,(ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో పాడేరులో గల చిరు వ్యాపారస్తులకు, చేతి వృత్తుల వారికి ఫుట్‌పాత్ వ్యాపారస్తులకు, తోపుడుబండ్లపై కూరగాయలు పళ్ళు బట్టలు చెప్పులు వ్యాపారాలు చేసే వారికి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్ శివ శ్రీనువాసుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్, కో-కన్వీనర్ జల్లి రాజబాబు, అమర్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జిల్లాల విభజన అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో రోడ్లు వెడల్పుకై, డ్రైనేజీ నిర్మాణంకై ట్రాఫిక్ అంతరాయం తొలగించాలని తదితర కారణాల వలన పోలీస్, పంచాయితీ అధికారులు వ్యాపారాలు రోడ్లపై తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో చిరు వ్యాపారస్తులకు వ్యాపార భద్రత లేకుండా పోయిందని అన్నారు. సుప్రీంకోర్టు వీధివిక్రయదారులు చట్టం చేసినప్పటికీ అది మున్సిపాలిటీల వరకే వర్తించేదిగా ఉండడం వలన పంచాయితీ పరిధిలో వీధి విక్రయదారుల్లో భాగమైన చేతువృత్తుల వారు, ఫుట్‌పాత్ వ్యాపారులు, చిరువ్యాపారస్తులు, తోపుడుబలపై పూలు, పండ్లు, కూరగాయలు, బట్టలు, ఫ్యాన్సీ తదితర వ్యాపారాలు చేసుకునే వాళ్లునష్టపోతున్నారని అన్నారు. వీరికి మున్సిపాలిటీలో మాదిరిగానే పంచాయితీ పరిధిలో వెండింగ్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన అనంతరం అల్లూరి జిల్లా జా యింట్ కలెక్టర్ శ్రీనివాసు స్పందించి స్థలం సర్వే చేసి మార్కెట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చా రు. ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయ దారుల కార్మిక ఫెడరేషన్ మండల కన్వీనర్ కో కన్వీనర్లు సిహెచ్. వరలక్ష్మి, ఎస్.వరలక్ష్మి, వసంతకుమారి, మచ్చమ్మ, లక్ష్మి, రంభ, రుబ్బు రాము పాల్గొన్నారు.

## జిల్లాలో 143 గ్రామాల్లో భూ సర్వే పూర్తి:జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



**కోటవురట్ల, డిసెంబర్21, (ప్రభాతవార్త)** జిల్లాలో 143 గ్రామాల్లో భూ సర్వే పూర్తయినట్లు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. బుధవారం కోటవురట్ల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో భూ సర్వేపై జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ రెండో విడత భూ సర్వే 161 గ్రామాల్లో జరుగుతుందన్నారు. కోటవురట్ల మండలంలో నాలుగు సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. 6గ్రామాల్లో సర్వే కొనసాగుతుందన్నారు. అనంతరం కోటవురట్ల సమావేశ మందిరంలో బాలికల్లో రక్త హీనతపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాలికల్లో రక్త హీనత రాకుండా మేలైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. తడిచిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జేసీని జెడ్పీటీసీ ఉమాదేవి కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జానకి, ఎంపిడిఓ చంద్ర శేఖర్, పిఓ సుజాత పాల్గొన్నారు.

## విద్యార్థి, గిరిజన, మహిళ, కార్మిక, ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో మూడవ రోజు కొనసాగుతున్న దీక్షలు

### గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల మరణాలు అరికట్టాలి -గిరిజన ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తూ గిరిజన ప్రజా ప్రతినిధులను హేళన చేస్తూ, గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేయాలి: ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ డిమాండ్



**పాడేరు, డిసెంబర్21,(ప్రభాతవార్త)** గిరిజన ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తూ గిరిజన ప్రజా ప్రతినిధులను హేళన చేస్తున్న గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పి ఓ రోణంకి గోపాలకృష్ణను తక్షణమే సరెండర్ చేయాలని, బుధవారం మూడవ రోజు దీక్షలు కొనసాగింది. ఈదీక్షలకు మద్దతుగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ బృందం శిబిరంలో కూర్చుంది. కె.రాజశేఖర్ సమావేశంలో మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులను వేధింపులకు పాల్పడుతూ గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులను హేళన చేస్తూ గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పి ఓ రోణంకి గోపాలకృష్ణను తక్షణమే ప్రభుత్వం సరెండర్ చేయాలన్నారు. పెదబయలు మండల తహశీల్దార్ ఆత్మహత్య చేసుకోవడానికి, పాడేరు ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలకృష్ణ వేధింపులే కారణమని, ఐటీడీఏ పిఓను తప్పించడం కోసం సామాన్య గిరిజన ఉద్యోగులను సస్పెండ్ చేయడం తగదన్నారు. వారి సస్పెండ్‌ను తక్షణమే ఎత్తివేయాలన్నారు. గిరిజన వ్యతిరేకి పాడేరు ఐటిడి ఏపీఓ రోణంకి గోపాలకృష్ణను ఈ ప్రాంతం నుండి బదిలిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూడవ రోజు దీక్ష కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఈశ్వర్, నాగరాజు, ఆమోష్, అనిల్, సాయిశంకర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ కిల్లో ప్రభుదాస్, చిన్నారావ్, మువ్వల లక్ష్మణరావు, కే లత కుమారి, జీవన్ కృష్ణ పాల్గొన్నారు.

## పోరాటాలతోనే కార్మిక హక్కుల రక్షణ, విశాలమైన కార్మిక ఉద్యమం నిర్మించండి

### సిఐటియు జిల్లా మహాసభల్లో జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పిలుపు



**పాడేరు, డిసెంబర్21,(ప్రభాతవార్త)** కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతిఘటించడం ద్వారా కార్మిక హక్కులు రక్షణ సాధ్యమవుతుందని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పిలుపునిచ్చారు. సిఐటియు అల్లూరి జిల్లా ప్రథమ మహాసభలు 2022 డిశంబర్ 20,21 తేదీల్లో శ్రీ మోద కొండమ్మ కళ్యాణ మండపం, పాడేరులో జరిగింది. ప్రతినిధుల సభ ప్రారంభానికి ఆర్మ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతోనే విశాల కార్మిక ఉద్యమం నిర్మించడానికి వేదిక కానుందని, పోరాటాలతోనే కార్మిక హక్కులు రక్షణకు సాధ్యమౌతుందని అన్నారు. కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి కార్మిక హక్కులను హరించే కుట్రపూరితమైన వైఖరిపై విశాలమైన ఉద్యమ వేదికకు కార్మికవర్గానికి సమీకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.బేబి రాణి మాట్లాడుతూ కార్మికవర్గంలో పెరుగుతున్న మహిళలపట్ల మానవత్వం మంటగలిపేలా ప్రభుత్వాల పాలన సాగుతుందని, గిరిజన ప్రాంతంలో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోయినా యాప్ల పేరుతో అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్స్, మెడికల్ రంగంలో అధికారుల వేధింపులు అధికమయ్యాయని అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన సమస్యలపై నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమానికి కార్మికవర్గం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.మహేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిల్లో ప్రభుదాస్ సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు నివేదిక ప్రవేశపెట్టగా 11 మండలాల నుండి, 16 రంగాల నుండి కార్యదర్శి నివేదికపై చర్చించి రిపోర్టింగ్ ఇచ్చారు. అధ్యక్షవర్గంగా బోనంగి చిన్నయ్యపడాల్, శెట్టి నాగరాజు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వ్యహరించగా మహాసభలో 19 రకాల సమస్యలపై తీర్మానాని జిల్లా ఉపాధ్యక్షుడు పి.బాలదేవ్ ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, సిఐటియు జిల్లా నాయకులు మంగమ్మ, బుజ్జిబాబు, పోతురాజు, సుందరరావు, గిరిజన సంఘం నాయకులు సోమేలి చిట్టిబాబు, సత్యనారాయణ, జిల్లా నుండి హాజరైన ప్రతినిధులు పాల్గొని మహాసభను విజయవంతం చేశారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**ఎస్.రాయవరం. డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని కోరుప్రోలు గ్రామంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఒక అన్నగా ఒక బిడ్డగా నీరజనాలు అందుకుంటున్న మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు బడుగు బలహీన వర్గాల ఆశలకు ఒక వారధిగా ఉన్నతమైన వ్యక్తిత్వంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న వ్యక్తి జగనన్న అని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుని ఈ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను తన పాలనతో మరికొన్ని సంవత్సరాలు పరిపాలించేలా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ జగనన్న జన్మదినోత్సవ వేడుకలను చూస్తుంటే ఒక పండుగ వాతావరణం నెలకొందని ఇటువంటి మరెన్నో పుట్టినరోజులు జగనన్న జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు మాతా గురునాధరావు, రాజా రమేష్, బాబురావు, మందగోదుల రమణ, శ్రీను రాజు, అప్పలరాజు, నాగేశ్వరావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎఫ్ గ్రామ కన్వీనర్లకు శిక్షణ



**నక్కపల్లి, డిసెంబరు 21 (ప్రభాతవార్త)** నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం, వరకూ పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎస్ఎస్ఎఫ్ (సమరసతా సేవా ఫౌండేషన్) గ్రామ కన్వీనర్ల శిక్షణా శిబిరం నక్కపల్లి మండల కన్వీనర్ దవర సింగి రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రతినిధి రాధాకృష్ణ, ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, ఆధ్యాత్మికవేత్త పేకేటి రాజారావు, పీసీసీ ప్రతినిధి జగతా శ్రీను హాజరయ్యారు. ధనుర్మాసం నుంచి జనవరి ఉగాది వరకూ ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గ్రామ కన్వీనర్లు ఏ కార్యక్రమాలు ఎప్పుడు. చేపట్టాలో పాయకరావుపేట నియోజకవర్గం ధర్మ ప్రచారక్ కట్టా వీరబాబు, కోటవురట్ల మండలం ధర్మ ప్రచారక్ నక్కా సత్యనారాయణ వివరించారు. టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ మాట్లాడుతూ హిందూ ఇందులో జిల్లా ప్రతినిధి పోతు రంగారావు, ప్రసాద్ మాస్టారు, విజయ్‌కుమార్, కక్కిరాల సురేశ్, నున్న కాశీ విశ్వ శ్రీనాధ్. కొత్త భగవాన్ పాల్గొన్నారు.

## వాడవాడల్లో జగన్ జన్మదినోత్సవ వేడుక







**నక్కపల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, క్రీడాకార్యక్రమాలు అటు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, ఇటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండలంలోని నక్కపల్లి డిఎల్ పురం, దేవవరం, ఉద్దండపురంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించారు. 50 పడకలు ఆసుపత్రిలో పళ్లు, రొట్లు, పాలు పంపిణీ, వస్త్రాలు పంపిణీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీటీసీ గోసల కాసులమ్మ సర్పంచ్ నేతల జయరత్నకుమారి, అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు వీసం నానాజీ, వీసం రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి బుజ్జి, గంటా తిరుపతిరావు, ముద్దా శ్రీను, దేవవరపు సత్తియ్య, జి.బంగార్రాజులతో పాటు డిఎల్‌పురంలో లొడగల చంద్రరావు, సర్పంచ్ కిల్లాడ కృష్ణ దేవవరంలో గొర్ల నర్సింహమూర్తి, ఉద్ధండపురంలో మాజీ ఎంపీపీ బొల్లంబాబ్జీ, ఎంపీటీసీ బచ్చలరాజులు ఉన్నారు.







నక్కపల్లి మండలం ఉపమాక శివారులో జరిగిన సీఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో ముగ్గుల పోటీలు, వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతుల మీదుగా బహుమతులను అందజేస్తున్న దృశ్యం. అనంతరం మండల నాయకులు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే గొల్లబాబూరావును ఘనంగా సత్కరించారు. బొల్లంబాబ్జీ, యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, జనపరెడ్డి శేషారత్నం ఉన్నారు. (నక్కపల్లి-ప్రభాతవార్త)

# అంగరంగ వైభవంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, డిసెంబర్21, ప్రభాతవార్త

బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గాజువాక నియోజకవర్గంలో ప్రతి వార్డులో వైసీపీ కార్యకర్తలు అభిమానులు 3వందల యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగిందని ఈ రాష్ట్రంలో కనీవిని ఎరగని రీతిలో ప్రతి ఒక్క పేద బడుగు బలహీన వర్గాలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మూడున్నర సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేసారని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు బడుగు బలహీన వర్గాలకు ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ఆయన నాయకత్వంలో సంవత్సరం కాలంలో ఇంకా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తారని అన్నారు. కార్యక్రమంలో 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి, రాజాన రామారావు, ఉరుకూటి చందు, ఇమ్రాన్, బొడ్డు నరసింహపాత్రుడు, ఇల్లపు వరలక్ష్మి, గుడివాడ అనూష, భూపతిరాజు సుజాత, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, గొందేశి శ్రీనివాసరెడ్డి, గంగులూరి రోజారాణి, రెడ్డి జగన్నాధం, డీవీ వెంకటఅప్పారావు, బోగాది సన్యాసిరావు, దొడ్డి రమణ, కోమటి శ్రీను, గొందేశి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, తిప్పల గోపి, ఎండీ గౌస్, మంత్రి మంజుల, బొడ్డ గోవింద్, చిత్రాడ మధుసూదనరెడ్డి, సుమన్, కాకినాడ పెంటారావు, రామలక్ష్మి, పద్మ, ఆళ్ల, వనపల్లి ప్రసాద్, జుత్తులక్ష్మి, లోకనాథం పాల్గొన్నారు.

# మేయర్ చేతుల మీదుగా నిరాశ్రయులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ




ఆరిలోవ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు బుధవారం స్థానిక 11వ వార్డు ఆరిలోవ ముస్తఫాకాలనీ ఉన్న ఓల్డ్ ఏజ్ హోంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జజ్జర సత్యనారాయణ సూర్యప్రభ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ హాజరై వైఎస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదినం కేక్ కట్ చేశారు. అనంతరం మేయర్ దంపతులు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం, దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పేదల హృదయాలను గెలిచిన మనిషి వైఎస్ జగనని, ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా ఆయన ఉంటారని మరో 30 ఏళ్ళు పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్నారు. ఆయన పుట్టిన రోజున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న జజ్జర సత్యనారాయణ సూర్యప్రభ దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నిదురు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు పద్మ, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బొని శ్రీను, అమ్మనాన్న వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు యలమంచిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు

ఆరిలోవ, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం రాష్ట్ర బీసీ కార్యాలయంలో నగర బీసీ సెల్ అధ్యక్షులు సత్యాల సాగర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ విజయ్‌చంద్ర, మాజీ మార్కెటింగ్ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు, సిటీ జనరల్ సెక్రటరీ సత్యాల వెంకట్, ఈస్ట్ సీసెల్ ప్రెసిడెంట్ విక్రర్, నగర పద్మశాలి ప్రెసిడెంట్ వానపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం



ఆరిలోవ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

జీవీఎంసీ 11వ వార్డు ఆరిలోవ డ్రైవర్స్ కాలనీలో బుధవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని, భారీగా పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు, చెత్త పన్నుల వసూలుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మగ్గ రాజారావు, వార్డు కార్యదర్శి ఆటోతుల అప్పలనాయుడు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శులు మూడి అప్పారావు, బి.సూర్యనారాయణ, సి.హెచ్ ఆదినారాయణ, మంగరాజు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమెజింగ్ క్రిస్మస్ వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



క్రైస్తవుల వారిచే నిర్వహించబడుతున్న అమెజింగ్ క్రిస్మస్-2022 వేడుకలు నగరంలోని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పాస్టర్ అభిషేక్ మార్క్ ఆధ్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు నాటిక, కొరియోగ్రఫీ, కేక్ కటింగ్, క్యాండిల్ లైట్ సర్వీస్‌ను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా పేదలకు విధవరాళ్లకు వస్త్రాలు అందజేసి విచ్చేసిన ప్రతిఒక్కరికి భోజనవసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి క్రీస్తు ఛర్చ్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ ఎం ఏ పాల్ హాజరై క్రిస్మస్ సందేశం ను అందించారు. ఈ సందర్భంగా ప్రపంచంలోని ఆత్మీయమైన కొరియోగ్రఫీ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖులు వెంఎంఆర్ డిపి చైర్మన్ ఆళ్ళరామిని విజయనిర్మల ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమేజింగ్ లవ్ ఫ్రెండ్స్ ఫామిలీలు పాల్గొన్నారు.

# ఏకలవ్య ఇంగ్లీషు మీడియం మోడల్ స్కూల్‌ను పిఓ తనిఖీ

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో ఉన్న ఏకలవ్య ఇంగ్లీషు మీడియం మోడల్ స్కూల్‌ను బుధవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, సబ్‌కలెక్టర్ శుభం బన్సల్ కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. సౌకర్యాలు, డార్మెటరీ, ల్యాబ్ రూమ్, స్టోర్‌రూమ్‌ను పిఓ పరిశీలించారు. విద్యార్థులకు మెనూను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయవచ్చునని పిఓ అన్నారు. ప్రహరీగోడ నిర్మాణంలో స్థల వివాద సమస్యపై డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్టడీ టూర్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. క్లాస్.4 ఉద్యోగుల భర్తీకి ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రావాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించేటట్లు చూడాలని ప్రిన్సిపాల్ యం.వి.కృష్ణారావుకు పిఓ సూచించారు. ఇతరులను పాఠశాలలో ప్రవేశానికి అనుమతించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ కోసు జానకమ్మ, విఆర్వో భారతి, పంచాయితీ కార్యదర్శి మల్లేశ్వరరావు సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో పేదలు బతకలేని పరిస్థితి

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ



(అనకాపల్లి, ప్రభాతవార్త)

దేశం మొత్తంలోని ఆంధ్రాలోనే డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కువ అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. జగన్ పుట్టినరోజు వేడుకలకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దారుణం అని అన్నారు. వైకాపా పాలనలో పేదలు బతికేలని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జగన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దారుణం అని అన్నారు. వైకాపా పాలనలో పేదలు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణం 84వ వార్డు చేపల బజార్, నెయ్యల వీధి, ఉప్పలవారి వీధి తోటకూరపేట ప్రాంతాల్లో 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం వలనే రాష్ట్రానికి ఈ ఖర్మ పట్టిందని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ టిడ్కో గృహాల విషయంలో అబద్ధాలు చెప్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర తెలుగు మహిళ నాయకులు కొణతాల లక్ష్మికుమారి, కసిరెడ్డి సత్యనారాయణ, సాలాపు మోహన్, శ్రీకాకుళం, గణపతి, రేబాక, ఈశ్వర అప్పారావు, బాబ్జీ పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వ్యవసాయ మోటార్ దగ్ధం

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం గడుతుర్తి పంచాయతీ దోసెలపాలెం గ్రామానికి చెందిన దాలి లక్ష్మయ్య అనే గిరిజన రైతుకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్ షార్ట్ సర్క్యూట్ వల్ల 20 తేదీ రాత్రి కాలిపోయిందని సర్పంచ్ నవిరాల చంద్రుడు తెలిపారు. రైతు నేరుగా సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ (లైన్‌మెన్) తెలిపితే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ అన్నారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే స్థానికంగా సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్లను ఉండేలా చూడాలని సర్పంచ్ అధికారులను కోరుతున్నారు.

# 6వ వార్డు శంకుస్థాపన కార్యక్రమాలు




అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 6వ వార్డులో మరమ్మత్తులు, పాడైపోయిన సింప్లెక్స్ ట్యాంక్‌ల స్థానములో కొత్తవి ఏర్పాటుకు అమరావతి హాసింగ్ కాలనీ కే 1, హౌసింగ్ కాలనీ కె 2లలో జీవీఎంసీ సాధారణ నిధులు 49.15 లక్షలు రూపాయల వ్యయంతో లక్ష్మీవానిపాలెం కమ్యూనిటీ హాల్ రెండో ఫ్లోర్ నిర్మాణంకి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్, చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వృద్ధులకు చీరలు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు కోసం ప్రజలు నుంచి పుట్టిన నాయకుడుకు వాడవాడలా పుట్టినరోజులు జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేదల పక్షపాతి అని తండ్రి ప్రజాపాలన ఆశయాలకు అనుగుణంగా పాలన అందించే వారసుడు ఈయనికి అభివృద్ధి రెండు కళ్ళు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త




ఆంధ్రా యూనివర్సిటీ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మణబాబు, వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.కృష్ణ మోహన్, రెక్టార్ ప్రొ.సమత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాబా, పోలమాంబ ఆలయ చైర్మన్ మద్ది శంకర్ రెడ్డి, వీరకుమార్, రామిరెడ్డి తదితర కేడర్ నాయకులు పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగనన్న జన్మదినాన్ని నిరాశ్రయులకు చీరలు పంపిణీ చేసిన మేయర్ గొలగాని

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా నిరాశ్రయులకు చీరల పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు బుధవారం ఆమె వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 3వ జోన్ పరిధిలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్ నైట్ షెల్టర్‌లోని నిరాశ్రయులకు సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య సమన్వకర్త సనపల నారాయణస్వామి మాధవధార వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని నిరాశ్రయులకు చీరల పంపణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతో ఉత్సహంగా కేక్ కటింగ్ చేసారు. పేదల హృదయాలు గెలిచిన మనిషిగా అయినా చిరస్మేరయంగా గుర్తుండిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రొ.అర్జున్ జీవి రమణ, నైట్ సేల్టర్ నిర్వాహకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీఎస్టీ నిర్వాసితుల నాయకులు ములకపల్లి అప్పారావు 22వ వర్ధంతి



## ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, డిసెంబర్21, ప్రభాతవార్త.

ఎస్సీఎస్టీ నిర్వాశితుల నాయకులు స్వర్గీయ ములకలపల్లి అప్పారావు 22వ వర్ధంతి సందర్భంగా ములకలపల్లి ప్రకాశ్, ప్రకాశ్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ వార్డులో కిమ్స్ ఐకాన్, వి డెంటల్, విశాఖ డైరీ సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్, దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి శిబిరాలను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. సుమారు 2వేల మంది శిబిరానికి వచ్చి పరిక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, యొల్లబిల్లి వెంకటరావు, గంగులూరి రోజారాణి, ములకలపల్లి వంశీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వాడవాడలా జననేత జన్మదిన వేడుకలు




గాజువాక, డిసెంబర్21, ప్రభాతవార్త

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జనం మెచ్చిన జననేత ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వాడవాడలా బుధవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ అంటేనే క్రమశిక్షణకు మారు పేరు అన్నట్లుగా కార్యకర్తలే మార్గదర్శులుగా ముందుకెళ్తూ తాను ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పక్క రాష్ట్రాలు కూడా మెచ్చేకునే విధంగా తన కంటూ ఇమేజ్ సంపాదించుకున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి. అటువంటి తమ నాయకుడు జన్మదిన వేడుకలను ప్రజా సంక్షేమానికే తోడ్పడే విధంగా కార్యకర్తలు, నాయకులు ఆచరించి చూపారు. వాడవాడలా రక్తదానాలు, పేదలకు వస్త్రాల పంపిణీ, వృద్దులకు రగ్గుల పంపినీ వంటి సేవా కార్యక్రమాలకే ప్రధాన్యతను ఇచ్చి తమ నాయకుడి పేరు నిలబెట్టారు.

60వ వార్డులో వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంచారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో నాయకులు బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

72వ వార్డు గాజువాక వైసీపీ కార్యాలయంలో వార్డు ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. కేక్ కటింగ్ చేసి తినిపంచుకున్నారు. అనంతరం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు




ఉరుకూటి అప్పారావు, మధుసూధన్, వాసవినాయుడు, రామకృష్ణ, కుమార్‌సాయి, రమేష్, ఎస్‌కెఎంఎల్ దిలీప్, జీఎస్ఎన్ రాజు, శత్రఘ్నుడు, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు. 75వ వార్డులో వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం 3వందల మంది వృద్దులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గంగులూరి రోజారాణి, ములకలపల్లి వెంకటేశ్, గొందేశి వెంకటరమణారెడ్డి, కాకినాడ పెంటారావు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గేదెల మధుసూధన్, సుమన్ వాస అప్పలరెడ్డి, గొందేశి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 86వ వార్డు కూర్మన్నపాలెం నందు ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లేళ్ల దిలీప్ చక్రవర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్దులకు చీరలు, పండ్లు, రొట్టెలు, స్వీట్లు, దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మురళీమోహన్, ఆడారి అనిల్, టీవీ9 నాయుడు, సంతోష్, ముకుందరావు, శ్రీనివాసరావు, మేస్త్రీ, వేణు కొండలరావు, నరసింహనాయుడు, మౌనిక, విజ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

పరవాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌ను ఆగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ కృషి చేస్తు వివిధ సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పియస్ రాజు లు అన్నారు. సియం జగన్ జన్మదినం సందర్భంగా పరవాడ వైసిపి కార్యాలయంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పియస్ రాజుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసారు. ప్రత్యేక రక్తదాన శిభిరం నిర్వహించారు. సంతబయలు వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, సీనియర్ నాయకులు చుక్కరామునాయుడు, చల్లా కనకారావు, చింతకాయల సుజాత ముత్యాలు, పెదిశెట్టి పూజ శేఖర్, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, బొండా కనకారావు, పిఎసియస్ ఛైర్‌మేన్ బురద రాజు, నాయకులు బుగిడిగోవింద్, యంఎస్ఎంఇ డైరెక్టర్ నదియా, పైల హరీష్, మద్ది శ్రీనువాసరావు, నందవరపు శ్రీనువాసరావు పాల్గొన్నారు.

# మాడుగుల నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

## -రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం కోటపాడు మండలం కింతాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో బుధవారం ఉదయం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. కోటపాడు కింతాడ సచివాలయం పరిధిలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు 16.18 కోట్ల రూపాయలతో వివిధ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందజేత, జల్ జీవన్ మిషన్ ద్వారా 2.34 కోట్ల ఖర్చుతో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు 20వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన పలు నీటి టాంకులు ఏర్పాటు చేశారు. గృహ నిర్మాణ పథకంలో 60 మందికి ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిశీలన చిన్నారులతో సంభాషణ, చిన్నారుల పౌష్టికాహారం, అమలుపై ఆరా, ప్రభుత్వ పాఠశాలను పనులను పరిశీలించారు.



# చెత్తవేయరాదు.. ప్లాస్టిక్ వాడరాదు

## అతిక్రమిస్తే రూ.వెయ్యి జరిమానా - అధికారుల నోటీసులు

కొయ్యూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రతీఒక్కరూ తమ వ్యర్థాలకొరకు ప్రత్యేకంగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేసుకోవాలని, అలాగే ప్లాస్టిక్‌ను వాడరాదని లేదంటే రూ.వెయ్యి జరిమానా విధించబడుతుందని మండలంలోని వివిధ గ్రామసచివాలయ అధికారులు స్థానిక వ్యాపారులకు, రైతులకు, ఇతర కార్యాలయాలకు నోటీసులు అందజేస్తున్నారు. బుధవారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో పంచాయితీ కార్యదర్శి రాంబాబు, వాలంటీర్లు వ్యాపారులు తదితరులకు నోటీసులు అందజేశారు. వ్యాపారులు తమ దుకాణాలవద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేసుకొని చెత్తలను అందులో వేయాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా వాడకూడదన్నారు. ఆసుపత్రుల్లో కూడా సిరంజి, తదితర వ్యర్థాలను ప్రత్యేకంగా ఉంచి దూరంగా పారవేయడానికి పంచాయితీఅధికారులతో సహకరించాలని కోరారు. జనవరి 1,2023 నుండి ఈ నిబంధనలు అమల్లోనికి వస్తాయన్నారు.

# వ్యవస్థల్లో మార్పులు తెచ్చిన ఘనత సిఎం జగన్‌దే

## జగన్ పుట్టినరోజు వేడుకల్లో మండల వైసిపి నేతలు



కొయ్యూరు, డిసెంబర్21, ప్రభాతవార్త

పాలనా వ్యవస్థల్లో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రతిపేదవాడికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలాచేసిన ఘనత సిఎంజగన్‌కే దక్కుతుందని మండల వైసిపినేతలు అభివర్ణించారు. బుధవారం సిఎంజగన్ 50వ పుట్టినరోజు వేడుకలను మండలంలోని కొండగోకిరి పంచాయితీ, గుజ్జుమాను పాకల్లో వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వైసిపిఅధినేత సిఎంగా పదవిచేపట్టడం రాష్ట్రప్రజల అదృష్టంగా వర్ణించారు. రాష్ట్రప్రజల సంక్షేమాన్ని అభిలాషించే సిఎంజగన్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, చింతపల్లి ఎఎసిచైర్మన్ కొప్పురాజులమ్మ, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, బిసి కార్పోరేషన్‌డైరెక్టర్ నాగమణి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, మండలనాయకులు గాడిసత్యనారాయణ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్ సోమన్నదొర, బండిసుధాకర్, కాళ్లవనంబాబు, సావిత్రి, నానాజి, పాటిశేఖర్, రీమెలగంగాధర్ పాల్గొన్నారు. కంఠారంలోకూడా గాడినాగమణి, గాడిసత్తిబాబు నేతృత్వంలోనూ, రాజేంద్రపాలెంలో వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, వెలుగువిఒఎ భవాని నేతృత్వంలోనూ జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

# అవరోధాలను అధికమిస్తాం.. హైడ్రో ప్రాజెక్టు అడ్డుకుంటాం

## చింతలపూడి ముఖ్యకార్యకర్తల సమావేశంలో సిపిఐ నేతలు

కొయ్యూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



సుమారు 32 గ్రామాల మనుగడ ప్రశ్నార్థకంగా మారనున్న హైడ్రో పవర్‌ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎన్ని అవరోధాలు ఎదురైనా అడ్డుకుంటామని సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ ప్రతినబూనారు. బుధవారం మండలంలోని చింతలపూడిలో సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ డిసెంబర్ 26 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా ప్రతిశాఖలో పార్టీజెండాను ఆవిష్కరిం చాలని కార్యకర్తలకు సూచించారు. విధిగా పార్టీసభ్యత్వం వసూలుచేయాలని తీర్మానం చేశారు. గ్రామాల్లో సిపిఐ పార్టీని పూర్వవైభవానికి ప్రతీఒక్క కార్యకర్త కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండలపార్టీకార్యదర్శి ఇరువాడదేముడు, ధన్యంరాజుకనకరాజు, మొల్లనాగరాజు, మాదల సత్యనారాయణ, కుడుములరాజు, వియ్యపు నానాజి, దర్శిసతీష్ పాల్గొని పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు.

# రంగురాళ్ళ క్వారీలో తవ్వకందారులపై భైండోవర్

గొలుగొండ డిసెంబర్ 21, ప్రభాతవార్త

అరిల్లోవ అంటవీ ప్రాంతంలో రంగురాళ్ళు తవ్వకాలకు పాల్పుడిన 27మందిపై బైండోవర్ నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణరావు తెలిపారు. ఈనెల 12 ఫారెస్టు అదికారులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి 27మందిపై బైండవర్ నమెదు చేసామన్నారు. తవ్వకాలకు పాల్పుడిన అడ్డల్లోవ, సుద్దలపాలెం, అప్పన్నపాలెం, కంఠారం, సాలికమల్లవరం గ్రామాలకు చెందిన 27మందిగుర్తించి విచారణ చేసి కేసు నమెదు చేసామన్నారు. బుదవారం వారిని తహశీల్దార్ కోర్టులో హాజరుపర్చామని ఎస్ఐ తెలిపారు.

# కాసులిస్తేనే... పట్టా అయినా పథకమైనా...

## వైసిపి ఎంపిటీసి రుత్తుల శివరామకృష్ణ

గొలుగొండ డిసెంబర్21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కాసులిస్తేనే ఇంటి పట్టా.. సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎఎల్‌పురం-2 వైసిపి ఎంపిటీసి రుత్తల శివరామకృష్ణ అరోపించారు. అల్లూరి పార్కులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో తోటి వైసిపి ఏంపిటీసి సిగ్మెట్-3 చింతల బుల్లిప్రసాద్, స్థానిక పార్టీ పెద్దలపై తీవ్ర అరోపనలు గుప్పించారు. తాను వైఎస్ఆర్‌సిపి పార్టీ జెండా మెసి గ్రామ పార్టీ అధ్యక్షుడుడి పనిచేసి నర్సీటప్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ గెలుపు, సర్పంచ్ గెలుపు కృషిచేశానని అన్నారు. అనంతరం వచ్చిన ఎంపిటీసి ఎన్నకల్లో ఎఎల్‌పురం-2 నుండి 450 ఓట్లు మెజార్టితో గెలిచిననన్ను మా పార్టీ నాయకులులే పార్టీ పథకాలకు దూరంచేసి తమ కార్యకర్తలకు అందనీయ్యకుండా అడ్డుపడటం ఎంతవరకు సమజసమె చెప్పాలన్నారు. నీరుపేదలకు ప్రభుత్వం పథకాలు అందిచాలంటే లోటి ఎంపిటీసి డబ్బులు ఇవ్వాని నాముందే చెబుతుదటంతో ఆవేదన చెందానన్నారు. పార్టీని గెలిపించేందకు తనకు మద్దత్తు ఇచ్చి కార్యకర్తలకు పథకాలు అందకుండా చేస్తున్నారని ఆవేదన చెందారు. అన్ని పథకాల్లో డబ్బులు వసూలు చేసున్నారని, తన సిమ్మెంట్‌లో నిరుపేద చిటికెల పాప మహిళకు ఇంటి నిర్మాణం కోసం ఇంటిని మంజూరు చేయిస్తే ఆ పేరును తొలగించమే కాకుండా 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడం బాధాకరమన్నారు. ఇదేనా సమన్యాయం అంటూ పార్టీ పెద్దలను ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్ళగా అక్కడే డియితో మాట్లాడి పేరు మంజూరు చేయించారని అన్నారు.

# ఆరోగ్యకర సమాజానికి వనాలు ఎంతో అవసరం

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



ఆరోగ్యకరసమాజానికి వనాలు ఎంతో అవసరమని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాజవొమ్మంగి అటవీశాఖా ధికారి మడకం అబ్బాయిదొర ఆద్వర్యంలో ఎపిఆర్ బాలికల కళాశాలలో జగన్నన పచ్చతోరణం కార్యక్రమం జరిగింది. కళాశాల ఆవరణలో మొక్కలను యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. వనాల పరిరక్షణలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అడవులు సంరక్షణ కోసం తమశాఖ చేస్తున్న విధులకు సహరించాలని రేంజర్ అబ్బాయిదొర అన్నారు. ఈప్రభుత్వంలో ఎక్కువగా మొక్కలను పెంచే కార్యక్రమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని, ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఇంటికో మొక్క నాటి పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, వైసిపి నేతలు దాట్ల వెంకటేష్‌రాజు, నాగులపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకుమారి, గణజాల తాతారావు, నానిశెట్టి శ్రీరామ్మూర్తి, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి దుర్గాప్రసాద్, సెక్షన్ ఆఫీసర్లు డి.యస్.ఎన్.మూర్తి, బాలాజీ, అర్జునుడు, రాము, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది, కళాశాల అద్యాపకులు పాల్గొన్నారు..

## పండుగల దృష్ట్యా ప్రత్యేక రైలు సేవలు

**విశాఖపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

పండుగల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్ల సేవలను రైల్వే పొడిగించింది. రైలు నెం. 03357 ధన్‌బాద్ - ఎర్నాకులం వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలు డిసెంబర్ 25 నుండి 29 జనవరి-2023 వరకు ఆదివారాల్లో ధన్‌బాద్ నుండి బయలుదేరి మరుసటి రోజు 6గం.కు విశాఖపట్నం చేరుకుంటుంది. 3గం.కు, 3.20గం.కు బయలుదేరి మంగళవారం 8గం.కు ఎర్నాకులం చేరుకుంటుంది. తిరుగు దిశలో, రైలు నెం.03358 ఎర్నాకులం - ధన్‌బాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలు మంగళవారం డిసెంబర్ 27 నుండి 31 జనవరి-2023 వరకు 21గం.కు ఎర్నాకులం నుండి బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు 23.15 గం.కు విశాఖపట్నం చేరుకుని 23.35 గం.కు బయలుదేరుతుంది. గురువారం 22గం.కు ధన్‌బాద్ చేరుకుంటుంది. ఈ రైలు వాల్తేయిర్ డివిజన్‌లోని రాయగడ, విజయనగరం, విశాఖపట్నం స్టేషన్‌లులో ఆగుతుంది. ఈ రైలులో 2వ ఏసీ-2, 3వ ఏసీ-4, స్లీపర్ క్లాస్-12, జనరల్ సెకండ్ క్లాస్-4, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్-2 ఉన్నాయి. రైలు నెం.08645 హాటియా -ఎర్నాకులం వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలు 2023 జనవరి2 నుండి 30 వరకు సోమవారాల్లో హటియా నుండి 4:50గం.కు మరుసటి రోజు దువ్వాడ చేరుకుంటుంది. 20.43 గం.కు, 20.45 గం.కు బయలుదేరి బుధవారం 1.55గం.కు ఎర్నాకులం చేరుకుంటుంది. తిరుగు దిశలో, రైలు నెం.08646 ఎర్నాకులం - హతియా వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలు గురువారం జనవరి 5 నుండి ఫిబ్రవరి 02-2023 వరకు ఎర్నాకులం నుండి 7.15గం.కు బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు 12.08 గంటలకు దువ్వాడ చేరుకుని 12.10 గంటలకు బయలుదేరుతుంది. శనివారాలలో 4.30 గం.కు హతియా చేరుకుంటుంది. ఈ జంట రైళ్లు ఇప్పటికే ఉన్న కూర్పు, సమయాలు, స్టాపేజ్‌లతో నడుస్తాయి.

## దమంజోడి-కోరాపుట్ కొత్త లైన్ తనిఖీ

**విశాఖపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



దమంజోడి-కోరాపుట్ కొత్తలైన్‌ను బుధవారం రైల్వే సేఫ్టీ కమిషనర్, సౌత్ ఈస్టర్న్ సర్కిల్ ఏఎం చౌదరి తనిఖీ చేశారు. దమంజోడి-కోరాపుట్ సెక్షన్ల మధ్య కొత్తగా 18.9 కిలోమీటర్ల డబుల్ లైన్ నిర్మించబడింది. అనుప్ సత్పతి, డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తేయిర్ చీఫ్ ఇంజనీర్-2 కన్‌స్ట్రక్షన్, వికె సింగ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏపీ ద్వివేది, చీఫ్ బ్రిడ్జ్ ఇంజనీర్ ఆనంద్ కుమార్ సింగ్, ఇతర అధికారులు భద్రతా తనిఖీ నిర్వహించారు. ఈ లైన్ కోరాపుట్-రాయగడ లైన్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా ఉంది. దీంతో కోరాపుట్-దమంజోడి మధ్య ట్రాక్ డబ్లింగ్ పూర్తయ్యిందని కష్టతరమైన ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని ప్రతికూల వాతావరణం, మారుమూల ప్రాంతం, భద్రతా సమస్యలు మొదలైనప్పటికీ గత కొన్ని రోజులుగా సివిల్ ఇంజనీరింగ్, సిగ్నల్ అంట్ టెలికాం, ఎలక్ట్రికల్ విభాగాలు చాలా కష్టపడి పని చేశాయని ఈ విభాగంలో పూర్తి యార్డ్ లైన్లు, వంతెనలు మొదలైన వాటితో విభాగం ప్రారంభించబడిందని ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, స్టేషన్ యార్డుల వద్ద కొత్త క్రాస్ ఓవర్‌లతో సహా అనేక ట్రాఫిక్ సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయని ఈరోజు బ్రిడ్జిలు వేసి పరిశీలించడం జరిగిందని ఎకె త్రిపాఠి సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ తెలిపారు.

## సంక్షేమాంధ్రప్రదేశ్‌కి నిర్వచనం సీఎం జగన్



**చింతపల్లి డిసెంబర్ 21ప్రభాతవార్త**

తనదైన శైలిలో పరిపాలన సాగిస్తూ సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకొని సంక్షేమాంధ్రప్రదేశ్‌కి నిర్వచనంగా నిలిచిన రాజన్న ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 50వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మాట్లాడుతూ నవరత్నాల ద్వారా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పయనిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం ఎంపిపి కోరాబు అనుషాదేవి మాట్లాడుతూ జగనన్న పుట్టినరోజు అంటే రాష్ట్రమంతటా పండుగ నెలకొందన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకుడే మన ముఖ్యమంత్రని సంక్షేమ సారథికి మనందరం అండగా నిలవాలని ఆమె కోరారు. అనంతరం ఈ నెల 19న,మండలంలోని తాజంగి గ్రామంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టిగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాలతో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి రూ.15 వేలు చింతపల్లి పంచాయితీ చిన్నగెడ్డ టీమ్‌కు, ద్వితీయ బహుమతి పెదబరడ పంచాయితీ రబ్బరు గొంది టీమ్‌కు రూ.10 వేలు నగదు అందజేశారు. వాలీబాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తాజంగి-2, అంజలి శనివారం, పులిగొంది టీమ్‌లకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, వర్తక సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో సంక్షేమ పథకాలు

**చింతపల్లి డిసెంబరు 21 ప్రభాతవార్త**



జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గిరిజన ప్రాంతంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. బుధవారం మండలంలోని తమ్ముంగుల పంచాయితీ కసాయిగుంది గ్రామానికి 6 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు. అటవీ భూములపై హక్కు కలిపిస్తూ ఆర్వైఎఫ్ఆర్ పట్టాలను పంపిణీ చేసిన ఘనత కూడా వైఎస్సార్ ప్రభుత్వాన్ని దేనిని చెప్పారు. ప్రతి గిరిజనులకి గృహం ఉండాలని ఉద్దేశంతో గృహ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు భాగ్యలక్ష్మి గృహ నిర్మాణ వ్యయం పెంచాలని ముఖ్యమంత్రిని కోరారని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కసాయి గొంది గ్రామం ఆరు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణ పనులను ప్రజలు చూసుకునే బాధ్యత ఉందన్నారు. అనంతరం ఆయన పాఠశాల అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశా వర్కర్‌ని గ్రామస్తుల ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మయ్య బొండా సింహాచలం అరకు పార్లమెంట్ కార్యదర్శి గణబాబు ఎర్రబొమ్మల సర్పంచ్ లోతా పండయ్య, వైఎస్ ఆర్‌సిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



**రంపచోడవరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ లోని గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే విధంగా ట్యాబ్‌లు అందజేయడం జరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం ఇర్లపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ట్యాబ్లు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా హాజరైనారు. రంపచోడవరం శాసన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ మైదాన ప్రాంతంలోని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఏజెన్సీలోని గిరి జన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా రంపచోడవరం మండలంలోని 16 స్కూళ్లలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 830 మందికి ట్యాబ్లు మంజూరు అయ్యాయని అదే విధంగా ముందుగా 180 మందికి సంబంధిత 8వ తరగతి విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని విద్యార్థులను ఆమె సూచించారు. రంపచోడవరం వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ మాట్లాడుతూ చదువు అనేది డబ్బు కన్నా ముఖ్యమైనదన్నారు. గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని అందులో భాగంగానే నాడు నేడు పథకం ద్వారా అన్ని స్కూళ్లలో మౌళిక సదుపాయాలతో పాటు కరెంటు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎంవివి సత్యనారాయణ దొర, ఎటిడబ్ల్యూ రామ తులసి, ఎంపీడీవో ఎ.వి.ఆర్ కుమార్‌బాబు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజేశ్వరి, ప్రజా ప్రతినిధులు కర్రీ పాపారాయుడు, జల్లేపల్లి రామన్న దొర, ఏ.సత్య నారాయణ రెడ్డి, పండా రామకృష్ణ, ఎంపీటీసీ తుర్రం వెంకటేశ్వర్లు దొర తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా సొసైటీలు - యలమంచిలి

**నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



రైతులకు అండగా కో ఆపరేటివ్ సొసైటీలు ఎల్ల వేళలా పనిచేస్తాయని నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం సొసైటీ కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో 10లక్షల వ్యవసాయ రుణాలను జిల్లా చైర్మన్ చింతకాయల అనిత ఆదేశాల మేరకు అర్హత ఉన్న రైతులకు అందజేశారు. ఇప్పటికే నక్కపల్లి సొసైటీ లాభాల్లో ఉందని, భవిష్యత్తులో అదే బాటలో రైతులకు మేలు కలిగేటట్టు కృషి చేస్తానని తాతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మండల నాయకులు శీరం నర్సింహమూర్తి, కార్యాలయ సిబ్బంది నాగూరు ఉన్నారు.

## జి.సి.సి చైర్మన్ శోభారాణి చేతులమీదుగా పెట్రోల్ బంక్‌లు ప్రారంభం

**రంపచోడవరం/అడ్డతీగల, డిసెంబర్ 21ప్రభాతవార్త**



రంపచోడవరం, అడ్డతీగల మండల కేంద్రాలలో జిసిసి ద్వారా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులలో క్వాలిటీ డీజిల్, పెట్రో ల్ విక్రయాలు నిర్వహించడం జరుగు తుందని జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో గిరిజన కార్పొరేషన్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్, డీజిల్ బంకు పున ప్రారంభోత్సవానికి జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి, రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యఅతిధులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి డీజిల్, పెట్రోల్ మిషన్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారా పెట్రోల్ బంకులకు సంబంధించిన సౌకర్యాలని అడ్డతీగల, రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో పెట్రోల్ బంకులు పున:ప్రారంభం జరిగిందని అదే విధంగా ఈ బంకుల ద్వారా క్వాలిటీ పెట్రోల్, క్వాలిటీ ఆయిలు విక్రయదారులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ బంకులలో మహిళలకు, పురుషులకు, వికలాంగులకు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు కె.బాలకృష్ణ, పండకుమారి, లక్ష్మి, సర్పం చులు చదల శ్రీదేవి, కుంజం వెంకటలక్ష్మి, ప్రజా ప్రతినిధులు కర్రీ పాపారాయుడు, జల్లేపల్లి రామన్న దొర, జిసిసి జనరల్ మేనేజర్ యూస్టన్, జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు, జిసిసి సీనియర్ మేనేజర్లు ఎం.ఎన్.రాజారెడ్డి, విజయలక్ష్మి, జి.చం ద్రశేఖర్, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అదేవిధంగా ఎస్సైలు జి.మోహనరావు, ఎం.వి.ఆర్ రాజు వారి సిబ్బందితో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## నేడు చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పీఎం పాలెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు 11కెవి చంద్రంపాలెం, 11కెవి మధురవాడ, 11కెవి రేవాళ్ళపాలెం ఫీడర్లలో మరమ్మత్తు పనులు నిర్వహణ కారణంగా 22 డిసెంబర్ గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1గం.ల వరకు చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్, దుర్గ నగర్-1, దుర్గ నగర్-2, కృష్ణ నగర్, పోర్ట్ కాలనీ, ఎంఎస్ఆర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, భాస్కర్ నగర్, సంపత్ నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా, వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవాళ్ళపాలెం విలేజ్, రేవాళ్ళపాలెం పోలీస్ స్టేషన్ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మధురవాడ ఏపిఈపిడిసిఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**పీఎం పాలెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కొమ్మాదినందు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ పి.నిర్మల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల గురుకుల విద్యాలయాల సమన్వయ కర్త ఎస్.రూపావతి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు క్రీస్తు విశిష్టతను తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జువాలజీ అధ్యాపకురాలు మేరీ మోనిక పాఠశాల 4వ తరగతి సిబ్బందికి బట్టలు సమన్వయకర్త చేతుల మీదుగా బహూకరించారు. విద్యార్థులకు కేకులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆరి లోవ చర్చి నుంచి అన్నా సిస్టర్స్, అడవివరం చర్చి నుంచి ఫాస్టర్ నికోడవమ్ విచ్చేసి క్రీస్తు పాట లు, బైబిలు విశిష్టతను తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఆర్.రామప్రసాదరావు, కెవిఎల్ నర్సింహరావు, ఎన్.అప్పలనాయుడు, మేరీ మోనిక, పి.హృదయమేరీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

**జి.మాడుగుల, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



జి.మాడుగుల మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగ రావు సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇక నుంచి పార్టీ కార్యక్రమాలన్నీ కార్యాలయం వేదికగా జరుగుతాయని నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యకర్తలంతా ఈ కార్యాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

### గ్రామ సచివాలయం ప్రారంభం

జి.మాడుగుల గ్రామపంచాయితీకి సంబంధించి గ్రామ సచివాలయాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ప్రారంభించారు.

## జి.మాడుగులలో జననేతకు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జి.మాడుగుల జెడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి



**జి.మాడుగుల, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

జననేత, పేదల పెన్నిధి, సంక్షేమ సారథి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా మాజీమంత్రి మత్స్యరాస బాలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు కేక్‌ను వెంకటలక్ష్మి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఆశ్రమ పాఠ శాలలోని జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ గిరిజనులకు ఎల్లవేళలా సేవలందించాలని కోరారు. గిరిజనుల పక్షాన నిలబడే ఏకైక ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని నిరంతరం ఆదివాసీల సంక్షేమానికి కృషి చేసే జననేత మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతురావు, మాజీ ఎంపీపీ వెంకట గంగరాజు రెడ్డి బాబు, వేణు, వల్సయ్య పాల్గొన్నారు.

## ప్రమాదాలను అరికట్టే దిశగా పీఎం పాలెం పోలీసులు

**మధురవాడ, డిసెంబర్ 21ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖ ఇప్పటికే అనేక రకాల చర్యలు తీసుకుంటున్నారు. హెల్మెట్ ధారణ, వేగ నియంత్రణ, అవసరమైన చోట సిగ్నల్ పాయింట్లు వంటి ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ వాహన చోదకులు ప్రమాదాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ వివిధ రకాల జాగ్రత్తలు తీసుకుంటూ రోడ్డు ప్రమాదాలను నియంత్రిస్తూ సేవలు చేస్తున్నారు. బుధవారం పిఎమ్ పాలెం పరిధిలో రోడ్లకిరువైపులా వున్న మొక్కలు దట్టంగా పెరగటం వలన రోడ్డు దాటినప్పుడు ఒకరికొకరు కనపడక సర్వీస్ రోడ్ల మీద వస్తున్న వాహనాలకు అంతరాయం కలిగి చాలా చోట్ల ప్రమాదాల బారిన పడుతున్న కారణంగా జివిఎంసి వారి సహకారంతో పిఎం పాలెం ట్రాఫిక్ సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ మురళీకృష్ణ రోడ్లకిరువైపులా వున్న గుబురు మొక్కలను తొలగించి అవతలి రోడ్డు కనిపించేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి మావంతు ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు.

## గోవాడలో సీఎం జన్మదిన వేడుకలు



**చోడవరం డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం చోడవరం మండలం వాడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో రామాలయం వద్ద పురప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ మూడేళ్ల పాలనపై ప్రజలకు వివరిస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. గోవాడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జగన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎండివో

**నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మండలంలో కాగిత గ్రామంలో ఉన్న చెత్తనుంచి సంపదను తయారు చేసే కేంద్రాన్ని ఎండివో దెందుకూరి సీతా రామరాజు, ఇవోఆర్డీ వెంకట నారాయణలు బుధ వారం పరిశీలించారు. సంపద కేంద్రం ఉపయోగాలను రైతులకు తెలియజేయాలని, సచివాలయం ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యదర్శి నర్సింహరావు, సర్పంచ్ పోతంశెట్టి రాజేష్‌లు ఉన్నారు.

## దాకోడు గ్రామంలో జగనన్న పచ్చతోరణం నిర్వహించిన అటవీ శాఖ అధికారులు

**అడ్డతీగల, డిసెంబరు21, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న పచ్చ తోరణం కార్యక్రమాన్ని ఏజెన్సీ అడ్డతీగల అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో దాకోడు గ్రామంలో గల గిరిజన ట్రైబల్ ఆశ్రమ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. దాకోడు సర్పంచ్ ఓండ్లోబు దేవుడమ్మ పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పెద్దల సమక్షంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం వలన ఉపయోగాలు వాటి ఆవశ్యకతలను విద్యార్థులకు వివరించారు. దాకోడు సర్పంచ్ ఓండ్లోబు దేవుడమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూరిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు నంది శ్రీనివాస్, రాట శీనుబాబు, పోతుబంది రమేష్, కోరాపు శివయ్య, కూంట్రు ప్రకాష్, సిహెచ్ వెంకన్న దొర, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**మాడుగుల డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలు మాడుగుల్లో బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాడుగుల బస్టాండ్ ఆవరణలో వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ రామధర్మజ కార్యకార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. సెయింట్ ఆన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధు లకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. తదుపరి ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. మండల వైసీపీ అధ్యక్షుడు టివి రాజారామ్, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ పి విజయలక్ష్మి, కే మహేశ్వరి, షేక్ ఉన్నిశా, సంజీవరావు, వైసీపీ నాయకులు బిఆర్ పరమేశ్వరరావు, డి రామచంద్రరావు కే శ్రీధర్ నాగోజి శ్రీను, వార్డు సభ్యులు జవాది వరహాలు, జగన్, సత్తిబాబు వి.గణేష్, ఎస్.జ్యోతి పలువురు నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కేంద్రాలకు ధాన్యం తరలించండి

**మాడుగుల డిసెంబర్ 21 ప్రభాతవార్త**



వరి రైతులు దళారుల బారిన పడి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు పండించిన ధాన్యాన్ని తరలించాలని ఎంపీపీ వీ రామ ధర్మజ రైతులకి విజ్ఞప్తి చేశారు. బుధవారం మాడుగుల సహకార సంఘం వద్ద దాన్ని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అప్పారావు రైతు నుంచి 165 కుంటలు ధాన్యాన్ని కొనుగోలు చేశారు. గ్రేడ్ వన్ రకం దాన్యం క్వింటా రూ.2060 లు కాగా సాధారణ ధాన్యం క్వింటా రూ.2040ల చొప్పున ప్రభుత్వం గిట్టుబాటు ధర అందిస్తుందని రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అలాగే రైతులు తమ కల్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టి రాజారామ్, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, షేక్ ఉన్నిశా, పట్టణ వైసిపి అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బి పరమేశ్వర రావు, ఎస్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎం కోడూరు హైస్కూల్‌లో సిఎం జన్మదిన వేడుకలు



**మాడుగుల డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ కొన అన్నపూర్ణ, అప్పలనాయుడు ఆధ్వర్యంలో 15కిలోల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాభివృద్ధికి సిఎం చేస్తున్న సేవలు వివరించారు. గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ జి ప్రభావతి పాల్గొన్నారు.

## 23న ట్యాబులు పంపిణీ

**మాడుగుల డిసెంబర్ 21 ప్రభాతవార్త**



జగనన్న విద్యాకానుక పథకంలో భాగంగా 23న 8వ తరగతి విద్యా ర్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ చేయనున్నట్టు ఎంఈఓ బి దేవుడమ్మ బుధవారం చెప్పారు. మాడుగుల మండలంలో మొత్తం 726 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉండగా మొదటి విడతగా 180 ట్యాబులు వచ్చాయని తెలిపారు. వీటిని ఈనెల 23న మాడుగుల ఆర్.సి.యం పాఠశాలలో ఎంపీపీ చేతులు మీదుగా అందించినట్టు చెప్పారు.

## ఏం కోడూరులో సీఎం జన్మదిన వేడుకలు



**మాడుగుల డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్ మూడేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని వివరిస్తూ పుట్టినరోజు సందర్భంగా రానున్న రోజుల్లో కూడా ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రిగా అండగా నిలవాలని కోరారు. సహకార సంఘ అధ్యక్షుడు జి రాజేష్, మాజీ అధ్యక్షుడు అప్పలనాయుడు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి వార్డు సభ్యులు స్థానిక వైసిపి నాయకులు అంగన్వాడి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మశ్రీ కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు

**చోడవరం డిసెంబర్ 21 ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం చోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్పు స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని దాతలు అభినందించి వారికి ధృవపత్రాలు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. చోడవరం ఎంపీపీ గాడి కాసు వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యరావు పల్లా నర్సింగరావు, ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ జ్యోతుల రమేష్, మండల పార్టీ ప్రెసిడెంట్ దొడ్డి వెంకటరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ దేవరపల్లి సత్య, వెంపల ఆనంద్, మాజీ జడ్పిటిసి బొడ్డేడ సూర్యనారాయణ, బండవోలు సర్పంచ్ ముడెడ్ల శంకర్రావు, సర్పంచ్ బండి శ్రీను, టెలికాం బోర్డ్ మెంబర్ వేచలపు ప్రకాష్, సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ మహిళా ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ డా.నల్ల కేశవరావు కుటుంబానికి కిడారి పరామర్శ



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ముంచింగిపుట్ మండలం కిలగాడ గ్రామానికి చెందిన ఆర్ ఎంపీ డా.నల్ల కేశవరావు ఇటీవల మరణించారన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ కిలగాడ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఒదర్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయిన కిలగాడా దారెల్ వనభాసింగి పెడగుడా పంచాయితీలో ఆర్ఎంపీ డాక్టర్‌గా అనేక మందికి తమ సేవలు అందిం చిన వ్యక్తి కేశవరావు అని ప్రభుత్వ ఆసుపత్రి లేనప్పుడు అన్ని గ్రామాలలో తిరిగి తిరిగి వైద్య సేవలు అందించినా వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట కిలగడ సర్పంచ్ శివ శంకర్ దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరంజి ప్రసాద్ కిల్లో లైకొన్ త్రినాధ్ మండి కిషోర్ కుమార్ సింహాచలం కోడా ప్రసాద్ మురళి రాజు తదితరులు ఉన్నారు.

## పోలీస్ అధికారులకు అభినందనలు.. ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు

**నర్సీపట్నం,డిసెంబర్ 21 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో ధైర్య సాహసాలను వడ్డి నేరస్తులను పట్టుకునే విషయంలో పనిచేసిన పోలీస్ అధికారులను అభినందించారు. అటువంటివారిని వార్షిక సమీక్ష సమావేశంలో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ సర్కిల్ స్టేషన్‌తో పాటు నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు ప్రశంస పత్రాలు మెమొంటోలు అందజేశారు. జిల్లాలో బెస్ట్ పోలీసు అధికారిగా సిఐ నమ్మి గణేష్‌కి అవార్డు దక్కింది. నేరస్తులను పట్టుకోవడంలో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు ఎల్ గోవిందరావు, ధనుంజయ నాయుడులకు ప్రశంస పత్రాలను ఎస్పీ అందజేశారు. అవార్డు గ్రహీతలను డీఎస్పీ ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## వేడుకగా జగన్ జన్మదిన వేడుకలు



గజపతినగరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : వైకాపా అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఆధ్వర్యంలో గురువారం గజపతినగరంలో వేడుకగా జరిగాయి. స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమం పండగ సంబరాలను తలపించేలా చేపట్టారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు నడుమ ఎమ్మెల్యే అప్పల నరసయ్య 50 కేజీల బర్తే కేకును తొలిత కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ప్రారంభించారు. అలాగే కార్యాలయ ప్రాంగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం గజపతినగరం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణారావు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గారు తౌడు, రౌతు రాజేశ్వరి, రాపాక సూర్యప్రకాష్ ఎంపీపీ లు చల్లా చల్లమనాయుడు, బెల్లాన్ జ్ఞాన దీపిక, సింహాద్రి అప్పలనాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పిరుబండి జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాలనాయుడు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, నాలుగు మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ



రామభద్రపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని ఎస్.సీతారాంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరించి పూలమాల వేసిన మాజీ మంత్రి ,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు సుజయ్ కృష్ణ రంగారావు,నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బేబీ నాయన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేబీ నాయనా మాట్లాడుతూదళితుల తలంబ్రాలే బొబ్బిలి రాజులకు పెళ్ళి తలంబ్రాలు దళితులకు బొబ్బిలి రాజులకు తరతరాల అవినాభావ సంబంధం ఉంది. అంతే కాకుండా వెనకబడిన తరగత కులాలు స్థితిగతులు మాకు చిన్నప్పటినుండి తెలుసు కాబట్టి వాలి ఆకలి కష్టాలు గూర్చి మేము ఎప్పుడు ఆదుకునే నందుకు మాకు ఆ భగవంతుడు ఇచ్చిన దానిలో ఇలా సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని ముందుండాలని మా తాత తండ్రుల నుంచి మాకు అలవాటు పెద్దలు నేర్పడం వలన ఎక్కడ వెనకబడిన తరగతుల కానీ పేదవాడు కానీ తేడా లేకుండా సమానంగా చూసుకునే వారిమని, రాష్ట్రంలో అన్ని వర్గాల నుంచి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని సుజయకృష్ణ రంగారావు అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు నోరు నొక్కి పరిపాలన చేయడం సరికాదని వారు చెప్పే సూచనలు కూడా తీసుకుంటూనే సక్రమమైన పరిపాలన సాగించడం వీలవుతుందని హితవు పలికారు. ప్రభుత్వం బెదిరింపులకు కక్ష సాధింపు చర్యలకు భయపడబోమని రాబోయే ఎన్నికల్లో గెలిచి విజయ బావుటా ఎగురుస్తామన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా ఎవరూ మాట్లాడకుండా పోలీసులతో భయభ్రాంతులను చేస్తూ పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వంలోని వారికి నూకలు చెల్లిపోయాయన్నారు. ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంక్షేమ పథకాలు అందని వేలాదిమంది గోడు వెళ్లబుచ్చేందుకు ఇదో వేదిక కానుంది అని ఆయన తెలియజేశారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

– ఎంపీపీ అంబళ్ల సుధారాణి – రామతీర్థంలో అగర్‌బత్తి తయారీ శిక్షణా కేంద్రం ప్రారంభం



నెల్లిమర్ల, డిసెంబరు 21 ప్రభాతవార్త : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని రామతీర్థంలో వెలుగు, శ్రాకో స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటైన అగర్‌బత్తి, దూప్‌స్టిక్స్ తయారీ శిక్షణా కేంద్రాన్ని ఎంపీపీ సుధారాణి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ సుధారాణి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రతి మహిళ ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా అడుగులువేయాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల కోసం సీఎం జగన్మోహనరెడ్డి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.దేవాలయంలో వినియోగించి వదిలేసిన పూలు,పూజా సామగ్రితో ఈ ధూప్ స్టిక్స్, అగర్‌బత్తిలు తయారుచేయడం ఆనందదాయకమని అన్నారు. దీన్ని బట్టి రామతీర్థం దేవస్థానం నుంచి లభించే ఉచిత ముడి సరుకుతో వీటిని తయారు చేసే వీలు ఉందని అన్నారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు,శ్రాకో సంస్థ ప్రతినిధి సునీతా ప్రసాద్, వెలుగు ఎపిడి సావిత్రి, రామతీర్థం గ్రామ సర్పంచ్ కంచరాపు సూర్యకళ, వెలుగు ఎపి సీతారామయ్య, ఎపిఎంలు లోపింటి సత్యనారాయణ, గురుమూర్తి, ఎంఎస్ అధ్యక్షురాలు రమణమ్మ, తుమ్మలపేట, మొయిద విజయరాంపురం పిఎసిఎస్ ఛైర్మన్‌లు కోట్ల పైడినాయుడు, అట్టాడ కనకారావు,తర్లాడ దుర్గారావు, మిరప శాంతకుమారి, తహసీల్దార్ కె.వి.రమణరాజు, ఎంపీడీఓ జి.గిరిబాల, ఇఒపిఆర్‌డి హెచ్.భానోజీ రావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వెలుగు సిసిలు పాల్గొన్నారు.

## ప్రజా యోధుడు జగనన్న : ఎమ్మెల్యే కడుబండి





శృంగవరపుకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రజా యోదుడు ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాస రావు తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినం పురస్కరించుకుని ఈసందర్భంగా ఎస్.కోటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే కడుబండి స్థానిక దేవి బొమ్మ జంక్షన్ వద్ద నున్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే కడుబండి కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మనిషి అని చెప్పుకోవడానికి ఒక అర్హత ఉంటుందని ఆఅర్హత ఒకేఒక్క జగనన్నకు మాత్రమే దక్కిందన్నారు.ఎందుకంటే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా మనరాష్ట్రంలో సంక్షేమ పథకాలును అమలు చేసి సీఎం జగన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయేయన్నారు.ముఖ్యంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలులో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధిపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్ళలోనే సీఎం జగన్ ముప్పై ఏళ్ళ అభివృద్ధి చేసి చూపిం చారన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలలో దాదాపు98శాతం వరకు వైఎస్ జగన్ నెరవేర్చేరన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మరోసారి సీఎంగా పగ్గాలు చేపడతారని తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లపంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు, పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే విజయకుమార్ పాల్గొన్నారు. అలాగే దేవి బొమ్మ జంక్షన్ వద్ద సీఎం జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా సుమారు1500మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ వాకడరాంబాబు ,పుణ్యగిరి ట్రస్టు చైర్మన్ పి.రామకృష్ణ, ఎఎంసి డైరెక్టర్ డి.పార్వతి, నియోజకవర్గంలో నున్న వైసీపీ ఎంపీపీలు, జట్పిటీసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలంబడిలో పంటలసాగుపై రైతులకు అవగాహన



బాడంగి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని రేజేరు రైతు భరోసా కేంద్రంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం అపరాలు పంట మీద రబీ సీజన్‌కి సంబంధించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరాలు పంటలు యాజమాన్యం గురించి పొలం బడిలో ప్రతి వారం రైతులకి తరగతులు నిర్వహించి అపరాలు దిగబడి పెంచేలా రైతు నీ నిష్ణాతులు గా చేయడమే పొలం బడి లక్ష్యమని మండల వ్యవసాయాధికారి కె.శిరీష తెలిపారు. రబి ఈ పంట నమోదుకి రైతులందరూ సహకరించేలా చూడాలని వాలంటీర్లను కోరారు. ధాన్యం కొనుగోలు రికార్డ్స్‌ని పరిశీలించారు. కార్యక్రమంలో పుష్ప లత,వ్యవసాయ సహాయకులు వి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోషాసుపత్రికి పరికరాలు బహూకరణ



విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ఘోషాసుపత్రికి రూ.లక్ష విలువైన పరికరాలను విరాళంగా అంద జేశారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, నియోజక వర్గ పరిశీలకులు, ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లు) ఈ పరికరాలను బుధవారం ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఇందులో నాలుగు స్ట్రెచర్‌లు, బీపీ యంత్రం, స్టెతస్కోప్‌లు వున్నాయి. ఆసుపత్రిలో ఈ పరికరాల అవసరం ఎంతగానో వుందని ఇటీవలి కాలంలో ఆసుపత్రిని సందర్శించినపుడు ఆసుపత్రి వైద్యులు తనకు చెప్పారన్నారు. అందుకే పార్టీ తరపున ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా అందజేశామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి చెప్పారు. ఆసుపత్రికి ఏ అవసరం వచ్చినా తమ పార్టీ ద్వారా సహకరించేందుకు సిద్ధంగా వున్నామని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వున్న బాలింతలు, గర్భిణీలకు డిప్యూటీ స్పీకర్ తదితరులు పళ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు.

## సంబరంగా జగన్ బర్త్‌డే వేడుకలు : డిప్యూటీ సీఎం



సాలూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య పండగ వాతావరణంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, దేవుడి ఆశీస్సులతో ప్రజలు అభిమానం తో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆకాంక్షించారు. బుధవారం ఉదయం స్థానిక బోసుబొమ్మ సెంటర్ల్‌కు వైకాపా శ్రేణులతో ఉప ముఖ్యమంత్రి అక్కడికి చేరుకుని అక్కడ ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అంతరం అక్కడ ఏర్పాటు చేసి న జగన్ బర్త్‌డే కేకును రాజన్న దొర చేతుల మీదుగా కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కులమత ఏపార్టీ అని చూడకుండా ప్రజలందరికీ సుప రిపాలన అందించడమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని, గత టిడిపి చంద్రబాబు నాయకత్వంలో వెన్ను పోటు రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రజల కోసం ఎన్నో వేల కోట్లు సంక్షేమ ప థకాల అందించి ఏరాష్ట్రంలోని చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి నెంబర్ వన్ సీఎం స్థానంలో ఉన్నారని తెలియజేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి మీసాల నీలకంఠంనాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జర్జాపు. ఈశ్వరరావు, సూరిబాబు, రాపాక మాధవరావు, గిరి రఘు, గొర్లె జగన్, వెంకటరమణ, పిరిడి.రామకృష్ణ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి :**

స్థానిక శివాలయం రోడ్ లో ఉన్న సీతారామ ధర్మశాల కళ్యాణ మండపంలో ఉచిత రక్తదాన శిబిరం జగన్ బర్త్ డ సందర్భంగా మీకై మేము స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిలీప్ కుమార్, సభ్యుల ఏర్పాటు చేయగా ఉప ముఖ్య మంత్రి రాజన్నదొర చేతుల మీదుగా ప్రారంభించారు. శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదా నం చేసి చాలామంది ప్రాణాలకు ఆసరాగా నిలబడ్డారు. వా రికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు.

## గుర్లలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



గుర్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త : స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్య నారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైసీపి నాయుకులు పొట్నూరు సన్యాసి నాయుడు తదితర పార్టీ కార్యకర్తలు , అభిమానులు, నాయకులు కోలహాలంగా కేక్ కట్ చేసి ఒకరి కొకరు కేకు ముక్కలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టే విధంగా కష్టపడి పని చేయాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. నిండు నూరేళ్ళు బ్రతుకుతూ రాష్ట్ర ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతి రావు, వైసిపి నాయకులు అంబళ్ళ చిన్నారావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, వరద ఈశ్వరరావు, రవిబాబు, స్వామి నాయుడు, రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ అప్పల రాజు తదితర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, బట్టలు పంపిణీ



పాచిపెంట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలో కోటికిపెంట సచివాలయంలో బుధవారం పుట్టిన రోజు వేడుకలు సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. సర్పంచ్ వృద్ధులు వికలాంగులకు చీరలు దుప్పట్లో తోవాళ్ల పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసీఎం జగన్మోహన్ రెడ్డి కి ఆయుఆరోగ్యాలు ఆయనకు భగవంతుడు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రజల మనసు లో సముచిత స్థానం సంపాదించు కున్న సీఎం జగన్మోహన్ రెడ్డి మరి పదికాలాలపాటు సీఎంగా గెలు పొందుతారని ఆయన జోస్యం చెప్పారు. సచివాలయం సిబ్బంది, ప్రజలు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజుకు హాజరయ్యారు. సచివాలయంలో కేకును కట్ చేసి అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా ఉండాలి



నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు బాసటగా నిలవాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా ఉండాలన్నారు. ముఖ్యంగా రానున్న ఎన్నికల్లో దీవెనలు అందించి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల సంతోషంగా ఉన్నారని చెప్పారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఆమె చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ఆయురోగ్యాలతో తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, వైసిపి నాయకులు వెంపడాపు శ్రీనివాసరావు, పిన్నింటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంగా ప్రజాభిప్రాయ సేకరణ



గరివిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీ పరిధిలో మాంగనీస్ ముడి ఖనిజ తవ్వకాలకు సంబంధించి బుధవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. కొండపాలెం పంచాయతీ పరిధిలో గరివిడి పట్టణ శివారు సర్వేనెంబర్ 20లో 21.587 హెక్టార్లలో మాంగనీస్ ముడిఖనిజం ఏడాదికి యాభై వేల టన్నులు తవ్వేందుకు అనుమతి పొందేందుకుగాను డిఎఫ్ఎన్‌కి చెందిన మెసర్స్ ఆర్.బి.ఎస్.ఎస్.డి అండ్ ఎఫ్.ఎన్.దాస్ (మెసర్స్ ఆర్‌బిఎస్ఎస్‌డి అండ్ ఎఫ్ఎన్‌దాస్) సంస్థ లీజు అనుమతి కోరింది. ఈ మేరకు గరివిడిలో లీజుకు సంబంధించి ప్రజాభిప్రాయసేకరణ జరిగింది. డిఆర్ఒ గణపతిరావు, పర్యావరణ పరిరక్షణ ఇంజనీరు సుదర్శన్, గరివిడి తహశీల్దార్ టి.గోవింద్ నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. పబ్లిక్ హియరింగ్ సభలో జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం సర్పంచ్ ప్రమీల కుమార్, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, తాటిగూడ పిఎసిఎస్ అద్యక్షులు యడ్ల అప్పారావు, బమ్మిడి అప్పలస్వామి, వలిరెడ్డి లక్ష్మణ, బమ్మిడి కార్తీక్, జనసేన నేత అడ్డాల రామచంద్రరాజు, యడ్ల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని, పర్యావరణానికి ముప్పు లేకుండా తవ్వకాలు సాగించాలని కోరారు. తవ్వకాలు జరిగే ప్రదేశాల్లోనూ, పరిసరాల్లోనూ భద్రతా చర్యలు చేపట్టాలని పలువురు సూచించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

# వార్త

25 Glorious years

గురువారం, 22 డిసెంబర్ 2022

## రాష్ట్రంలో నియంతృత్వ, అరాచక పాలన సాగుతోంది

– టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు



విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన మోహన్ రెడ్డి నియంతృత్వ ధోరణితో అరాచక పాలన సాగిస్తున్నారని, త్వరలోనే జగన్ పాలనకు జనం చమర గీతం పాడతారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం విజయనగరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డబ్బుతో పుట్టిన రోజు జరుపుకోవటానికి సిగ్గుగా లేదా? అని జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రంలో హార్డ్ వేర్ కంపెనీలు పోయాయని, చివరికి అండర్ వేర్ కంపెనీ కూడా పోయిందని విమర్శించారు. మంత్రి అంబటి రాంబాబుకు సిగ్గూ.. లజ్జా ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 5 లక్షలు భీమాలో కూడా సగం డబ్బులు అడిగినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న అంబటి రాంబాబు నిరూపితం అయ్యింది కాబట్టి.. వెంటనే రాష్ట్ర మంత్రి పదవికి అంబటి రాంబాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రలో 45 వేలు కోట్లు ప్రైవేట్ ఆస్తులను విజయసాయిరెడ్డి ఆక్రమించారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్తిబాబుకి పవర్ లేదని... ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులు డమ్మీ అయిపోయారని ఎద్దేవా చేశారు. తనపై వచ్చిన ఆరోపణలకు మంత్రి ధర్మాన సిబిఐ దర్యాప్తు కోరాలన్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని జగన్ రెడ్డి మూడు రాజధానులు నిర్మిస్తారంటే తాము నమ్మాలా? అంటూ అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర జిల్లాలు టీడీపీకి కంచుకోట అని, రాష్ట్రంలో వైసీపీ పాలనపై ప్రజల్లో విరక్తి వచ్చిందన్నారు. అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలన చేయడం దురదృష్టమన్నారు. సలహాదారులు సలహాలు అన్ని రాష్ట్రన్నీ దోచుకోవడానికే ఇస్తున్నారని, రాష్ట్రంలో అన్ని వర్గాలను దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ఇసుకను యదేచ్ఛగా తవ్వేస్తున్నారని ఆరోపించారు. భారతి సిమెంట్‌నే వాడాలని ఒత్తడి చేస్తున్నారన్నారు. మద్యం విషయంలో భారీ అవినీతి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 2 వేలు నోట్లు ఎక్కడ కనబడడం లేదని, వైసీపీ నాయకులు చేతుల్లోనే 2 వేలు నోట్లు ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో పంచేందుకు 2 వేలు నోట్లు అన్ని దండేశారని ఆరోపించారు. పేదల గృహాల విషయంలో కూడా భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, రాష్ట్రంలో బియ్యం విదేశాలకి తరలిపోతున్నాయని ఆరోపించారు. వైసీపీ నాయకులు పేదలు బియ్యన్నీ కూడా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు అమాంతం పెరిగిపోయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నరకయాతన పడుతున్నారన్నారు. 175 సీట్లు వస్తున్నాయని చెప్పడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలన మీద అందరకీ విరక్తి వచ్చిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ చేస్తున్న మంచి పనులపై కూడా వైసీపీ రౌడీయిజం చేస్తున్నారన్నారు. చంద్రబాబు వైపు ఆశగా చూస్తున్నారని, ఆయన పర్యటనకి స్వచ్ఛదంగా తరలివచ్చి విజయవంతం చేస్తారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి అరెస్టులు చేయించాలని చూస్తున్నారని, కేసులకి భయపడే పరిస్థితి లేదన్నారు. తనపై కూడా జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టుకి వెళ్లి అరెస్ట్ చేయించాలని చూసారని, కానీ అన్ని చోట్లా ప్రభుత్వం పరువు పోయిందన్నారు. రాష్ట్రంలో 8 లక్షలు కోట్లు అప్పు చేసినట్లు పార్లమెంట్ సాక్షిగా చెప్పారని, రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారన్నారు. పోర్ట్ భూములు కూడా తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నారన్నారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వాడరాదు



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో గంటస్తంభం నుంచి రాజీవ్ స్టేడియం వరకు రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు, పండ్ల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించినందున ప్లాస్టిక్‌ను వాడవద్దని చెప్పారు. ముఖ్యంగా ఇరువైపులా రోడ్డు మధ్యలో కూరగాయల వ్యాపారాలు నిర్వహించరాదన్నారు. ఫుట్‌పాత్‌లపై మాత్రమే అమ్మకాలు నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బాలకృష్ణ కోరారు.

## కురుపాంలో ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు



కురుపాం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గ కేంద్రం కురుపాంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మొదటగా గ్రామము మొదట నుండి వేడుకలు నిర్వహించే సీతయ్యమ్మ ప్లే గ్రౌండ్ వరకు పెద్ద ఎద్దున బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించినా ముగ్గులు పోటీలను పరిశీలించారు. ఈ పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గున్నారు. ఇందులో పాల్గున్న మహిళలకు, నవరత్నాలు పై, ప్రభుత్వ పథకాలు పై వారితో చెప్పించారు. ఇందులో మొదట బహుమతి కురుపాం మండలం దుర్భిలి గిరిజన గ్రామానికి చెందిన పువ్వాల శిరీష గెలవగా ఆమెకు బంగార ఆభరణం, రెండవ బహుమతి పొందిన కురుపాం గ్రామానికి ఫైనల్ వీధికి చెందిన కల్పనకు వెండి, మూడవ బహుమతి పొందిన కోమరాడ మండలానికి చెందిన నవ్యకు పట్టుచీర ను పరిక్షిత్ రాజు, పుష్పశ్రీవాణి అందించారు.జగన్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మొదటగా పరిక్షిత్ రాజు, పుష్పశ్రీవాణి దంపతులు ఇరువురు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన వైస్సార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మిపురం, గరుగుబిల్లి కోమరాడ ఎంపీపీ లు శెట్టి పద్మావతి, దినమయ్యా, శెట్టి శ్యామల, నియోజకవర్గ5 మండలాల జడ్పీటీసీలు స్టేట్ డైరెక్టర్లు కొత్తకోట సురేష్, విజయ్, గిరి,జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి అదిల్, నియోజకవర్గ, మండల, స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



బొబ్బిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : బొబ్బిలి ఎమ్మెల్యే సోదరులు శంబంగి వెంకటచినప్పలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు అద్వర్యంలో ముందుగా కోనేరు గట్టువద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి మోగ రక్తదానం శిబిరం ప్రారంభించారు. శిబిరానికి విశేష స్పందన లభించడంతో సుమారు 100 యూనిట్లు రక్త నిల్వలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మా కుమారీలు సంవత్సర క్యాలండర్లు అవిస్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పదికాలాలు చల్లగా ఉండి మంచి పరిపాలనాన సాగించాలన్నారు. సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసారు. 3.5 చెక్కులు సంబంధింత వ్యక్తులకు అందజేసారు. ఈ సంవత్సరం 91మందికి 69 లక్షల 43 వేల రూపాయులు చెక్కులు నియోజకవర్గంకు అందజేసామన్నారు. పార్టీలకు అతీతంగా అందజేసామన్నారు. సోంపురం గ్రామానికి చెందిన శస్త్ర చికిత్స కోసం 10 లక్ష అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు వేణుగోలపాలనాయుడు, శంబంగి శ్రీకాంత్, బుడా చైర్మన్ ఇంటి పార్వతి అన్నివార్డులకు చెందిన ప్రజాప్రతినిధిలు, గ్రామాలకు చెందిన నాయకులు భాస్కరాఫార్మశికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# నేను చేసిన లవ్‌స్టోరీస్‌లో ఇది నా ఫేవరేట్ మూవీ..

**వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఎ2 పిక్చర్స్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మీడియాతో మాట్లాడారు.ఆమె మాటల్లోనే..**



2020 లాక్‌డౌన్ టైంలో డైరెక్టర్ సూర్య ప్రతాప్‌గారు ఈ స్టోరీ చెప్పారు. ఈ కథ విన్నపుడే కూడ ఎగ్జయిటింగ్ అన్పించింది. వెంటనే సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. 18పేజెస్ సినిమాకు కార్తికేయ సినిమా చేయకముందే సైన్ చేశాను.. నిఖిల్‌తో ఈ రెండు సినిమాలతో జర్నీచాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాతోపాటు కార్తికేయ సినిమా కూడ ప్యార్లల్‌గా చేశాం.. అది అడ్వెంచర్ మూవీ అయితే. ఈ మూవీ క్రేజీ లవ్‌స్టోరీ.. కార్తికేయ బిగ్ హిట్ అవ్వటంతో మా పెయిర్‌కు జనాల్లో మంచి పేరొచ్చింది. ఈ చిత్రం కూడ కార్తికేయ సినిమా లాగే అందరికీ నచ్చుతుందని అనుకుంటు న్నాను. నేను ఇప్పటి వరకు చేసిన లవ్‌స్టోరీస్ లో ఇది మా ఫేవరేట్ మూవీ.. ఈచిత్రంలో నందిని క్యారెక్టర్ చాలా టిపికల్‌గా ఉంటుంది.. ప్రస్తుతం అందరూ ఈ క్యారెక్టర్ మీద ఇంట్రెస్ట్‌చూపిస్తున్నారు. ఈ క్యారెక్టర్ మోస్ట్ ఫేవరేట్ క్యారెక్టర్. దీని గురించి ఎక్కువ చెప్పలేను.. అది సినిమా చూస్తే మీకు తెలుస్తుంది.. ప్రేమ లేకుండా ప్రపంచమే లేదు. అలాగే ఎమోషన్స్ లేకుండా లైఫ్ ఉండదు.. కాబట్టి ప్రేమ కథలు కచ్చితంగా ఉండాలి.. ఉంటాయి.. ఈ సినిమా కూడ ప్యూర్లీ 100శాతం లవ్ స్టోరీ కాబట్టి అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అనుకుంటు న్నాను. ప్రస్తుతం ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ట్రెండ్ నడుస్తున్న ఇలాంటి టైంలో మొబైల్ లేకుండా చాలా మంది ఉండలేరు. అయితే సోషల్‌మీడియాలో లేకుండా అసలు మొబైల్ లేకుండా ఉండే ఒక ఇన్నోసెంట్ గర్ల్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ క్యారెక్టర్ నా మనసుకు చాలా దగ్గర నిపించింది. ఇలాంటి క్యారెక్టర్‌ను డిజైన్ చేసిన ప్రతాప్‌గారికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. సుకుమార్‌గారి రంగస్థలం సినిమాలో క్యారెక్టర్ మిస్ అయినపుడు చాలా బాధపడ్డాను. మళ్లీ ఇపుడు సుకుమార్ రైటింగ్స్‌లో నా క్యారెక్టర్‌ను డిజైన్ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. ఆయన రైటింగ్స్‌లో ఇది నాకు సిగ్నేచర్ క్యారెక్టర్ అవుతుంది.. ఇప్పటి వరకు విడుదలైన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా రిలీజ్ అయిన తర్వాత ఇంకా చాలా మందికి ఈ పాటలు రీచ్ అవుతాయి. అలాగే ఆ పాటలలోనే కథ ఉంది. అందరూ నన్ను డైరెక్షన్ గురించి అడుగుతున్నారు. ఈసినిమాల కమిట్‌మెంట్స్ అయిపోవాలి.. ఆ తర్వాత ఇంకా చాలా మంది దర్శకుల దగ్గర నేను టెక్నికల్‌గా ట్రైన్ అయిన తర్వాత కచ్చితంగా డైరెక్షన్ చేస్తాను. అందులోమాత్రం యాక్ట్ చేయను.

# సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్

గాడ్ ఆఫ్ మాసస్ 'నటసింహ' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వీరసింహారెడ్డి'.. గతంలో ఎన్నడూ చూడని మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆయన కన్పించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం లోని ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య , సెకండ్ సింగిల్ సుగుణ సుందరి.. స్మాషింగ్ హిట్స్‌గా నిలిచాయి.. ముఖ్యంగా సుగుణ సుందరి పాట బాలకృష్ణ డాన్స్‌లతో అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇపుడు, ఆల్బమ్‌లోని ప్రత్యేక పాట కోసం సమయం వచ్చింది.. మేకర్స్ ఇప్పటికే దీన్ని ది సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ అని పిలవటం ద్వారా థమన్ మన కోసం ఎలాంటి పాటని లోడ్ చేశాడనే క్యూరియాసిటీ పెంచేసింది.. ఈ పాటను డిసెంబర్ 24న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ బ్లాక్ బ్లేడజర్, కూల్ సన్ గ్లాసెస్‌లో అద్భుతంగా కన్పిస్తున్నారు. ఈపాటకు మా బావ మనోభవాలు. అనే క్యాచీ పేరు పెట్టారు. బాలయ్య రాకింగ్ చేయటం ఖాయంగా కన్పిస్తోంది. పోస్టర్ అంచనాలను మరో



స్థాయికి పెంచింది.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

# బెదురులంక 2012

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడు.. ఇందులో కార్తికేయ సరసన నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం చిత్రీకరణ పూర్తయింది.. ఈసందర్భంగా ది వరల్డ్ ఆఫ్ బెదురులంక అనే ఓ వీడియోను విడుదల చేశారు. ఓ పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో బెదురులంక 2012 చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో ఆ ఊరిని, అందులో మనుషులను పరిచయం చేశారు.. అంతేకాదు ఈ వీడియోలో కార్తికేయ, నేహాశెట్టి మధ్య ప్రేమతో పాటు అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ బసిరెడ్డి, గోపరాజు రమణ క్యారెక్టర్లను కూడ పరిచయం చేశారు.. యగాంతం వస్తుందని ఊరిలో ప్రజలు అందరూ ఎంజాయ్ చేసే విధానం నవ్వులు పూయించేలా ఉంది. నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, చిత్రీకరణ పూర్తయింది, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. సినిమా బాగా వస్తోందన్నారు. ప్రేక్షకులను అందరినీ నవ్వించే కొత్త తరహా చిత్రంగా ఉంటుందన్నారు. జనవరి తొలివారంలో టీజర్‌ను విడుదల చేయాలనుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్ తదితరులు మాట్లాడారు.



# ఆనంద్ దేవరకొండ 'బేబీ' సాంగ్

హీరో ఆనంద్ దేవరకొండ , నిరాజ్ అశ్విన్ , వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం బేబీ... ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్ , దర్శకు డు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషనల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరిచిత్రం కావటం సిని మాకు ప్లస్... రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. బ్యూటిఫుల్‌సాంగ్‌గా ఆకట్టుకుంటోంది.. ఈసినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'రాజయోగం' ట్రైలర్ ఆకట్టుకుంటుంది: మారుతి



సాయి రోనక్, అంకిత సాహా, బిస్కినాస్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజ యోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్ , వైష్ణవి నటరాజన ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్ రావు నిర్మిస్తున్నారు.. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తున్నారు.. ఈసినిమా ఈ ఈనెల 30 విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుం దన్నారు. రాజయోగంలో రొమాన్స్, యాక్షన్ కామెడీ వంటి అన్ని కమర్షియల్ అంశాలున్నాయని అన్నారు. నిర్మాత మణిలక్ష్మణ్‌గారికి కంగ్రాట్స్ అని తెలిపారు. ఈసినిమా యూనిట్ అందరికీ రాజయోగం తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజరన, లిరికల్ సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్‌కు కూడ అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుని సినిమాపై అంచనాలు పెంచేసింది.

# దేవుడికి డైలీ థాంక్స్ చెప్పుకుంటా

**మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా... ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానున్న సందర్భంగా హీరోయిన్ శ్రీలీల మీడియాతో మాట్లాడారు.**

**ధమాకా ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు త్రినాధరావుగారు తన గత చ్రిరం హలో గురు ప్రేమకోసమే .. చిత్రంలో ఓ పాత్ర కోసం నన్ను సంప్రదించారు. అపుడే రచయిత ప్రసన్నకూడ పరిచయం అయ్యారు. కానీ కొన్ని కారణాల వల్ల అది కుదరలేదు.. పెళ్లి సందడి విడుదల కాకముందే ధమాకా కథ చెప్పారు.. కథ చెప్పిన పది నిముషాలకే ప్రాజెక్టుచేస్తానని చెప్పాను.



**తక్కువ టైంలోనే రవితేజ సరసన నటించే అవకాశం అందుకున్నారు కదా.. ఎలా ఫీలవుతున్నారు?**

గ్రేట్ ఫీలింగ్.. రాఘవేంద్ర రావు గారి సినిమాతో లాంచ్ కావటం తర్వాత రవితేజగారితో ధమాకా లాంటి బ్యూటిఫుల్ ప్రాజెక్టు చేయటం చాలా లక్కీగా ఉంది.. రోజూ దేవుడికి థాంక్స్ చెప్పుకుం టాను.. మొదటి సినిమా అంతా కొత్తవారితో జరిగి పోయింది.. రెండో సినిమా రవితేజగారు లాంటి స్టార్ హీరో కావటంతో మొదట చాలా టెన్షన్ పడ్డా.. మొదట్లో మాట్లాడటానికి కూడ ఇబ్బంది పడేదాన్ని. అయితే ఆయనతో పనిచేస్తుంటే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఆయన చాలా మోటివేట్ చేస్తారు. ఆయనతో పనిచేయటం ఒక కంఫర్ట్ ఉంటుంది. సెట్‌లో చాలా సపోర్ట్‌చేస్తారు. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను.. విక్రమార్కుడు డ్యూయల్ రోల్ ఎంత అవుట్ స్టాండింగ్‌గా చేశారో. ధమాకాలోఅంతే అద్భుతంగా చేశారు.

**దర్శకుడు త్రినాధరావు గత చిత్రాలు చూశారా?**

చూశా.. నేను లోకల్, పాటలు బెంగళూరులో ఉన్నపుడు తెగ వినేదాన్ని. అందులో కీర్తిసురేష్ గారి పాత్ర నాకు చాలా ఇష్టం.. ఇపుడు ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. ఆయన చాలా పాజిటివ్ పర్సన్.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో ప్రణవి అనే పాత్రలో కన్పిస్తా.. డబుల్ రోల్‌తో ట్రావెల్ అయినపుడు ఒక కన్ఫ్యూజన్ ఉంటుంది.. ఇద్దరూ ఇష్టం అంటే. ముగింపు ఎలా ఉంటుందనేది ఇందులో ట్విస్ట్ ఫ్యాక్టర్..

**ఈచిత్రం షూటింగ్‌లో మీ స్వీట్ మెమొరీస్ గురించి?**

స్పెయిన్‌లో జింతాక్ పాట షూట్ చేసినపుడు రేపుషూటింగ్ అనగా నా కాస్ట్యూమ్స్ బ్యాగ్ పోయింది.. చాలా టెన్షన్ పడ్డాను. అయితే మేం ఉండే లోకేషన్ నుంచి మూడు గంటలు ప్రయాణించి మా డిఓపి , డైరెక్టర్ వేర్వేరు ప్రదేశాలకు వెళ్లి అక్కడ నా కోసం షాపింగ్ చేసి అక్కడ నుంచి ఫొటో పెట్టి ఓకే చేశారు. మా ఫ్యామిలీ మెంబర్స్ నా కోసం షాపింగ్ చేస్తున్నట్టు అన్పించింది.. అదొక మంచి క్యూట్ మూమెంట్.

**ధమాకా నిర్మాతల గురించి?**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. కొన్ని సందర్భాల్లో మోరల్ సపోర్ట్ ఇచ్చారు.. మన అమ్మాయి అనే వైబ్ ఇచ్చారు. వారి నిర్మాణంలో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.. ధమాకాకోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాఉ. అదే సమయంలో లోపల చిన్న నెర్వస్ నెస్ కూడ ఉంది. (నవ్వుతూ).

**కొత్త సినిమాలు?**

బాలకృష్ణగారు, అనిల్ రావిపూడి సినిమా ఇటీవలే షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే బోయపాటి , రామ్‌గారి సినిమా కూడ చేస్తున్నాను.. వైష్ణవ్‌తేజ్‌గారితో చేస్తున్న సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే వారాహి ప్రొడక్షన్‌లో ఒక సినిమా చేస్తున్నాను. నితిన్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను. ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి.. నిర్మాణ సంస్థలు ప్రకటిస్తాయి.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ



అడివి శేష్ హీరోగా హిట్ 2 ఇటీవల థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంది.. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లో మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఇప్ప టికే ఈసినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం జవనరి మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అధికారికంగా త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించ నున్నారు. వాల్ పోస్టర్ పతాకంపై ఈచిత్రాన్ని రూపొందింది.. ఈచిత్రానికి ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించారు. రావు రమేష్, కోమలి ప్రసాద్, ఆదర్శ బాలకృష్ణ, సుహాస్ తదితరులు నటించారు.




# మూవీ ఎండింగ్ అలా గుర్తుండిపోతుంది:

**జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది.ఈ సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ విశేషాలు..**

**కుమారి 21 బ్లాక్ బస్టర్ తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?**

తొలి చిత్రం 'కరెంట్' అయ్యాక సుకుమారి గారి టీంలో రైటింగ్‌లో జాయిన్ అయ్యాను. ఈ ప్రాసెస్‌లో కుమారి 21 ఎఫ్ థాట్ వచ్చింది.. సుకుమార్ గారికి, నేను ఆ సినిమా చేసేసి బ్లాక్ బస్టర్ అయ్యాక 'రంగస్థలం' సినిమాచేస్తే నాకు ప్లస్ అవుతుందని రంగస్థలం, పుష్పసినిమాలు చేశాను. సుకుమార్‌గారితో ట్రావెల్ నేనుచాలా విషయాలు నేర్చుకోవటానికి ఉపయోగపడింది.

**కుమార్ 21 ఎఫ్ తర్వాత ఈ కథను ఎంచుకోవటానికి కారణం ఏంటి?**

ఈ కథ కేరెక్టర్స్ , జర్నీ అండి.. వాళ్ల ప్రపంచంలోకి వెళ్తాము.. అన్ని రకాల ఎమోషన్స్ దీనిలో కలిసి ఉంటాయి. అందుకు నేఏను ఈ కథను ఎంచుకున్నాను.

**ఇది ఎలాంటి లవ్‌స్టోరీ?**

ఇది ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. ఒకటే కాదండి... దీనిలో బోలెడన్ని ఎమోషన్స్ ఉన్నాయి. సినిమా చూస్తున్న రెండు గంటలు మాత్రం ఆడియెన్స్ వాళ్లని వాళ్లే క్వశ్చన్ చేసుకుంటారు. ఈసినిమాలో ఫీలింగ్ ఉంటుంది కనెక్టివిటీ ఉంటుంది.. ఫన్ ఉంటుంది. ఏమి జరుగుతుందా అన చిన్న థ్రిల్లింగ్ ఉంటుంది.. సినిమా ఎండింగ్ మాత్రం అలా గుర్తుండిపోతూ బయటకు వస్తారు.

**కార్తికేయ2 తర్వాత నిఖిల్ ఫేమ్ మారిపోయింది.. సో ఈ కథలో ఎలాంటి మార్పులు చేశారు.?**

కథని కథలానే ట్రీట్ చేస్తాం అండి.. మేం స్ట్రాంగ్ నమ్మేది కథను మాత్రమే.. నా గురువు సుకుమార్ అన్నయ్య నేర్పించింది ఏంటి అంటే ఇక్కడ కథే గొప్పది. నిఖిలన ఇపుడు పాన్‌ఇండియా స్టార్ అయ్యాడు కాబట్టి నేను ఖచ్చితంగా కొన్ని మార్పులు చెయ్యాలి కానీ అవి కథా పరంగా చేయలేదు.. అలాగే నిఖిల్ కూడ నేను పాన్ ఇండియా స్టార్ అయినా కానీ, నాకు ఏ కథ చెప్పారో ఆ కథే తియ్యాలి ప్రతాప్.. అనేవాడు..



**మైత్రీ మూవీలో ప్రాజెక్టు అనౌన్స్ చేశారు కదా.. అది చెప్పండి?**

మైత్రీలో ఎప్పటి నుంచో సినిమా చేయాల్సి ఉంది.. నెక్స్ట్ మైత్రీలో ఉండొచ్చు. అలానే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కూడ ఒక సినిమా చేయాల్సి ఉంది. సుకుమార్‌గారు దగ్గర 5 కథలు తీసుకున్న వాటిలో రెండు అయ్యాయి. మిగతా మూడు కథలు ఇంకా చెయ్యాలి... అలానే నేను రాసిన ఒక కథ కూడ ఓకే అయ్యింది.

**ట్రైలర్‌లో కొంచెం కథ చెప్పేశారు. అలా ఊహించిన వాళ్లకు కూడ ఈసినిమా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుందా?**

మనం ఒక జిలేబీ తింటున్నపుడు అది మనకు తెలుసు.. జిలేబి తియ్యగుంటుందన కూడ తెలుసు.కానీ జిలేబి తిన్న తర్వాత దాన్ని ఆస్వాదిస్తాం.. స్వీట్‌నెస్ ఉంటుంది.. చూశావా అంటే .. సినిమా కథ వాళ్లు అనుకున్నది ఉండొచ్చు.. కానీ ఆ జర్నీ ఇంపార్టెంట్ .అదే నేను సినిమా ట్రైలర్‌లో చూపించాను.. క్లియర్‌గా

**గీతా ఆర్ట్స్ సంస్థ గురించి?**

గీతా ఆర్ట్స్‌లో చేయటం నిజంగా ఒక హానర్.మీరు ఎక్కడ చేస్తున్నారు. అని బయట అడిగినపుడు గీతా ఆర్ట్స్‌లో చేస్తున్నాం. అంటే మనకు ఒక గౌరవం వస్తుంది.. అలాగే గీతా ఆర్ట్స్‌కు ఒక కథ తీసుకొచ్చినపుడు కథకు సంబంధించి మీరు కాంప్రమైజ్ అయినా, వాళ్లు అవ్వనివ్వరు.. అరవింద్ గారు , వాసుగారు ప్రొడక్షన్ చాలా బాగా ప్లాన్ చేసు కుంటారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

## జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు

**కవిటి, డిశంబరు21ప్రభాతవార్త:**



పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ జెడ్‌పి చైర్మన్ విజయసాయరాజులు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భముగా కవిటిమండలకేంద్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా ముఖ్య అతిధులుగా విచ్చేసిన జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులతోపాటు రాష్ట్ర గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు,సిడాఫ్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి,ఎంపిపి కడియాల పద్మప్రకాష్,స్థానిక సర్పంచ్ పూడిలక్ష్మణరావులు స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.అనంతరం కవిటి శ్రీచింతామణి దేవస్థానం వద్ద జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భముగా శ్రీచింతామణి అమ్మవారిని దర్శించి తీర్ధప్రసాదాలు స్వీకరించి అనంతరం కేక్ కట్ చేసారు.ఈ సందర్భముగా జెడ్‌పి చైర్మన్ విజయసాయరాజులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లోఅభివృద్ధి చేసే ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే అంటూ ఆయన పరిపాలనలో అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందిందని అన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే పార్టీనాయకులకు,కార్యకర్తలకే దక్కేవని కాని నేడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హతే కొలమానం అందరికీ పథకాలు అందుతున్నాయని అన్నారు.అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,కర్రి గోపయ్య,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,ఆర్‌బికె చైర్మన్ దువ్వ క్రిష్ణారెడ్డి,కవిటి ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన,సర్పంచ్ ప్రతినిధులు గౌతమికుమార్‌రెడ్డి,కాయి భీమసేను,సర్పంచ్‌లు బర్రి ప్రకాష్,ఎస్‌పి ప్రవీణ్,దుగాన భద్రాచలం,ఎంపిటిసిలు పూడి నీలాచలం,దుద్ది హేమలత ధర్మారావు,పిరియా క్రిష్ణారావు,కర్రి పద్మావతి సత్యం,దుద్ది సతీష్,చిన్నారావు,పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పులకల శ్రీరాములు,నేతలు మెగులిపురి నాగేశ్వరరావు,మెగులిపురి క్రిష్ణారావు,జన్ని లోకనాధం,మెగులిపురి సీతాలు,పొల్లాయి నీలాచలంలతోపాటు పలువురు నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# విధ్యాభివృద్దే జగనన్న ధ్యేయం

**కవిటి, డిశంబరు21ప్రభాతవార్త:**

విధ్యాబివృద్దే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడి దే ్యయం అంటూ మాజీ ఎమ్మెల్యే,సమన్వయకర్త పిరియా సాయిరాజుతోపాటు గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావులు అన్నారు.ఈమేరకు బుధవారంనాడు కవిటి ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో 108మంది 8వతరగతి విద్యార్ధులకు సుమారు 16వేలరూపాయిల విలువచేసే టాబ్‌లు అందించే కార్య క్రమము చేపట్టారు.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిలుగా విచ్చేసిన సాయిరాజుతోపాటు నర్తు రామారావులు మాట్లాడుతూ ప్రయివేట్ విధ్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదుతున్న విద్యార్ధులకు ఉన్నత విధ్య అలానే సాంకేతిక విధ్య అందించాలనే ధ్యేయంతో కోట్లాదిరూపాయిలు వెచ్చించి నేడు టేబుల్ అందిస్తున్నారని అన్నారు.విద్యార్ధులంతా ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఉత్తమ పలితాలు సాదించాలని అన్నాడు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,సిడాఫ్ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతా జి,కర్రి గోపయ్య,ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,ఎంపిటిసిలు పూడి నీలాచలం,దుద్ది హేమలత ధర్మారావు,శంకర్‌ప్రదాన్,ఎంఇఒ ధనుంజయ మజ్జి,పాఠశాల చైర్మన్ మెగులిపురి క్రిష్ణారావు,నేతలు బెండాళం రమణమూర్తి,నాగేశ్వరరావు,ఎం సీతారాంమూర్తి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీరాములులతోపాటు పలువురు ప్రతినిధులు,ఎంపిడిఒ సూర్యనారాయణలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో సహలాలపుట్టుగ విద్యార్థుల ప్రతిభ

**కవిటి, డిశంబరు21ప్రభాతవార్త:**



జిల్లాస్థాయిలో కవిటిమండలం సహలాలపుట్టుగ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఒరియా విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి నగదు బహుమతులతోపాటు ప్రశంశాపత్రాలను అందుకున్నారు.ఇటీవల కాలంలో శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పోటీల్లో పదవతరగతి విద్యార్ధిని పి పుష్ప(ద్వితీయస్థానాన్ని) అలానే 9వతరగతి విద్యార్థి వై పద్మనాభంలతోపాటు కె జ్యోతి తృతీయస్థానం కైవసం చేసుకున్నారు.ఇందుకుగాను బుధవారంనాడు సహలాలపుట్టుగలో ప్రధానోపాధ్యాయులు హర్చింద్రపాడి,గణిత ఉపాధ్యాయులు రుక్కు ప్రధాన్‌లు అభినందనలు తెలిపుతూ అందరికీ ఆశ్వీరదించారు.ఈకార్యక్రమములో ఒరియా ఆప్టో ప్రధానకార్యదర్శి బృందావన్ దొళాయిలతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రఘుమణికి భరోసా నిచ్చిన లోళ్ళ

**కవిటి, డిశంబరు21ప్రభాతవార్త:**

ప్రమాదంలో అనారోగ్యవంతుడుగా మారిన జన్ని రఘు మణికి భరోసాగా నిలిచారు జనసేన నేత లోళ్ళ రాజేష్. కవిటిమండలం కవిటిపంచాయితీ శ్రీహరిపురం గ్రామనికి చెందిన జన్ని రఘుమణి రోజుకూలీ రీత్యా కొబ్బరిచెట్టు ఎక్కి ప్రమాదానికి గురి అయ్యాడు.దీంతో జీవనోపాధికోల్పోయిన రఘుమణి కుటుంబానికి జనసేన నేత లోళ్ళ రాజేష్ బుధవారంనాడు నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో జనసేన సైనికులు కదంబాల సంతోష్‌లతోపాటు పలువురు గ్రామపెద్దలు,జనసైనికులు పాల్గొన్నారు.

# జగనన్న బాటలో సచివాలయ సిబ్బంది

**కవిటి, డిశంబరు21ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి జగనన్న బాటలో సచివాలయ సిబ్బంది నిలిచారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మ దినం సందర్భముగా కవిటి,కంచిలి, ఇచ్ఛాపురం, సోం పేట మండలాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డున చివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిబ్బంది పేదలకు ఆహార పొట్లాలు అందించే కార్యక్ర మాన్ని బుధవారంనాడు చేపట్టారు.పేదల పక్ష పాతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ రాజకీయాలకతీతం పథకాలు అందిస్తున్న ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అంటూ కొనియాడారు.అందుకే ఆయన జన్మదినం పేదలకు వరంగా మారాలంటూ పేదలకు ఆహారపొట్లాలు అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో జయకృష్ణ,పొల్లాయి ఆశోక్,కొల్లి వాసు,లోళ్ళ విజయ్, నిరంజన్, శ్రీనివాస్,హెల్పింగ్ హేండ్స్ ప్రతినిధి ధర్మారావు,కాళితోపాటు పలువురుసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం వైఎస్ జగన్ 50వ జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి బెల్లపడ గాంధీ విగ్రహం వద్ద వైద్య శిబిరాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రారంభించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో సిఎం పేరుతో పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రోటరీక్లబ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పురుషోత్తపురం ఉన్నత పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బాలికోన్నత పాఠశాల ఆవరణలో జాబ్‌మేళా పర్యవేక్షించారు. సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ పల్ల సురేఖ, వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాలాల స్వర్ణమణి, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, ఉప్పాడ రాజారెడ్డి, పిలక సంతు, బలివాడ ప్రకాష్ పట్నాయక్, చట్ల లోహిదాసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీర్లకొండ వద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. లాలాపేట మసీదులో ముస్లిం సోదరులు సిఎం జగన్ పేరుతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, రాష్ట్రగ్రీనింగ్ కార్పోరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, ఎంపిపి బోర పుష్ప, రెడ్డిక కార్పోరేషన్ మాజీ చైర్మన్ దుక్క లోకేశ్‌రెడ్డి, ఎండి ఫరీదుద్దీన్, ఎండితాజ్, అక్తార్‌ఖాన్, సౌకత్‌అలీ, కాశిం, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ

**మందస, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

సిఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా చేసిన సందర్భంగా హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ల్యాప్‌ట్యాప్‌లు 8వ తరగతి పిల్లలకు ఎంపీపీ డొక్కరి దానయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు తారకేశ్వరరావు, సర్పంచ్ పురుషోత్తం, ఎంపీటీసీ అప్పన్న, డాక్టర్ మల్ల జగన్నాథరావు, వానరాసి కణగలింగం, ఎస్ఎంసి చైర్మన్ మురళి, గొనప చంద్రశేఖర్, మహిళ అధ్యక్షురాలు బల్ల లీలమ్మ, తిరుపతి, మామిడెడ్డి శ్రీరాములు, పులారి తవిటయ్య, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, పిల్లలు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు జగనన్న జన్మదిన సంబరాలలో పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**ఆమదాలవలస, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు కోట గోవిందరావు తనయుడు, యువనాయకుడు కోట జశ్వంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైసిపి కార్యాలయం వద్ద భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చుతూ అక్కడి నుంచి పట్టణ శివారులో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు నూతన ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలను వైసిపి పార్టీ కైవసం చేసుకుని మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. అనంతరం వైసిపి కా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోట శివ, ఊడికల రాజుబాబు, అన్నంనాయుడు, బుడుమూరు మన్మధరావు, సువ్వారి నర్సింగరావు, పేడా ద అప్పన్న, మొదలవలస రామారావు, బొడ్డేపల్లి మోహనరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ బీమా తక్షణ సాయం పంపిణీ

**సంతబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద 10వేల రూపాయలు అందించారు. అంట్లవరం గ్రామానికి చెందిన శ్రీధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ మేరకు ఎంపీటీసీ ప్రతినిధి శిమ్మ సోమేష్, సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావుల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది మృతుని భార్య నందినికి పదివేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం ఆరాచకాలపై తెలుగుశక్తి దండయాత్ర

**శ్రీకాకుళం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ప్రజలలో చైతన్యం నింపేందుకు తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు కూన రవికుమార్, మాజీ శాసనసభ్యులు గుండ లక్ష్మిదేవి అన్నారు. తెలుగుశక్తి నేతృత్వంలో దండయాత్ర ఆడియో, వీడియో సీడీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజలలో స్ఫూర్తిని నింపుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న బి.వి.రామ్ యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉన్నానన్నారు. ఈ క్రమంలోనే ఆడియో వీడియో సీడీలను పాటల రూపంలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళుతున్నానన్నారు. మొదటి సీడీని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలోని ఆవిష్కరించానని తెలిపారు. ఆ తర్వాత విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో కూడా సీడీలను ఆవిష్కరించానని బుధవారం ఆడియో, వీడియో శ్రీకాకుళంలో ఆవిష్కరించడం గొప్పగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ఎందరో మహానుభావులు పుట్టిన గడ్డ అని, ఇటువంటి గడ్డలో పుట్టిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడాల్సి ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ అంటే ఎక్కడైతే ప్రజా వ్యతిరేక పరిపాలన ఉంటుందో ఆ ప్రజా వ్యతిరేక పరిపాలన విధానాన్ని ప్రశ్నించే విధానమే ప్రజాస్వామ్య పరిరక్షణ అవుతుందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలన ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం గద్దె దిగితేనే ఈ రాష్ట్రానికి పట్టిన సమస్యలు తొలగిపోతాయన్నారు. తాను ఆడియో, వీడియో సీడీలను విడుదల చేయడంతో పాటు ప్రజా చైతన్య యాత్ర పేరిట శ్రీకాకుళం, పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో పర్యటించానని తెలిపారు. ప్రజలలో అత్యధిక శాతం మందిలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందనే విషయం ప్రజా చైతన్యయాత్ర ద్వారా తేటతెల్లం అయిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మాటలు చెప్పడం తప్ప జగన్ చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఆవిష్కరణ కార్యరకమంలో బోడెపుడి దొరబాబు, దువ్వి పరమేశ్వర, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు పిఎంజిబాబు, చిట్టి మోహన్, వెంకన్న యాదవ్, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, విజయరామ్, గుత్తు చిన్నారావు, పార్లమెంటరీ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోర సురేష్, కరగాన రాము, బుక్కా యుగంధర్, సిరిపురం హరి, ధనరాజ్, బసవ రాజేష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగనన్న పేరిట రామాలయంలో ప్రత్యేక పూజలు

**కొత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొత్తూరు రామాలయంలో స్థానిక వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి జగనన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ మేరకు వైస్ ఎంపిపి తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ మళ్లీ జగనన్న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అలాగే ఆయురారోగ్యాలతో ఉండాలని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగేటి కన్నయ్యస్వామి, జిల్లా వ్యవసాయ సలహా సంఘం సభ్యులు కోయిలాపు సంజీవరావు, సవర రమేష్, కొత్తూరు ఎంపీపీ మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, ఎంపీటీసీలు పొడ్డిని సింహాచలం, వడ్డి గౌరికుమార్, బిల్లింగి సంజీవరావు, సర్పంచ్‌లు అడపాకాల శంకరరావు, ఆగతుముడి రంజిత్, కోయిలాపు శ్రీనివాసరావు, సీపాన అశోక్, వలురౌతు పోలినాయుడు, గుజ్జ రామారావు, సవర పాల్గుణరావు, నిమ్మక రామకృష్ణ, యర్లంకి మన్మధరావు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు పడాల వెంకటకృష్ణ, దారపు రామకృష్ణ, బోర దేవదాస్, కొండాన రామకృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సీపాన విక్రమ్, రేగాన తిరుపతిరావు, శామ్మాన ఉదయ్, టొంపల గోపి, రవ్వల మన్మోహన్, సవర మల్లేస్, గవర ఉమా మాస్టర్, పెదకోట ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం జగనన్న జన్మదిన వేడుకలు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండలంలో హెచ్‌ఎన్‌పేటలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ప్రత్యేకించి జెడ్పీటిసి ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 31 మందికి కంటి ఆపరేషన్ కోసం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్‌కు పంపించారు. పలు సచివాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేరుగు రాజేశ్వరి అప్పారావు, కెల్లి జగన్నాయకులు (గోవింద్), కోత సతీష్, వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, బుడ్డా మోహన్‌రెడ్డి, సూరాడ రాజారావు, పరపటి శ్రీనివాస్‌రెడ్డి, పిలక రవికుమార్‌రెడ్డి, ఎంపిడిఓ ఉమాసుందరి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణ దిశగా అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

**అరసవిల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ప్రసిద్ధ బిల్డింగ్ మెటీరియల్స్ కంపెనీ అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ తమ రిటైల్ కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తూ తమ రిటైల్ షోరూంను విశాఖపట్నంలో ప్రారంభించింది. మధురవాడలో ఉన్న ఈ షోరూం విశాఖపటనంలో అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ యొక్క మొట్టమొదటి రిటైల్ యూనిట్. ఈ షోరూంలో అన్ని రకాల బిల్డింగ్ మెటీరియల్స్, కేస్‌మెంట్, స్లైడింగ్ మరియు అపర్ణ వెన్‌స్టర్ బ్రాండ్‌కు చెందిన కాంబినేషన్, యూపివిసి కిటికీలు, తలుపులు అలాగే సుప్రసిద్ధ బ్రాండ్ల స్టెర్న్ హేగన్ ఆక్వాంట్ నుంచి లగ్జరీ బాత్ ఫిటింగ్స్‌ను వారి లగ్జరీ బాత్ ఫిట్టింగ్ డివిజన్ యూనిస్పేస్ ద్వారా అందుబాటులో ఉంటాయి. ఈ రిటైల్ విస్తరణ గురించి అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నంలో బిల్డింగ్ మెటీరియల్స్ డిమాండ్ ఒక్కసారిగా పెరిగినందున కొత్తగా ప్రారంభించిన ఈ షోరూం ద్వారా డిమాండ్‌కు అనుగుణంగా అన్ని రకాల బిల్డింగ్ మెటీరియల్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు.

# లైఫ్‌స్టైల్‌లో రాయితీ అమ్మకాలు

**బలగ, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ డెస్టినేషన్ లైఫ్‌స్టైల్ ఈ రోజు నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయబోతున్నట్లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సేల్‌ని ప్రకటించింది. లైఫ్‌స్టైల్ సేల్‌లో షాపింగ్ చేసే కస్టమర్‌లు టాప్ ఫ్యాషన్ బ్రాండ్‌లలో సరికొత్త స్టైల్స్‌పై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి ఈ సందర్భంగా చెప్పారు. లైఫ్‌స్టైల్‌లోని సేకరణ పూర్తిగా గ్లామ్‌గా ఉందని, స్టేట్‌మెంట్ మేకింగ్ సిల్హౌట్‌లు, ప్రింట్లు, బోల్డ్ రంగుల ఆధిపత్యం, మహిళల కోసం సీక్విన్డ్, షిమ్మర్ డ్రెస్‌ల శ్రేణి,పార్టీ జాకెట్‌ల విస్తృత శ్రేణి, అథ్లెయిజర్‌లో రిఫ్లెక్టివ్ ప్రింట్‌లు పురుషుల కోసం స్టేట్‌మెంట్ గ్రాఫిక్స్ డిస్కౌంట్‌లతో అందుబాటులో ఉన్నాయన్నారు. లైఫ్‌స్టైల్ సేల్ లెవీస్, వెరోమోడా, మేబెల్‌లైన్, జాక్ అండ్ జోన్స్, పెపే, మెలాంజ్, కప్పా, వాన్ హ్యూసెన్, బిబా, స్కెచర్స్, కోడ్, ఫోర్కా, అలెన్ సోలీ, బాగ్గిట్, టైటాన్, ఫాసిల్ వంటి అత్యుత్తమ భారతీయ అంతర్జాతీయ బ్రాండ్‌లను అందిస్తుందన్నారు. దుస్తులు, అందం, గడియారాలు, సువాసనలు, పాదరక్షలు, హ్యాండ్‌బ్యాగ్‌లు మరియు ఉపకరణాలు ఆకర్షణీయమైన ధరలకు లభిస్తాయని లైఫ్‌స్టైల్ స్టోర్‌లలో లైఫ్ స్టైల్ స్టోర్స్.కామ్‌లో ఆన్‌లైన్, లైఫ్‌స్టైల్ యాప్‌లో లభిస్తున్నాయని చెప్పారు.

# సంక్షేమం, అభివృద్ధి జగనన్నకు రెండుకళ్లు

**మెళియాపుట్టి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించాయని, దేశమంతా జగన్మోహన్‌రెడ్డి వైపు చూస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాపరలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బైజూస్ యాప్ కూడా ట్యాబ్‌లలో ఉత్పన్నమై ఉందని దాని ద్వారా విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన ఫలితాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, మండల కన్వీనర్ పల్లి యోగి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఎం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి

**పలాస, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సిఎం పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం జగనన్న రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించారని చెప్పుకొచ్చారు. విద్యావిధానం మారాలని ధైర్యంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని కొనియాడారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులు అందించేందుకు సంకల్పించినట్లు చెప్పారు. మంత్రి సభా ప్రాంగణంలో విద్యార్థులంతా కేరింతలు కొడుతూ డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. అంతకు ముందు ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని పరిశీలించి అందరినీ అభినందించారు.

# ఆశ్రమవాసులుతో సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**హిరమండలం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన హిరమండలం పెద్ద కోరాడ ప్రేమసాయి వృద్ధాశ్రమంలోని ఆశ్రమవాసులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమం పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమవాసులుకు పండ్లు, దుప్పట్లు అందజేసి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్, సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, కొండ రాగోలు ఎంపిటిసి బెవర గంగాధర్, సర్పంచ్‌లు మూకళ్ల చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, గొర్లె సురేష్, గొర్లె తిరుపతి, నక్క ఆనంద్, జోగి చిన్నారావు, మాధవరెడ్డి, తవుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

**కోటబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. ఆయన జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో కేక్‌ను కోసి అందిరికి తినిపించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎంఇఓ కార్యాలయం దరిలో ఉన్న దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల పరిషత్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట తప్పని మహోన్నతమైన వ్యక్తిత్వం గల జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం మన అందరికీ ఎంతో అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్.హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, బూత్ కమిటీ ఇన్‌చార్జ్ ఎస్.వినోద్, ఎంపిటిసిలు నంబాళ్ల రాజశేఖర్, పంకురాము, పేడాడ వెంకటరావు, బి.మహేష్, పిట్ట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# విద్యను మెరుగుపర్చేందుకు విద్యార్థులకు ట్యాబులు ఒక ఆయుధం

**పాతపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో, అధికార వైసిపికి చెందిన స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వివిధ చోట్ల నిర్వహించారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. పాతపట్నం అమ్మతల్లి శ్రీనీలమణి దుర్గమ్మ ఆలయంలో 108 టెంకాయలతో విశేష పూజలు జరిపారు. పాతపట్నం మోడల్ కాలేజీ వద్ద అటవీ శాఖ సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. పాతపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం నందు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు నేడుకార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, కార్పోరేట్ విద్యలు అందజేయాలని ధృక్పదంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యేతో డిసిసిబి డైరెక్టర్ ఎం.శ్యాంసుందరరావు, మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కె.అర్జునరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పాతపట్నం జెడ్పీటిసి లింగాల ఉషారాణి, పాతపట్నం పంచాయతీ గోపాలపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద 50 కిలోల కేక్‌ను జగనన్న జన్మదినం సందర్భంగా కట్ చేసి అభిమానులతో సందడిగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆమెతో సర్పంచ్ సిర్ల వేణుకుమారి,ఎంపిటిసి పోలాకి రేణుక, ఎరకయ్య, కనకల కర్రన్న, పోలాకి నరేష్,సిర్లజోగారావు, ప్రభాకరరావు, పలువురు పాల్గొన్నారు. నియోజకవర్గంలో పలు మండలాల్లో వైసిపి వర్గీయులు ఆయా వర్గాలకు చెందిన నాయకుల ఆధ్వర్యంలో ఎవరికి వారుగా జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకోవడం విశేషం.

# రాష్ట్రష అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**కంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యత్తు కోరి 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చిన ల్యాప్‌ట్యాప్‌లను జాడుపూడి కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న విద్యార్థుల ఉన్నత విద్య కోసం ల్యాప్‌ట్యాప్‌లు అందజేస్తున్నారని చెప్పారు. విద్యార్థులందరు చదువుల్లో బాగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేవదాసురెడ్డి, జెడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి, జాడుపూడి సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, ఎంపిటిసి జామి జయమ్మ, వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశ్వరపాత్రో, ఎంఇఓ ఎస్.శివరాంప్రసాద్, గుమ్మడి రాందాసు, తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందిద్దాం

**సోంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఒక మొక్కను నాటి అది ఆరోగ్యవంతంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని పలువురు అటవీశాఖ అధికారులు విద్యార్థులకు, గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోంపేట మండలం మామిడిపల్లి పంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ అధికారులు జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో పచ్చని మొక్కలు నాటి ఆరోగ్యవంతంగా పెరిగేటట్లు చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కోరారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో అధికారులు మాట్లాడుతూ సుందర్‌లాల్ బహుగుణ చేపట్టిన చిప్కో ఉద్యమం మాదిరిగా మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ డిఆర్‌ఓ రాము, ఎఫ్ఎస్ఓ సారధి, ఎంపిటిసి దున్న మాధవరావు, గ్రామపెద్దలు, రైతు సంఘం అధ్యక్షుడు గొరకల లింగరాజు, ఉపాధ్యాయులు కోదండరావు, తెంబూరు కాళిదాసు, మూల వసంతరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

22-12Pg10exHMNWJQEBPR:Layout 1 12/22/22 12:05 AM Page 1






# రెండోటెస్ట్‌కు తాత్కాలిక కెప్టెన్ దూరం

## ప్రాక్టీస్‌లో రాహుల్ మోచేతికి గాయం

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో రెండోటెస్ట్‌కుముందు టీమిండియాకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయాలతోయువపేసర్ నవ్‌దీప్‌సైని, కెప్టెన్ రోహిత్‌శర్మలు మ్యాచ్‌కు దూరం కాగా కొత్తగా తాత్కాలిక కెప్టెన్ కెఎల్‌రాహుల్ కూడా దూరం అవుతున్నాడు. బుధవారం ప్రాక్టీస్‌లో రాహుల్‌చేతికి తీవ్ర గాయం అయినట్లు తెలిసింది. గురువారం ప్రారంబించే రెండోటెస్ట్ ఆడటంపై సందేహాలున్నాయి. ఒకవేళ రాహుల్‌దూరం అయితే వైస్‌కెప్టెన్ ఛతేశ్వర్‌పుజారా కెప్టెన్‌గా జట్టును నడిపిస్తాడు. రాహుల్‌స్థానంలో యువ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వస్తున్నాడు. టీమిండియా బ్యాటింగ్‌కోచ్ విక్రమ్‌రాథోడ్‌మాత్రం రాహుల్ రెండోటెస్ట్ ఆడతాడని చెపుతున్నాడు. రెండోటెస్ట్ నేపథ్యంలో మాట్లాడిన రాథోడ్ కెఎల్‌రాహుల్ గాయంపై కీలక వ్యాఖ్యలుచేసాడు. గాయం పెద్దదేమీ కాదని, ఫిట్‌గానే ఉన్నాడని, డాక్టర్లుపరిశీలిస్తున్నారని, మ్యాచ్‌లోపులోపు పూర్తిగా కోలుకుని జట్టులోకి రాగలడని ధీమా వ్యక్తంచేసాడు. రాథోడ్ కారణంగానే రాహుల్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్‌లో విక్రమ్ త్రోడౌన్స్‌ను రాహుల్ ఎదుర్కొన్నాడు. ఈక్రమంలోనే బంతి రాహుల్ మోచేతికి బలంగా తాకింది.

దాంతో నొప్పితో విలవిలాడిన రాహుల్ వెంటనే ఫిజియోలవద్దకు వెళ్లాడు. ఈపర్యటన ప్రారంబానికి ముందే మహ్మద్‌షమీ, రిషబ్ పంత్, రవీంద్రజడేజాలు గాయాలతో జట్టుకు దూరంకాగా దీపక్‌చాహర్, రోహిత్‌శర్మ, రెండోవన్డేలో గాయపడ్డారు. రెండోటెస్ట్‌కుముందు నవ్‌దీప్‌సైనీ, కెఎల్‌రాహుల్‌లు గాయాలపాలయ్యారు.

# పాక్‌బోర్డు చీఫ్‌కు ఉద్వాసన

## రమీజ్ స్థానంలో నజమ్‌సేథీ నియామకం



**కరాచి:** స్వదేశంలో ఇంగ్లండ్‌చేతిలో క్లీన్‌స్వీప్ అయిన పాకిస్థాన్ జట్టు ఎఫెక్ట్ పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌పై పడింది. ఛైర్మన్ రమీజ్‌రజాకు ఉద్వాసన పలికినట్లు బోర్డు బుధవారం ప్రకటించింది. ఇంగ్లండ్‌చేతిలోమూడు టెస్టుల్లోను పాకిస్థాన్ ఘోర పరాభవం ఎదుర్కొంది. రమీజ్‌పై వేటును పాకిస్థాన్‌ప్రధాన మంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా సమర్థించారని, ఇందుకు ఆయన కూడా ఆమోదం తెలిపినట్లు పిసిబి వెల్లడించింది. రమీజ్‌స్థానంలో పిసిబి నూతన ఛైర్మన్‌గా నజమ్‌సేథీ(78) బాద్యతలుచేపడతారని, సేథీని స్వయంగా పాక్‌ప్రధానమంత్రే నామినేట్‌చేసినట్లు పిసిబి వెల్లడించింది. ఇమ్రాన్‌పాకిస్థాన్‌ప్రధానిగా ఉన్న కాలంలో 2021 సెప్టెంబరులో రమీజ్‌రజా పిసిబి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. రమీజ్ హయాంలో పాక్ రెండు టి20 ప్రపంచకప్‌లు, 50 ఓవర్ల మహిళా వన్డే కప్‌లో పాల్గొంది. రమీజ్ తన హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నా ప్రధాని ఇమ్రాన్ అండదండలుండటంతో హవా కొనసాగించాడు. ప్రస్తుతం ఇమ్రాన్ మాజీ కావడంతో రమీజ్‌పైనా వేటు తప్పలేదు. పిసిబి నిబంధనలప్రకారం బోర్డు అద్యక్షుడిని ప్రధాని నామినేట్‌చేస్తే బోర్డు ఆఫ్ గవర్నర్లు ఆతడిని అధికారికంగా ఎన్నుకుంటారు. కాగా కొత్తఛైర్మన్ నజమ్‌సేథీ పదవికి కొత్తకాదు. 2018లో ఇమ్రాన్‌ఖాన్ పాక్‌ప్రధాని బాద్యతలుచేపట్టేవరకూ సేథీ పిసిబి అత్యున్నత పదవిలోకొనసాగారు. ఇమ్రాన్‌తో విభేదాల కారణంగా నజమ్‌బోర్డు ఛైర్మన్‌గిరీనుంచి వైదొలిగారు.

# ఆ ఇద్దరిపైనే సీఎస్కే ఫోకస్




**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో టోర్నీలో 9వ స్థానిలో నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ వచ్చే ఎడిషన్‌లో టైటిల్ నెగ్గాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. బెస్ట్ టీమ్ కాంబినేషన్‌ను సెట్‌చేసుకోడానికి ఈనెల 23న నిర్వహించనున్న మినీ వేలం సీఎస్కేకు కీలకం కానుంది. గతనెలలో కఠిననిర్ణయాలు తీసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్ మేనేజ్‌మెంట్ జట్టును బలోపేతంచేసుకోవడంకోసం వేలంలో నాణ్యమైన ఆటగాళ్లను ఎంపికచేసుకోవాల్సిన అవసరం ఉంది. నిలకడగా ఆడుతున్న ప్లేయర్లను సూపర్‌కింగ్స్‌వేలంలో టార్గెట్‌చేయనున్నది. విజయ్ హజారే ట్రోఫీలో నారాయణ్ జగదీశన్ మంచి ఫామ్లుఓ ఉన్నాడు. 8 మ్యాచ్‌ల్లో 125కిపైగాస్ట్రైక్‌రేట్‌తో 830 రన్స్‌చేసిన జగదీశన్ ఐదు సెంచరీలు నమోదుచేసాడు. తమిలనాడుక్రికెటర్ లిస్ట్ఎక్రికెట్‌లో వ్యక్తిగతంగా అత్యధిక స్కోరునమోదుచేసాడు. ఇక ఇంగ్లండ్‌క్రికెటర్ హ్యారీ బ్రూక్ పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో మూడు సెంచరీలు, ఓ అర్థశతకం సాధించాడు. అంతకుముందు పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో 163.01 స్ట్రైక్‌రేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ మిడిలార్డర్‌లో ఆతడు కీలక బ్యాటర్‌గా మారాడు. నిలకడగా ఆడుతున్న హ్యారీబ్రూక్స్‌కోసం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు పోటీపడనున్నాయి. బ్యాటింగ్‌ఌ బలోపేతంచేసుకోడానికి హ్యారీని చెన్నై టార్గెట్‌చేయవచ్చు. వీరితోపాటే శామ్‌కర్రన్, దక్షిణాఫ్రికా క్రికెటర్ గెరాల్డ్ కోయెట్టి, జేసన్ హోల్డర్ వంటి వారిపైనా సిఎస్కే ఫోకస్ పెట్టింది.

# 91 వేలకోట్లకు పెరిగిన ఐపిఎల్ బ్రాండ్‌వాల్యూ!

## 23 నుంచి కొచ్చిలో ఐపిఎల్ వేలం




**ముంబై:** ఐపిఎల్‌ప్రపంచంలోనే అత్యం త గొప్ప టి20 లీగ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఒక్కసారి ఐనా ఐపిఎల్ ఆడాలని కలలు కంటుంటారు. 2008లో ప్రారంభం అయిన ఈ ధనాధన్ లీగ్‌ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్‌ను సంపాదించుకుంది. ఈ లీగ్ వాల్యూకూడా పెరుగుతూనే ఉంది. ఓవైపు ఐపిఎల్ 2023 మెగా వేలానికి ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఈనెల 23న కోచ్చి వేదికగా మినీవేలం సిద్ధం అయింది. మొత్తం 991 మంది ఆటగాళ్లు రిజిష్టరుచేసుకోగా ఫ్రాంచైజీలు 405 మంది ఆటగాళ్లపేర్లను జాబితాచేసాయి.వీటిలో 87 మంది ఆటగాళ్లకే ఛాన్స్‌వస్తుంది. వీరిలో 30 స్లాట్స్ ఓవర్సీస్ అంటే విదేశీ ఆటగాళ్లకు ఉంది. మరో 57 మందిని భారతీయ ఆటగాళ్లకు చాన్స్ ఉంటుంది. మొత్తం 405 మంది ఆటగాళ్లను ఐదు సెట్లుగా విభజించారు. వచ్చేసీజన్‌ప్రారంభానికి ముందే ఐపిఎల్ విలువ 91 వేల కోట్లకు పెరిగింది. అంటే 11 బిలియన్ అమెరికా డాలర్లని లెక్క. రెండేళ్లవరకూ ఐపిఎల్ విలువ 6.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం రెట్టింపు అయింది. కరోనాతోలీగ్‌కు మూడేళ్లపాటు ఆటంకం కలిగినా బ్రాండ్ వాల్యూ మాత్రం తగ్గలేదు. కొత్తగా రెండు జట్లను జతచేయడంతో పాటుఐపిఎల్‌మీడియా రైట్స్ భారీ ధరకు అమ్ముడు పోయాయి. 2023నుంచి 2027 వరకూ ఐపిఎల్ మీడియారైట్స్‌ను భారీ ధరకు అమ్మఇంది. తొలిసారి టివి, ఒటిటి రైట్స్‌ను వేరుచేసింది. టివిరైట్స్‌ను స్టార్‌స్పోర్ట్స్ 23,575 కోట్లకు కొనుగోలుచేయగా వయాకామ్ 18డిజిటల్‌రైట్స్‌ను 23578 కోట్లకు తీసుకుంది. కొత్తగా వచ్చిన ఫ్రాంచైజీలు గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌ద్వారా 1.6 బిలియన్‌డాలర్ల ఆదాయం బిసిసిఐకి వచ్చింది. మ్యాచ్‌ల సంఖ్యను రెట్టింపుచేయడానికి బ్రాండ్‌వాల్యూను పెంచింది. పాతపద్ధతిలో సొంతమైదానాల్లోఫ్రాంచైజీలు ఆడనుండటం టికెట్ రెవన్యూకూడా ఎక్కువ వచ్చే అవకాశంతో ఐపిఎల్ విలువలు అమాంతం పెరిగిపోయాయి.

# అభిమానుల రద్దీతో హెలికాప్టర్‌లో అర్జెంటీనా ఆటగాళ్ల తరలింపు



**బ్యూనస్‌ఏరీస్:** మూడున్నరదశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఫిఫా ప్రపంచకప్ గెలిచి సొంతగడ్డపై అడుగుపెట్టిన అర్జెంటీనా జట్టుకు అభిమానులు ఘనస్వాగతం సలికారు. ఎజీజా ఎయిర్‌పోర్టులో దిగిన ఆటగాళ్లకు రెడ్‌కార్పెట్‌మీద ముందుకు తీసుకువెళ్లారు. రోడ్లమీదకు భారీగా తరలివచ్చిన ఫ్యాన్స్ వారి రాకకోసం గంటలతరబడి నిరీక్షించారు. ఒక్కసారైనా తమ హీరోలను చూడాలని తపించారు. బ్యూనస్ ఏరీస్‌కు సమీపంలో ఉన్న ఇజీజా విమానాశ్రయంలో కెప్టెన్‌మెస్సీ ఆతడి సహచరులు విమానం దిగగానే ఎర్రతివాచితో స్వాగతం చెప్పారు. మొదట యెస్సి తర్వాత కోచ్ స్కాలోని ఆటగాళ్లు బయటకు వచ్చారు. అభిమానుల నినాదాలతో ఆప్రాంతం హోరెత్తింది. రాక్‌బాండ్‌పాటలు, థాంక్యూచాంపియన్స్ అనే ప్లకార్డులతో విమానాశ్రయంలో ఎటుచూసినా అర్జంటీనా జపమే. పరిస్థితి ఆదుపుతప్పడంతో ఆటగాళ్లందరినీ హెలికాప్టర్‌లో తరలించారు. అర్జంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్ మంగళ వారం జాతీయ సెలవు ప్రకటించడంతో అభిమానుల తాకిడిమరింతపెరిగింది.

# డైరీ బిజినెస్‌లోకి సారా టెండూల్కర్ ఎంట్రీ



**ముంబయి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ప్రస్తుతం కాలిఫోర్నియాలో మాస్టర్స్‌చేస్తోంది. హీరోయిన్లకు మించిన ఫిజిక్‌తో వరుస ఫోటోలతో ఇంటర్నెట్‌ను కూడా షేక్‌చేస్తోంది. లండన్ కాలేజ్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ చదివిన సారా సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా ఉంటుంది. ఇటీవలే ఒక పాపులర్ క్లాత్‌బ్రాండ్‌కోసం మోడలింగ్‌లోకి ఎంట్రీకూడా ఇచ్చింది. తాజాగా కొత్త బిజినెస్‌లోకి ఎంటర్ అయింది. కొత్త సంవత్సరం సందర్భంగా ఒక కొత్త ఐడియాతో ముందుకువచ్చింది. కస్టమైజ్డ్ డైరీ ప్లానర్ పేరిట కొత్త ఏడాది అంటే 2023కోసం ఒక ప్రత్యేకమౌఐన డైరీని రూపొందించింది. ఈడైరీలో తాము రోజూ చేయాలనుకునే పనులను ఎంటర్‌చేయడంతోపాటు వాటిని సమర్థవంతంగాపూర్తిచేసేవిధంగాను ప్రోత్సహిస్తోంది. డైరీలో పీచర్లు చాలానే ఉన్నా ధర ఎక్కువేనని అంటున్నారు. సారా టెండూల్కర్ కస్టమైజ్డ్ డైరీ రూ.2500గా ఉంది. సోషల్‌మీడియాలో సారాని సుమారు 25 లక్షలమంది ఫాలో అవుతున్నారు. సారా బిజినెస్‌పోస్టుచూసాకా అందరూ ఆమెను అభినందిస్తు శుభాకాంక్షలు చెపుతున్నారు.

# 16 ఫార్మా కంపెనీలపై నేపాల్ బ్యాన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత్ ఫార్మా కంపెనీలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఈ క్రమంలో పొరుగు దేశం నేపాల్ దేశీయ ఫార్మా కంపెనీలపై నిషేధం విధించడం పెద్ద చర్చకు దారితీసింది. ఈ నిషేధం వల్ల సదరు కంపెనీల పేరు ప్రతిష్టలు కూడా మసకబారే అవకాశం ఉంది. దేశంలో ఎంతగానో ప్రజలకు చేరువైన యోగా గురు బాబా రామ్‌దేవ్ కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్ ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్యఫార్మసీ కూడా నిషేధిత జాబితాలో ఉంది. ఈ మేరకు నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ నిషేధించింది. భారతదేశ ప్రసిద్ధ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్ ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్య ఫార్మసీతో పాటు 16 భారతీయ ఫార్మా స్యూటి కల్ కంపెనీలను నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథా రిటీ నిషేధించింది. నేపాల్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నిషేధిత జాబితా లో చేరిన 16భారతీయ కంపెనీ లు తయారుచేసిన మందు లను నేపాల్‌లో దిగు మతి చేసుకోవ డం లేదా పంపిణీ చేయడం కుదరదు. ఇండియాస్ రేడియంట్ పేరెంట రల్స్ లిమిటెడ్, మెర్క్యూరీ లాబొరేటరీస్ లిమిటెడ్, అలయన్స్ బయోటెక్, క్యాప్‌టాప్ బయోటెక్, అగ్లోమెడ్ లిమిటెడ్, జీ లేబొరేటరీస్, డాఫోడిల్స్ ఫార్మాస్యూటికల్స్, జిఎల్ఎస్ ఫార్మా, యూనిజుల్స్ లైఫ్ సైన్సెస్, కాన్సెప్ట్వల్ లేబర్ సైన్సెస్, కాల్కేర్ ఫార్మా స్యూటికల్స్ మకూర్ లాబొరేటరీస్ కంపెనీలు నిషేధిత జాబితాలో నిలిచాయి. డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలను పాటించడంలో విఫలమై నందున ఈ చర్యలు తీసు కున్నట్లు నోటిఫి కేషన్‌లో పేర్కొంది. తయారీ కంపెనీల సౌకర్యాలను పరిశీలించేం దుకు నేపాల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను భారత్‌కు పంపడం విశేషం.

# ఆఫీస్ స్పేస్‌లో బెంగళూరు టాప్

**బెంగళూరు, డిసెంబరు 21:** ప్రీమియం ఫ్లెక్సిబుల్ స్పేస్ విభాగంలో బెంగళూరు కొత్త రికార్డు నమోదు చేసింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 2022 సెప్టెంబర్ నాటికి 1.06 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంతో తొలి స్థానాన్ని సొంతం చేసుకుంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్ సర్వీసుల్లో ఉన్న సిబిఆర్ఇ ఇండియా ప్రకారం, షాంఘై, బీజింగ్, సియోల్, టోక్యో, సింగపూర్ వంటి 11 ప్రధాన నగరాలను తలదన్ని బెంగళూరు ముందు వరుసలో నిలిచింది. షాంఘై ఒక కోటి, బీజింగ్ 76 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆ తర్వాతి స్థానాలను అందుకున్నాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఫ్లెక్సిబుల్ ఏ-గ్రేడ్ ఆఫీస్ స్థలంలో భారతదేశం ముందుంది. 12 నగరాలతో కూడిన జాబితాలో



66 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఢిల్లీ-ఎన్‌సిఆర్ అయిదవ స్థానంలోఉంది. 57 లక్షల చ.అడుగులతో హైదరాబాద్ ఏడవ స్థానం ఆక్రమించింది. ఆసియా పసిఫిక్ ప్రీమియం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ రంగంలో ఈ మూడు నగరాల వాటా ఏకంగా 35 శాతానికి చేరింది. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే గ్రేడ్-ఎ కార్యాలయ భవనాలతో భారత్, సింగపూర్ అత్యధిక ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్థలం కలిగి ఉన్నాయి. మొత్తం ప్రీమియం ఆఫీస్ స్పేస్‌లో 5.5శాతం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వాటాతో హైదరాబాద్ తొలి స్థానంలో ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహమ్మారి తర్వాత ఫ్లెక్సీ-ఆఫీస్ మార్కెట్‌లో భారత్ అత్యధిక వృద్ధిని సాధిస్తోంది. ఆసియా పసిఫిక్ ఫ్లెక్సిబుల్ స్థలం 6శాతం వార్షిక వృద్ధితో 7.6కోట్ల చ.అడుగులు ఉంది. మహమ్మారి ముందు కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లో 15శాతం వృద్ధి చెందింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మొత్తం ఫ్లెక్సిబుల్ కేంద్రాల సంఖ్య సుమారు 3వేలు ఉంది. ఫ్లెక్సిబుల్ స్థల వినియోగంలో సాంకేతిక కంపెనీలు 36 శాతం, బిజినెస్ సర్వీసులు 28శాతం కైవసం చేసుకున్నాయి.

# ఈక్విటీ సూచీలపై కరోనా పంజా

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీనష్టాలను చవిచూశాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచరీలు కాసేపటికే అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి సూచీలు అంతకంతకూ దిగజారుతూ ఇంట్రాడే కనిష్టాలను నమోదు చేశాయి. చైనా, జపాన్, అమెరికాలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యం లో మన కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సూచీల్లో కలవరం మొద లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలూ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. చివ రికి సెన్సెక్స్ 635.50పాయింట్లు క్షీణించి 61,067.24 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 186.20 పాయింట్లు నష్టపోయి 18,199.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.76 వద్ద స్థిరపడింది. సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటా ర్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, కోటక్ మహీం ద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి.



# ఆర్థిక సంక్షోభం క్రిప్టో వల్లే: ఆర్‌బిఐ గవర్నర్



**ముంబై, డిసెంబరు 21:** తదుపరి ఆర్థిక సంక్షోభం ప్రైవేట్ క్రిప్టోకరెన్సీల వల్ల ఏర్పడే అవకాశాలు ఉన్నాయని భార తీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. తాను ఇప్పటికీ క్రిప్టోకరెన్సీలను నిషేధించాలనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు బుధ వారం ఓ కార్యక్రమంలో తెలిపారు. క్రిప్టోకరెన్సీలకు అంతర్లీనంగా విలువ లేదని, ఇవి స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలు స్థిరత్వానికి ముప్పు అని ఆర్‌బిఐ చాలాకాలంగా అభిప్రాయపడుతోంది. వాటి వినియోగాన్ని చట్టబద్ధం చేయడాన్ని వ్యతిరేకిస్తుంది. దీన్ని అధిగమించేందుకు ఆర్‌బిఐ ఇటీవల స్వంత క్రిప్టో కరెన్సీని ప్రారంభించిందన్నారు. ఆర్‌బిఐ తన సొంత డిజిటల్ కరెన్సీ (సిబిడిసి), ఇ-రూపీని గత నెల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన విష యంవిదితమే. ఇటీవల ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ టి.రవిశంకర్ కూడా ఐఎంఎఫ్ నిర్వహించిన సదస్సులోమాట్లాడుతూ, ప్రస్తు తం క్రిప్టో కరెన్సీల గురించి అందుబాటులో ఉన్న డేటా తప్పుదారి పట్టించేదిగా ఉంద న్నారు. డిజిటల్ కరెన్సీలు ఏంటి, అవేం చేయాలో స్పష్టత అవసరమని, వాటికి సంబంధిత నిబంధనలు రూపొందించాలన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.